జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కృష్ణ  ఆదివారం 1 మార్చి 2026  సంపుటి : 01  సంచిక : 38  పేజీలు : 12  వెల : 4/-  PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI  http://www.prajajyothinews.com  Mail: prajajyothidaily@gmail.com

WANTED


గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

## రైతులను నాశనం చేస్తున్న భారత్, అమెరికా ఒప్పందం



- వ్యవసాయ రంగంపై భిన్నాభిప్రాయాల కారణంగా నాలుగు నెలలు నిలిచిన ఒప్పందం
- 15 నిమిషాల్లో ఎలా పూర్తయింది
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రశ్న
- ప్రతి సంవత్సరం భారత్ రూ. 9 లక్షల కోట్ల విలువైన యూఎస్ ఉత్పత్తులను కొనుగోలు చేస్తుంది

## 'ఇకపై హార్డ్‌వేర్ రంగంలోనూ భారత్ సత్తా'



- సెమీకండక్టర్ ప్లాంట్ ప్రారంభోత్సవంలో ప్రధాని మోదీ
- సెమీకండక్టర్ ప్లాంట్‌ను ప్రారంభించిన ప్రధాని మోదీ
- రూ.22,516 కోట్లతో ప్లాంట్ ఏర్పాటుచేసిన మైక్రాన్ టెక్నాలజీ?



## పశ్చిమాసియా గగనతలం మూసివేత

- అన్ని విమాన సర్వీసులు రద్దు
- ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో పశ్చిమాసియా రణరంగాన్ని తలపిస్తోంది
- భద్రతా కారణాల దృష్ట్యా పలు దేశాలు తమ గగనతలాన్ని మూసేశాయి
- ఫలితంగా మిడిల్ ఈస్ట్ గుండా వెళ్లే అన్ని విమాన సర్వీసులు రద్దయ్యాయి.

# ఘోర ప్రమాదం

**వేట్లపాలెంలో భారీ పేలుడు..23 మంది సజీవ దహనం**

**బాణసంచా పరిశ్రమలో భారీ విస్ఫోటనం..**





- 13 మందికి తీవ్ర గాయాలు
- పరిశ్రమ యజమాని పరారీ
- 5 కిమీ మేర శబ్దం, పలువురి మంత్రుల దిగ్భ్రాంతి
- ఘటనాస్థలాన్ని పరిశీలించిన సీఎం చంద్రబాబు

**కాకినాడ**

కాకినాడ జిల్లాలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. శనివారం సామర్లకోట మండలం వేట్లపాలెంలో భారీ పేలుడు సంభవించింది. ఓ బాణాసంచా తయారీ కేంద్రంలో టపాసులు తయారు చేస్తుండగా ఒక్కసారిగా పేలుడు సంభవించింది దీంతో పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. ఈ ప్రమాదంలో భారీగా ఎగిసి పడుతున్న మంటల్లో చిక్కుకుని 23 మంది కార్మికులు సజీవ దహనమయ్యారు. పలువురు గాయపడ్డారు. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందనే ఆందోళన వ్యక్తమవుతోంది. పేలుడుధాటికి మృత దేహాలు స్థానిక పంట పొలాల్లోకి ఎగిరిపడ్డాయని స్థానికులు చెబుతున్నారు.

అందిన సమాచారం మేరకు మృతుల వివరాలు : అడబాల శ్రీను, కడిపల్లి కృపమ్మ, ధనరాజు, సాధనాల సత్యవతి, వల్లూరి రవి, రాము, గంపల - మిగతా3లో




## వేట్లపాలెంలో విస్ఫోటనం తీవ్ర దిగ్భ్రాంతికరం

- మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపిన పవన్ కల్యాణ్
- బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్న ఉప ముఖ్యమంత్రి
- పేలుళ్లకు కారణాలపై విచారణ జరుపుతున్నట్లు వెల్లడి

**అమరావతి**

కాకినాడ జిల్లాలో బాణసంచా పరిశ్రమలో పేలుడు జరిగి 21 మంది మరణించిన ఘటనపై ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వేట్లపాలెం వద్ద జరిగిన ఈ పేలుడు ఘటనలో పలువురు మృతి చెందారని తెలిసి ఆవేదనకు గురయ్యానని, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని ఆయన పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ఈ దుర్ఘటన గురించి తెలియగానే జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి ఘటన వివరాలు తెలుసుకున్నట్లు పవన్ కల్యాణ్ వెల్లడించారు. కలెక్టర్, ఎస్పీ - మిగతా3లో



### తుది 'జాబితా' విడుదల..

## ఓటర్లలో టెన్షన్!

- బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓ) విడతల వారీగా ఈ జాబితాలను సేకరించి, ఆయా కేంద్రాల్లో ప్రజల పరిశీలనార్థం అందుబాటులో ఉంచారు.
- ఈ సవరణ ప్రక్రియలో దాదాపు 60 లక్షల మంది ఓటర్ల పేర్లపై సందిగ్ధత నెలకొనడం సర్వత్రా ఆందోళన
- ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లలో జాబితా అప్‌లోడ్ అయ్యేలోపు క్షేత్రస్థాయిలో పారదర్శకతను పెంచేందుకే ఆఫ్‌లైన్ పద్ధతికి ప్రాధాన్యత ఇచ్చామని ఎన్నికల సంఘం స్పష్టం

### గత పాలకులు ప్రజలకే కాదు

# దేవుడికీ ద్రోహం



- పింఛనుతో పేదల జీవితాల్లో వెలుగులు
- సుపరిపాలన-- ప్రజారోగ్యానికి తొలి ప్రాధాన్యం
- కర్నూలులో స్టేట్ కాన్సర్ ఇనిస్టిట్యూట్ ఏర్పాటు
- విజయనగరం జిల్లా చీపురుపల్లి ప్రజా వేదిక సభలో సీఎం చంద్రబాబు

**విజయనగరం**

గత పాలకులు తిరుమల వేంకటేశ్వర స్వామికే అపచారం తలపెట్టారు. స్వామి ప్రతిష్టను దెబ్బతీయాలని చూశారు. కెమికల్స్ తో లడ్డూ తయారు చేసి స్వామికి నైవేద్యంగా పెట్టారు. ప్రజలకే కాదు దేవుడికి కూడా ద్రోహం చేయాలని చూశారు. అలాంటి వారు రాజకీయాల్లో ఉంటే సమస్యలు వస్తాయి. దేవుడికి కూడా ద్రోహం చేసే వారికి వదిలిపెట్టకూడదని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. విజయనగరం జిల్లా చీపురుపల్లి నియోజకవర్గం రావి వలసలో హెచ్ పీవీ వ్యాక్సినేషన్ , పేదల సేవల కార్యక్రమాల్లో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. అనంతరం ప్రజా వేదిక సభకు హాజరై ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని కాన్సర్ నివారణకు హెచ్ పీవీ వ్యాక్సిన్ సహా అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు - మిగతా3లో



## కాంగ్రెస్ దేశ ప్రతిష్ఠను దిగజార్చుతోంది

- ముస్లిం లీగ్‌లా ద్వేషపూరిత రాజకీయాలు చేస్తోంది
- రాజస్థాన్ పర్యటనలో ప్రధాని మోదీ
- హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమం ప్రారంభం
- కాంగ్రెస్‌పై ఘాటు విమర్శలు
- "భారతదేశంపై ముస్లిం లీగ్‌కు ఉన్న విద్వేషమే దేశ విభజనకు కారణమైంది
- యూత్ కాంగ్రెస్ నేతలు చొక్కాలు విప్పి ఏఐ సమ్మిట్‌లో నిరసనలు వ్యక్తం చేశారు

## ఆంధ్ర యూనివర్సిటీకి పూర్వవైభవం తీసుకువస్తాం

- ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాలపై మంత్రి లోకేష్ సమీక్ష
- ఏయూని ప్రపంచస్థాయిలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా మార్చడమే లక్ష్యం
- మార్చి 26 నుంచి ఏప్రిల్ 26 వరకు పూర్వ విద్యార్థులతో వేడుకలు
- యూనివర్సిటీ వందేళ్ల విజన్‌కు యాక్షన్ ప్లాన్ రూపొందించాలని ఆదేశం



**అమరావతి**

చారిత్రక నేపథ్యం కలిగిన ఆంధ్ర యూనివర్సిటీకి (ఏయూ) పూర్వవైభవం తీసుకువచ్చే దిశగా కృషి చేస్తున్నామని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ఏయూ శతాబ్ది ఉత్సవాలను చరిత్రలో నిలిచిపోయేలా, కనీవినీ ఎరుగని రీతిలో అత్యంత ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. విశాఖపట్నంలో ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాల నిర్వహణపై వర్సిటీ వైస్ ఛాన్స్ లర్ (వీసీ) ప్రొఫెసర్ జీపీ రాజశేఖర్, ఇతర ఉన్నతాధికారులతో మంత్రి లోకేశ్ విస్తృత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఆంధ్ర యూనివర్సిటీకి దశాబ్దాల ఘన చరిత్ర ఉందని గుర్తుచేశారు. ఈ యూనివర్సిటీని ప్రపంచంలోనే మేటి - మిగతా3లో

# మండలిలో మంటలు

**విజయవాడ**

ఏపీలో మండలి సమావేశాలు ఇంట్రెస్టింగ్‌గా నడుస్తున్నాయి. గతంలో వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు అయినా..ఇప్పుడు కూటమి పవర్‌లో ఉండగా..మండలిలో మాత్రమే చర్చ జరుగుతుండటం ఆసక్తికరంగా మారింది. 2020లో మండలిలో టీడీపీ బలంగా ఉండేది. అప్పుడు అసెంబ్లీలో వైసీపీకి 151 సీట్లు ఉండటంతో వార్ వన్ సైడ్ అన్నట్లుగా సమావేశాలు నడిచాయి. టీడీపీ సభకు వెళ్లినా గొడవ జరగడం, వాకౌట్‌లు అంటూ నిరసన వ్యక్తం చేయడం నడిచేవి. దీంతో సంఖ్యాపరంగా అప్పుడు వైసీపీ అసెంబ్లీలో బలంగా ఉండటంతో వారిదే అప్పర్ హ్యాండ్‌గా ఉండేది.అదే సమయంలో మండలిలో మాత్రం అప్పుడు టీడీపీ బలంగా ఉంటూ పోరాడుతూ వచ్చింది. అప్పుడు టీడీపీకి మండలిలో ఎమ్మెల్సీల బలం ఉండటంతో పాటు ఛైర్మన్ కూడా ఆ పార్టీ నియమించిన వ్యక్తి ఉండటంతో..పెద్దల సభలో వైసీపీ దూకుడును అడ్డుకోగలిగింది. అమరావతి బిల్లును వైసీపీ ప్రభుత్వం అసెంబ్లీలో పాస్ చేసినా..మండలికి వచ్చేసరికి టీడీపీ బ్రేకులు వేయడంతో ఆగిపోయింది. దీంతో ఒకానొక సమయంలో అప్పటి వైసీపీ సర్కార్ మండలిని రద్దు చేసే ఆలోచన కూడా చేసింది.ఇప్పుడు సీన్ మారింది. సీట్లు కూడా మారాయి. విపక్షంలో ఉన్న వైసీపీ అసెంబ్లీకి వెళ్లడం లేదు. మండలిలో మాత్రం తమకున్న బలంతో స్ట్రాంగ్ వాయిస్ వినిపించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో అసెంబ్లీలో 164 సీట్లతో బలంగా ఉన్న కూటమి అక్కడ తమ వాయిస్‌ను వినిపిస్తూ, వైసీపీ తప్పులను ఎత్తిచూపుతోంది. మండలిలో వైసీపీ బలంగా ఉండటంతో..కూటమి సర్కార్ ఏం చేసినా అడ్డుకుంటుండంతో కూటమికి అక్కడ సవాల్‌గా మారింది. కల్తీ నెయ్యిపై చర్చ సందర్భంగా..రచ్చ రచ్చ అయింది. కల్తీ నెయ్యి అంశంపై షార్ట్ డిస్కషన్‌కు ఛైర్మన్ మోషేన్ రాజు అనుమతించారు. వైసీపీ సభ్యుడు పి.చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడేందుకు అవకాశమిచ్చారు. అయితే స్వల్పకాలిక చర్చ కోసం వైసీపీ నోటీసు ఇవ్వకపోయినా..ఆ పార్టీ సభ్యుడికి మాట్లాడే అవకాశమిచ్చారంటూ టీడీపీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిందిసేమ్‌టైమ్ దేవాదాయ శాఖమంత్రి ఆనం రామనారాయణరెడ్డి కల్తీ నెయ్యి అంశంపై ప్రకటన చేసేందుకు లేచి నిలబడ్డారు. అయినా మండలి ఛైర్మన్..వైసీపీ




సభ్యుడికే లఘు చర్చను ప్రారంభించే అవకాశం ఇచ్చారంటూ టీడీపీ మరోసారి అబ్జక్షన్స్ వ్యక్తం చేసింది. ఈ సమయంలో మంత్రి పయ్యావుల కేశవ్, మండలి ఛైర్మన్ మోషేన్ రాజు మధ్య తీవ్ర వాదనలు జరిగాయి. వైసీపీ ఇవ్వని నోటీసును ఇచ్చినట్లుగా భావించి లఘు చర్చకు అనుమతించడమే కాకుండా, ప్రభుత్వం తరపున ప్రకటనకు నిరాకరించడం సరైంది కాదంటూ..టీడీపీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ వాదోపవాదాలు, అధికార-విపక్ష సభ్యుల ఆందోళనలతో మండలిలో గందరగోళం ఏర్పడింది. చర్చ జరగకుండానే సభ వాయిదా పడింది.అయితే ఇప్పుడు మండలిలో వైసీపీకి మెజార్టీ ఉంది. పైగా మండలి ఛైర్మన్ మోషేన్ రాజు కూడా వైసీపీ హయాంలో నియమించబడ్డారు. దీంతో పెద్దల సభలో ఆ పార్టీ అప్పర్ హ్యాండ్ సాధించే ప్రయత్నం చేస్తుందన్న చర్చ జరుగుతోంది. ఈ క్రమంలోనే షార్ట్ డిస్కషన్‌పై నిబంధనలు పక్కన పెట్టి మండలి ఛైర్మన్ వ్యవహరించారని టీడీపీ ఆరోపిస్తుంది. మోషేన్ రాజు మాత్రం..అధికార పక్షం అలిగేషన్స్‌ను తప్పుబడుతున్నారు. నోటీస్ విషయంలో పక్కదారి పట్టించేలా మాట్లాడటం సరికాదంటున్నారు. దీంతో మండలిలో కూటమి వర్సెస్ వైసీపీ ఫైట్ ఆసక్తికరంగా మారింది.మరోవైపు మండలిలో అప్పర్ హ్యాండ్ సాధించేందుకు కూటమి ప్లాన్స్ చేస్తుంది. ఇప్పటికే ఆరుగురు వైసీపీ ఎమ్మెల్సీలు కూటమి పార్టీల్లో చేరారు. ఇందులో ఐదుగురు రాజీనామా చేయగా..స్పీకర్ వారికి నోటీసులు ఇచ్చి వివరణ తీసుకుంటున్నారు. ఈ ఐదుగురి రాజీనామాలను మండలి ఛైర్మన్ ఆమోదిస్తే..ఆ సీట్లు కూటమి ఖాతాలోకి వెళ్లనున్నాయి. అప్పుడు మండలిలో కూటమి బలం పెరగనుంది. తర్వాత మరికొంతమంది వైసీపీ ఎమ్మెల్సీలను కూడా ఫ్యాన్ స్విచ్చాఫ్ చేసి కూటమి గూటికి చేరేందుకు రెడీగా ఉన్నారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. సేమ్‌టైమ్ కొందరు ఎమ్మెల్సీల పదవీకాలం కూడా ముగియనుంది. ఈ సీట్లు కూడా కూటమినే కైవసం చేసుకోనుంది. ఏదైనా మండలిలో జరుగుతున్న ఫైట్..పొలిటికల్ హాట్ టాపిక్‌గా..పబ్లిక్ అటెన్షన్‌ను గ్రాబ్ చేసేలా ఉందనడంలో డౌటే లేదు.

# ప్రకాశంలో ఐరన్ ఓర్ నిల్వలు

**ఒంగోలు :** ఏపీలోని ప్రకాశం జిల్లాలో ఇనుప ఖనిజం నిల్వలు ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. మాగ్నటైట్ నిల్వలు ఉన్నట్లు ప్రాథమికంగా తేలటంతో.. జియోలాజికల్ టీమ్స్ రంగంలోకి దిగాయి. మాగ్నటైట్ నిల్వలు ఎంతమేరకు ఉన్నాయనే దానిపై డ్రిల్లింగ్ పనులు చేపట్టాయి. ప్రాథమిక అంచనా మేరకు ప్రకాశం జిల్లాలో భారీగా ఇనుప ఖనిజం నిల్వలు ఉన్నట్లు తేలితే.. ఏపీ మైనింగ్ రంగానికి ఓ బిగ్ బూస్ట్ కానుందని అధికారులు చెప్తున్నారు.ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లాలో ఇనుప ఖనిజం నిక్షేపాలు ఉన్నట్లు ప్రాథమిక అధ్యయనాలు వెల్లడించాయి. భూ ఉపరితలం కిందిభాగంలో మాగ్నటైట్ నిల్వలు గణనీయమైన స్థాయిలో ఉన్నట్లు ప్రాథమిక అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మాగ్నటైట్ ఖనిజం పరిధి, లోతు, నాణ్యతను అంచనా వేయడానికి జియోలాజికల్ బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటించాయి. ప్రకాశం జిల్లాలోని ఎంపిక చేసిన మండలాల్లో డ్రిల్లింగ్ కార్యకలాపాలను నిర్వహించాయి. ప్రకాశం జిల్లాలో సేకరించిన మాగ్నెటైట్ నమూనాలలో ఇనుము 18 నుంచి 25 శాతం వరకు ఉందని నిపుణులు తెలిపారు. సాధారణంగా దీనిని లోగ్రేడ్ ఐరన్ ఓర్‌గా పిలుస్తుంటారు. అయితే ప్రాసెసింగ్ చేసిన తర్వాత పారిశ్రామిక అవసరాలకు ఉపయోగపడుతుందని నిపుణులు చెప్తున్నారు. ప్రాథమిక అంచనాల ప్రకారం ప్రకాశం జిల్లాలో సుమారుగా 800 మిలియన్ టన్నుల మాగ్నటైట్ నిల్వలు ఉన్నట్లు అంచనా.అయితే ఎంత మొత్తంలో మాగ్నటైట్ నిల్వలు ఉన్నాయి, వాణిజ్య పరమైన ఉపయోగాలు వంటి అంశాలపై మరింత స్పష్టత కోసం జియోలాజికల్ మ్యాపింగ్, ఫీజబులిటీ అధ్యయనాలు జరుగుతున్నాయి. ప్రాథమిక అంచనాలు నిజమై ప్రకాశం జిల్లాలో గణనీయమైన స్థాయిలో మాగ్నటైట్ నిల్వలు ఉన్నట్లు తేలితే ప్రకాశం జిల్లా ఏపీ ఖనిజ రంగానికి గణనీయమైన సహాయకారిగా మారుతుందని అధికారులు చెప్తున్నారు. మరోవైపు మాగ్నటైట్ అన్వేషణ కోసం ప్రైవేట్ ఉక్కు దిగ్గజం ఏూచి స్టీల్ బిడ్ గెలుచుకుంది.



పైలట్ స్టడీ కింద ఈ ప్రక్రియను వేగవంతం చేసింది. మరోవైపు ఖనిజాలను ముడి పదార్థం రూపంలో ఎగుమతి చేయబోమని అధికారులు చెప్తున్నారు.ధాతువును శుద్ధి చేయడానికి, మలినాలను తొలగించడానికి, ఇనుము శాతాన్ని పెంచడంతో పాటుగా లోగ్రేడ్ మాగ్నటైట్‌ను ఉక్కు తయారీకి అనువైన హైగ్రేడ్ పదార్థంగా మార్చడానికి జిల్లాలో బెనిఫిషియేషన్ ప్లాంట్ ప్రతిపాదించినట్లు తెలిపారు. దీనివలన ఆర్థికపరమైన కార్యకలాపాలు పెరగటంతో పాటుగా స్థానిక యువతకు ఉపాధి కలుగుతుందని అధికారులు చెప్తున్నారు.మరోవైపు ఈ ప్రాజెక్ట్ అమలులోకి వచ్చిన తర్వాత రవాణా, ప్రాసెసింగ్ సౌకర్యాలతో సహా మౌలిక సదుపాయాల అభివృద్ధి ఊపందుకుంటుందని వెల్లడించారు. ప్రస్తుతం ఈ ప్రాజెక్టు ఇంకా ఖనిజాన్ని కనుగొనే దశలోనే ఉందని.. మైనింగ్‌కు ముందు అనుమతులు, పర్యావరణ అధ్యయనాలు, ప్రజా సంప్రదింపులు ఉంటాయని అధికారులు వెల్లడించారు

## వేట్లపాలెంలో విస్ఫోటనం తీవ్ర దిగ్భ్రాంతికరం

-మొదటిపేజీ తరువాయి

ఘటన స్థలంలో ఉండి పరిస్థితిని, సహాయక చర్యలను పర్యవేక్షిస్తూ, క్షతగాత్రులను మెరుగైన వైద్యం కోసం కాకినాడకు తరలించే ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. బాణాసంచా తయారీ పరిశ్రమ వద్ద ఇంకా పేలుళ్ల చోటుచేసుకుంటున్నట్టు అధికారులు తెలియజేశారని, పేలుళ్లకు కారణాలపై విచారణ ప్రారంభించినట్లు తెలిపారు. బాణాసంచా పరిశ్రమలపై అధికారులు ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని, భద్రత చర్యలను తనిఖీ చేయాలని జిల్లా అధికారులకు ఆదేశించినట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. పరిసర గ్రామాలకు పొగ అలుముకున్న క్రమంలో ఆయా గ్రామాల ప్రజలకి ధైర్యం చెప్పి, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. సహాయక చర్యల పర్యవేక్షణ కోసం, బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పడానికి మంత్రి కందుల దుర్గేశ్, ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్‌లను ఘటనాస్థలానికి పంపించినట్లు తెలిపారు.

# మార్చి 1 నుంచి మండే ఎండలు

**విశాఖపట్టణం :** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో వాతావరణంలో ఒక్కసారిగా మార్పులు చోటు చేసుకున్నాయి. అల్పపీడన ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో మూడ్రోజుల నుంచి పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన అకాల వర్షాలు కురుస్తున్నాయి. దక్షిణ అంతర్గత కర్ణాటక ప్రాంతం నుంచి మహారాష్ట్రలోని మాత్వాడా వరకు వ్యాపించి ఉన్న ద్రోణి వాయువ్య దిశగా కదులుతుంది. దీని ప్రభావంతో శుక్రవారం సంగారెడ్డి, రంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. దీంతో ఆయా జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ణి ప్రభావంతో హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఆకాశం మేఘావృతమై ఉండి, కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షం కురిసే అవకాశం ఉంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలో 4.36 సెంటీమీటర్ల మేర అత్యధిక వర్షపాతం నమోదైంది. మహబూబాబాద్ జిల్లా



గూడూరులో అత్యల్పంగా 1.38 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఇక సిద్దిపేట, వికారాబాద్, వరంగల్, యాదాద్రి భువనగిరి, మహబూబ్‌నగర్, జయశంకర్ భూపాలపల్లి వంటి పలు జిల్లాల్లో మోస్తరు వర్షం కురిసింది. ఈ అకాల వర్షాలకు రైతులు దారుణంగా నష్టపోతున్నారు. పలు జిల్లాల్లో మొక్కజొన్న, శనగ, జొన్న పంటలు నేలకొరిగాయి. గింజ పాలు పోసుకునే దశలో మొక్కజొన్న నేలవాలడంతో ఎదుగుదల కష్టమని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెబుతున్నారు. పలు ప్రాంతాల్లో శుద్ధి చేసి ఆరబెట్టిన పసుపు గాలివానకు తడిసిపోయింది. శనివారం నుంచి వాతావరణం సాధారణ స్థితికి చేరుకునే అవకాశం ఉంది. ఉక్కపోతలు కూడా రేపట్నుంచి మొదలవుతాయని వాతావరణ కేంద్రం వివరించింది. ప్రస్తుతం రాష్ట్రంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 33 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రతలు 21గా నమోదవుతున్నాయి. మార్చి 1 నుంచి ఎండలు మండిపోతాయని జనాలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ కేంద్రం హెచ్చరించింది.

## ఘోర ప్రమాదం

-మొదటిపేజీ తరువాయి

మంగ, గోడత మహేష్, మందపల్లి చిన్ని, నిమ్మడ కరుణ, గొట్ట మహేష్, రమణ, నానిలు ఉన్నారు.

**డీఎన్ఏ టెస్టుల ఆధారంగా మృతదేహాల అప్పగింత**

డీఎన్ఏ టెస్టుల ఆధారంగా మృతదేహాలను అప్పగించే పనిలో పడ్డారు అధికారులు. డీఎన్ఏ రిపోర్టులు వచ్చిన తర్వాత మృతదేహాలను అప్పగించనున్నట్లు అధికారులు తెలిపారు.

**కాకినాడ జిల్లాలో భారీ పేలుడు.. మంటల్లో 50 మంది..!**

ప్రమాదం సమయంలో 70 మంది కార్మికులు ఉన్నట్టు సమాచారం. పేలుడు ధాటికి చుట్టు పక్కల ఇళ్లు ధ్వంసమయ్యాయి. దట్టమైన పొగలు అలుముకున్నాయి. సంఘటనా స్థలానికి చేరుకున్న అగ్ని మాపక సిబ్బంది, ఇతర సహాయక బృందాలు సహాయక చర్యల్ని చేపట్టాయి. ఘటనా స్థలంలో బాధిత కుటుంబాల ఆర్తనాదాలు మిన్నంటాయి.

**గతంలో భారీ పేలుళ్లు, విషాదాలు**

బాణసంచా తయారీ సందర్భాల్లో అనేక ప్రమాదాలు జిల్లాలో చోటు చేసుకున్నాయి. బాణా సంచా తయారీకి ప్రసిద్ధి చెందిన వేట్లపాలెం, పరిసర గ్రామాల్లో ఇలాంటి భారీ ప్రమాదాలు జరగడం, పలువురు కార్మికులు ప్రాణాలు కోల్పోయిన ఘటనలు చోటు చేసుకున్నాయి. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని వేట్లపాలెం, జువ్విపాడు, ద్రాక్షారామ, వేళంగి, రాయవరం, వి.సావరం, కొమరిపాలెం, బిక్కవోలు, మండపేట తదితర ప్రాంతాల్లో తయారీ కేంద్రాలున్నాయి. ఏడాది పొడవునా ఇక్కడి వ్యాపారులకు చేతినిండా పని ఉంటుంది. బాణసంచా తయారీ కోసం ఫారమ్ 20, కేవలం అమ్మకం కోసం ఫారమ్ 24 జారీ చేస్తారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 50కి పైగా లైసెన్స్‌డ్ తయారీ కేంద్రాలు ఉన్నాయి. జిల్లాలోని మండపేట, జువ్విపాడు, ద్రాక్షారామం, కొమరిపాలెం, రాయవరం, బిక్కవోలు, యు.కొత్తపల్లి మండలం వాకతిప్ప తదితర చోట్ల బాణసంచా కేంద్రాల్లో ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. అయితే వాకతిప్పలో 2014 అక్టోబర్ 22వ తేదీన చోటు చేసుకున్న ఘటన ప్రమాదంలో 18 మంది మృత్యువాత పడ్డారు. ఈ ప్రమాద ఘటన అనేక లోపాలను ఎత్తిచూపింది. కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం విలస గ్రామంలో కిరాణా షాపులో బాణసంచా పేలి భార్యాభర్తలు కంచర్ల శ్రీనివాసరావు, సీతామహాలక్ష్మి మృతిచెందారు. అలాగే గత ఏడాది రాయవరంలోని శ్రీ గణపతి గ్రాండ్ ఫైర్ వర్క్‌లో జరిగిన భారీ పేలుడులో నలుగురు మహిళలు, ఇద్దరు పురుషులు అక్కడికక్కడే మరణించారు.

## గత పాలకులు ప్రజలకే కాదు దేవుడికీ ద్రోహం


-మొదటిపేజీ తరువాయి

స్పష్టం చేశారు. భవిష్యత్తులో కాన్సర్ సోకకుండా 15 ఏళ్ల లోపు బాలికలంతా విధిగా హెచ్ పీవీ టీకాలు వేయించుకోవాలని పిలుపునిచ్చారు. ఆడబిడ్డలు సర్వై కల్, బ్రెస్ట్ క్యాన్సర్ బారిన పడకుండా రక్షించేందుకు దేశ వ్యాప్తంగా హెచ్ పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమానికి ప్రధాని మోదీ శ్రీకారం చుట్టారు. నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ వల్లే ప్రపంచవ్యాప్తంగా 74 శాతం మరణాలు సంభవిస్తున్నాయి. దేశంలో ఇవి 63 శాతం ఉండగా మన రాష్ట్రంలో 68 శాతంగా ఉన్నాయి. ఏపీలో క్యాన్సర్ కేసులు 2021లో 29,379 నుంచి 2025కి 32,657కు పెరిగాయి. క్యాన్సర్ కేసుల్లో సుమారు 65 శాతం మహిళల్లో నమోదవుతున్నాయి. బ్రెస్ట్, సర్వై కల్ వంటి క్యాన్సర్లు మహిళల్లో అధికంగా ఉంటే, పురుషుల్లో నోటి క్యాన్సర్ ఎక్కువగా వస్తోంది. సర్వైకల్ క్యాన్సర్ రాష్ట్రంలో ప్రధాన సమస్యగా మారింది. ప్రతీ లక్ష మంది మహిళల్లో 15 నుంచి 20 మంది సర్వై కల్ క్యాన్సర్ బారిన పడుతున్నారు. ఈ వ్యాక్సిన్ కు రూ.4 వేలు ఖర్చవుతుంది. ప్రజారోగ్యం దష్ట్యా ప్రభుత్వం ఉచితంగా అందిస్తోంది. 3.45 లక్షల బాలికల వ్యాక్సినేషన్ కోసం రూ.14.11 కోట్లు వ్యయం చేస్తున్నాం. రాష్ట్రంలో 15 ఏళ్ల లోపు వయసున్న బాలికలు 3,45,377 ఉండగా, విజయనగరం జిల్లాలో 11,989 బాలికలున్నారు. వ్యాక్సినేషన్ కోసం రాష్ట్రంలో 1,645 కోల్డ్ చైన్ పాయింట్లు ఏర్పాటు చేసి 16,912 సిబ్బందిని నియమించామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ సర్వైకల్ క్యాన్సర్ కట్టడికి 90--70--90 వ్యూహాన్ని రూపొందించిందని ముఖ్యమంత్రి చెప్పారు. మనదేశంతో పాటు జాంబియా, సౌత్ ఆఫ్రికా, ఇండోనేషియా దేశాల్లో క్యాన్సర్ ఎక్కువగా ఉంటోంది. మన దేశంలో లక్షలో 18 మందికి క్యాన్సర్ సోకుతోంది. క్యాన్సర్ కలుషిత వాతావరణంతో పాటు మన అలవాట్లే దీనికి ప్రధాన కారణం. సర్వైకల్ క్యాన్సర్ నివారణకు 90 శాతం మంది పిల్లలకు వ్యాక్సిన్ ఇవ్వాలి. ఒకసారి డోస్ తీసుకుంటే రక్షణ పొందవచ్చు. ఈ టీకాలు ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, జిల్లా ఆస్పత్రులు ఇతర ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఉచితంగా వేస్తారు, యువిన్ యాప్ ద్వారా ఈ వ్యాక్సినేషన్ ప్రక్రియను కేంద్రం పర్యవేక్షిస్తోంది. టీకా ఇచ్చాక 30 నిమిషాలు డాక్టర్ల పర్యవేక్షణలో ఉంటారు. దీని వల్ల ప్రమాదం ఉండదు. 15 ఏళ్ల వయసున్న బాలికలంతా ఈ వ్యాక్సిన్ వేసుకునేలా తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు.

రాష్ట్రంలో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు విస్తతంగా జరిపిస్తున్నాం. ఇప్పటివరకు 1.72 కోట్ల మందికి నోటి క్యాన్సర్ స్క్రీనింగ్, 90.39 లక్షల మంది మహిళలకు బ్రెస్ట్, సర్వైకల్ క్యాన్సర్ స్క్రీనింగ్ జరిగింది. 20 నెలలుగా ఒకటో తేదీన నేను స్వయంగా పింఛన్ల పంపిణీలో పాల్గొంటున్నాను. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 62,76,322 మందికి పింఛన్లు ఇస్తుండగా, నెలకు రూ.2,726 కోట్ల మేర ఖర్చు చేస్తున్నాం. ఏడాదికి ఈ పథకం కోసం రూ. 33 వేల కోట్లు వెచ్చిస్తున్నాం. గత ప్రభుత్వంలో ఒక నెల పింఛను తీసుకోకపోతే నిలిపి వేసేవారు. కూటమి అధికారంలోకి వచ్చాక పేదలకు అండగా ఉండాలన్న లక్ష్యంతో మూడు నెలలదీ కలిపి ఒకేసారి తీసుకునే వెసులుబాటు కల్పించాం అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## ఆంధ్ర యూనివర్సిటీకి పూర్వవైభవం తీసుకువస్తాం

-మొదటిపేజీ తరువాయి



విద్యాసంస్థగా, 'సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్'గా తీర్చిదిద్దేందుకు ఈ శతాబ్ది ఉత్సవాలు ఒక వేదికగా నిలవాలని ఆకాంక్షించారు. మార్చి 26 నుంచి ఏప్రిల్ 26వ తేదీ వరకు నెల రోజుల పాటు జరగనున్న ఈ ఉత్సవాల్లో పూర్వ విద్యార్థులను (అల్యూమిని) విస్తృతంగా భాగస్వాములను చేయాలని సూచించారు. వారి అనుభవాలు, విజయాలు ప్రస్తుత తరానికి స్ఫూర్తినిచ్చేలా కార్యక్రమాలు రూపొందించాలన్నారు.శతాబ్ది ఉత్సవాల్లో ఏయూ ఘన చరిత్ర ప్రతిబింబించేలా అన్ని చర్యలు తీసుకోవాలని, దీనికోసం నియమించిన వివిధ కమిటీల మధ్య సమన్వయం ఉండాలని మంత్రి స్పష్టం చేశారు. మీడియా పబ్లిసిటీకి అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, ప్రస్తుత విద్యార్థులతో కళలు, సంగీతం, సాహిత్యం వంటి సాంస్కృతిక కార్యక్రమాలను వినూత్నంగా రూపొందించాలని చెప్పారు. ఈ ప్రక్రియలో విద్యార్థుల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలన్నారు. కేవలం యూనివర్సిటీకే పరిమితం కాకుండా, ఉత్తరాంధ్ర ప్రజలను, విద్యార్థులను కూడా ఈ వేడుకల్లో భాగస్వాములను చేయాలని లోకేష్ దిశానిర్దేశం చేశారు. ప్రముఖులతో వివిధ అంశాలపై ప్రత్యేక సదస్సులు నిర్వహించడంతో పాటు, యూనివర్సిటీ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రాబోయే వందేళ్ల విజన్‌కు తగిన 'యాక్షన్ ప్లాన్'ను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. సమీక్షలో భాగంగా వీసీ ప్రొఫెసర్ రాజశేఖర్ మాట్లాడుతూ, శతాబ్ది ఉత్సవాల సందర్భంగా వర్సిటీలో చేపట్టబోయే అభివృద్ధి పనులు, ఏప్రిల్ 26న జరిగే శతాబ్ది స్థాపన దినోత్సవ అజెండాను మంత్రికి వివరించారు. అనుబంధ కళాశాలలను కూడా ఉత్సవాల్లో కలుపుకుని వెళతామని తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న స్థానిక ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ, యూనివర్సిటీతో అనుబంధం ఉన్న ప్రతి ఒక్కరినీ ఉత్సవాల్లో భాగం చేయాలని, దీనిద్వారా విశ్వవిద్యాలయానికి మంచి గుర్తింపు (విజిబిలిటీ) తీసుకురావాలని సూచించారు. శతాబ్ది ఉత్సవాల నిర్వహణ ఒక అద్భుత అవకాశమని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని అభిప్రాయపడ్డారు. ఈ సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, గంటా శ్రీనివాసరావు, పీజీవీఆర్ నాయుడు (గణబాబు), విష్ణుకుమార్ రాజు, వెలగపూడి రామకృష్ణబాబు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావుతో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఫోక్సోపేట అటవీ ప్రాంతంలో పులి సంచారం

### రేడియో కాలర్, డ్రోన్తో కట్టుదిట్టమైన మానిటరింగ్



**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి, శ్రీహరిమణికంఠ) ఫిబ్రవరి 28** ::DFO శివకుమార్ గంగుల్ ఆధ్వర్యంలోఫోక్సోపేట.అటవీ క్షేత్రస్థాయి అధికారి పి. శ్రీనివాసరావు పర్యవేక్షణలో పులి కదలికలను రేడియో కాలర్ ద్వారా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని అటవీ శాఖ అధికారులు తెలిపారు. రంపచోడవరం అటవీ డివిజన్ పరిధిలోని రంప, పెద్దకొండ, సూదికొండ మరియు భీమవరం అటవీ సమీప గ్రామాల్లో అటవీ సిబ్బంది అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. పులి సంచారంపై ఎటువంటి భయభ్రాంతులకు లోను కావాల్సిన అవసరం లేదని అధికారులు స్పష్టం చేశారు. అటవీ శాఖ సిబ్బంది 24 గంటల అప్రమత్తతో ఉండి పులి కదలికలను గమనిస్తున్నారని, డ్రోన్ థర్మల్ ఇమేజింగ్ సాంకేతికత ద్వారా పర్యవేక్షణ నిర్వహిస్తూ సిబ్బందిని అలెర్ట్ చేయడం ద్వారా ప్రజలకు అవసరమైన సూచనలు అందజేస్తున్నట్లు తెలిపారు.

## విద్యార్థులు భావి భారత శాస్త్రవేత్తలుగా ఎదగాలి

### --- జీవశాస్త్ర ఉపాధ్యాయులు ఎం.డి. మునీమ్



**చింతకొమ్మదిన్నె, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):**మారుతున్న కాలానికి అనుగుణంగా భవిష్యత్తు లో ఎదురయ్యే సవాళ్లను సమర్థంగా ఎదుర్కొనేలా విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని జీవశాస్త్ర ఉపాధ్యాయులు ఎం.డి. మునీమ్ అన్నారు. శాస్త్రీయ ఆలోచనలతో పాటు కొత్త ఆవిష్కరణలకు బీజం వేయాలంటే విద్యార్థులు ఇప్పటినుంచే నిరంతర కృషి చేయాలని ఆయన సూచించారు.జాతీయ సైన్స్ డే సందర్భంగా చింతకొమ్మదిన్నె మండలం జెడ్పిహెచ్ఎస్ మూలవంక లో విద్యార్థులు రూపొందించిన వివిధ శాస్త్రీయ నమూనాల ప్రదర్శన స్టాళ్లను ఎం.డి. మునీమ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఉత్తమంగా ఎంపికైన శాస్త్రీయ నమూనాలను రూపొందించిన విద్యార్థులను ఆయన అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్తార్ ఫైజీ, సతీష్, ఖదిరుద్దీన్, నజీర్ బాషా, షాహినా తదితరులు పాల్గొన్నారు.

## కడపలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ..!



**ఫిబ్రవరి 28 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** కడప నగరంలోని 31వ డివిజన్, కన్యాకాపరమేశ్వరి వృద్ధాశ్రమం పాత మహిళా పోలీస్ స్టేషన్ సమీపంలో నిర్వహించిన 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి అలాగే ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు పింఛన్లను అందజేసి, వారితో కాసేపు ముచ్చటించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, పింఛన్ల పెంపు ద్వారా వేలాది కుటుంబాల్లో వెలుగులు నిండాయని ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి, మాధవి పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు అందేలా నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 31వ డివిజన్ ఇంచార్జి సయ్యద్ నాయబ్, బూత్ ఇంచార్జి అస్లాం, లతో పాటు టీడీపీ కార్పొరేటర్లు, నగర, జిల్లా కమిటీ సభ్యులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో ఇంటింటికి తిరిగి లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణి చేసిన ఎమ్మెల్యే వరద



**ఫిబ్రవరి 28 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** ప్రొద్దుటూరు పట్టణ పరిధిలోని 29వవార్డు బంగారయ్య కొట్టాలు నందు ఇంటి ంటికి తిరిగి లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణి చేసి, దేశ చరిత్రలో ఆంధ్ర రాష్ట్రంలో జరిగే పెన్షన్ పంపిణీ ఎక్కడా లేదని 4 వేల రూపాయలు పెన్షన్ అందజేసే ప్రభుత్వం తెలుగుదేశం కూటమి ప్రభుత్వమని తెలిపారు. కార్యక్రమంలో పురపాలక కమిషనరు రవిచంద్రారెడ్డి, మాజీ యంపిపి నంద్యాల రాఘవరెడ్డి, మున్సిపల్ మాజీ ఛైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, రాజుపాలెం మండల మాజీ జెడ్పిటిసి తోట మహేశ్వరరెడ్డి, రాష్ట్ర వక్ఫ్ బోర్డు డైరెక్టర్ బేపారి జాకిర్ అహ్మద్, టిడిపి పట్టణ అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్ యువనాయకుడు బచ్చల వీరప్రతాప్, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మెంబరు బద్వేలి శ్రీనివాసులరెడ్డి,టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి జబివుల్ల, పట్టణ మాజీ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి,టౌన్ బ్యాంక్ ఛైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి తదితరనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మైదుకూరు పోలీసుల ఆధ్వర్యంలో ఆపరేషన్ వజ్రప్రహర్!



**ఫిబ్రవరి 28 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ పి ఎస్ ఆదేశాల మేరకు "ఆపరేషన్ వజ్రప్రహర్" కార్యక్రమంలో భాగంగా, మైదుకూరు డిఎస్పీ జి. రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో సబ్ డివిజన్ సిబ్బంది,బద్వేలు అర్బన్ సీఐ రామకృష్ణ, రూరల్ సి.ఐ కృష్ణయ్య మరియు ఎస్ఐలతో కలిసి శనివారం తెల్లవారు జామున శివనగర్ మరియు సుందరయ్య కాలనీలలో మెగా కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ తనిఖీల సందర్భంగా సుమారు రూ.20 వేలు విలువైన పటాకులను అక్రమంగా నిల్వ ఉంచినట్లు గుర్తించి వాటిని స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా, సరైన పత్రాలు లేని 13 మోటార్ సైకిళ్లను కూడా స్వాధీనం చేసుకున్నారు.

# కోటకందుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఘనంగా సైన్స్ వేడుకలు

**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి న్యూస్ :** ఆళ్లగడ్డ మండలం కోట కందుకూరు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది.పాఠశాల ప్రధానోపాధ్యాయులు శకుంతలమ్మ మాట్లాడుతూ సైన్స్ నిత్యజీవితంలో ఒక భాగం అని తెలియజేశారు. సైన్స్ ఉపాధ్యాయులు కృష్ణవేణి, సంజీవరాయుడులు మాట్లాడుతూ ఫిబ్రవరి 28 భారత దేశంలో ప్రతి సంవత్సరం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటారని భారతీయ భౌతిక శాస్త్రవేత్త సర్ సివి రామన్ 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ కనుగొన్న జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటారని తెలియజేశారు. విద్యార్థులు పలు రకాల సైన్స్ ప్రాజెక్టులను ప్రదర్శించారు. వీటిలో హైడ్రాలిక్ బ్రిడ్జ ఆకర్షణగా నిలిచింది. యోగ ప్రాధాన్యతను గురించి చిన్నారి మధురశ్రీ యోగా చిత్రపటమును వివరించడమే కాకుండా యోగాసనాలు కూడా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో




ఉపాధ్యాయులు కిరణ్, నాగేశ్వర్ రెడ్డి, కన్నయ్య, నాగభూషణ్ రెడ్డి, బుచ్చిబాబు, రవి పాల్గొన్నారు.

## కాకొల్లు వారి రిసెప్షన్ వేడుకలలో పాల్గొన్న బైరెడ్డి, దారపనేని, గుర్రం, చంద్ర


**కనిగిరి ఫిబ్రవరి 28 ప్రజాజ్యోతి :** మధువన్ గ్రూప్ ఆఫ్ హోటల్స్ అధినేత కాకొల్లు నాగేశ్వరరావు సోదరులు కాకొల్లు కొండప నాయుడు శ్రీమతి సరస్వతి దంపతుల కుమారుడు ఉపేంద్ర, విశాఖపట్నం వాస్తవ్యులు అడుసుమిల్లి గోపికృష్ణ శ్రీమతి నీలాదేవి దంపతుల కుమార్తె సీతా అపర్ణ ల రిసెప్షన్ వేడుకలు శుక్రవారం రాత్రి భద్రాద్రి కొత్తగూడెం లోని కొత్తగూడెం క్లబ్ లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ రిసెప్షన్ వేడుకలలో తెలుగుదేశం పార్టీ నాయకులు కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి,



పామూరు మండలం మోపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గుర్రం వెంకటేశ్వర్లు, పామూరు మండల టిడిపి నాయకులు పువ్వాడి వెంకటేశ్వర్లు, ఉదయగిరి నియోజకవర్గ సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు చంద్ర ఉమామహేశ్వరరావు, సుంకర సత్యం పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు.ఈ రిసెప్షన్ వేడుకలలో మధువన్ గ్రూప్ ఆఫ్ హోటల్స్ అధినేత కాకొల్లు నాగేశ్వరరావు దంపతులు, కాకొల్లు బ్రదర్స్, కాకర్ల బ్రదర్స్, గొడుగులూరి బ్రదర్స్, మన్నే బ్రదర్స్, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు.

## ఏపీడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్టుల హక్కుల సాధనకై రణభేరి.

### మార్చి 4న చలో విజయవాడ ఆళ్లగడ్డ తాలూకా ఏపీ డబ్లు జె ఎఫ్ ప్రధాన కార్యదర్శి సల్లేపల్లి మల్లికార్జున రెడ్డి




**శిరివెళ్ళ ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి న్యూస్ :** ఎటువంటి జీతాలు అలవెన్స్ లు లేకుండా ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా పనిచేస్తున్న జర్నలిస్టుల హక్కుల సాధనకై ఏపీడబ్ల్యూజేఎఫ్ రణభేరి మోగించింది.మార్చి 4న చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి జర్నలిస్ట్ సోదర సోదరీమణులు తరలివచ్చి మన హక్కుల కోసం వెలుగెత్తి చాటాలని మన ఆత్మ గౌరవ నినాదాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిలో వినిపించాలని సల్లేపల్లి మల్లికార్జున రెడ్డి పిలుపునిచ్చారు.

## బనగానపల్లెలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి గారి పర్యటన



**బనగానపల్లె ప్రజా జ్యోతి పిబ్రవరి = 28 (యస్.భాస్కర్ రిపోర్టర్) :** బనగానపల్లె పట్టణంలోని పాత ఎమ్మార్వో కార్యాలయాన్ని రాష్ట్ర రోడ్లు ఉ భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి శ్రీ బీసీ జనార్దన్ రెడ్డి గారు సందర్శించారు. పాత ఎమ్మార్వో కార్యాలయం పునరుద్ధరణ పనులను ప్రత్యక్షంగా పరిశీలించి, అధికారులకు పలు సలహాలు, సూచనలు చేశారు. ఈ పురాతన భవనం చారిత్రక ప్రాధాన్యత కలిగినదని, దెబ్బ తినకుండా అత్యంత జాగ్రత్తగా పునరుద్ధరణ మరియు మరమ్మత్తుల పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.పురాతన భవనాలు మన వారసత్వ సంపదకు ప్రతీకలని, వాటిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మంత్రి గారు పేర్కొన్నారు.

## ఆర్థిక కష్టాల లోనూ సంక్షేమానికి పెద్దపీట



**కోవెలకుంట్ల ప్రజా జ్యోతి పిబ్రవరి =28 (యస్.భాస్కర్ రిపోర్టర్ ) :** గత ప్రభుత్వం చేసినటువంటి అరాచకమైన విధ్వంసకర పాలనకు నేడు మెరుగులు దిద్దుతు ఆర్థిక అభివృద్ధి తోపాటు సంక్షేమానికి పెద్దపీట వేయడం జరిగిందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గడ్డం రామకృష్ణా రెడ్డి అన్నారు. శనివారం రోజున పట్టణంలో ఇంటింటికి తిరిగి లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను సమర్థవంతంగా అమలు చేసి ముఖ్యమంత్రి చంద్రబాబుకు నాయుడు ప్రజల మనసులో చెరగని స్థానాన్ని సంపాదించారన్నారు.

## మార్చి 01 వ తేదీ నుంచి నిర్వహించనున్న బిఆర్ అంబేద్కర్ గురుకుల ప్రవేశ పరీక్ష




**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి న్యూస్ :** ఆళ్లగడ్డ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల విశ్వవిద్యాలయం (రెగ్యులర్ )నందు 2026-2027 విద్యాసంవత్సరానికి 5వ తరగతి, ప్రథమ ఇంటర్ ఐఐటీ / నీట్ పరీక్షలు మార్చి 01 వ తేదీ నుంచి నిర్వహిస్తున్నట్లు ఆళ్లగడ్డ గురుకుల పాఠశాల రెగ్యులర్ ప్రధానోపాధ్యాయురాలు ఎస్.ఫిరదోస్ అంజుమ్ తెలిపారు.5 వ తరగతి పరీక్ష మార్చి 01 ఆదివారం ఉదయం 9:30 నుంచి 11:00 గంటల వరకు, ఇంటర్ పరీక్ష మధ్యాహ్నం 12 నుంచి 1:30 వరకు, ఐఐటీ /నీట్ పరీక్ష మధ్యాహ్నం 3:00 నుంచి 4:30 వరకు జరుగుతాయన్నారు. ఆయా పరీక్షలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు హాల్ టికెట్లను ఆన్లైన్లో డౌన్లోడ్ చేసుకోవాలని అన్నారు. 6,7,8,9,10 వ తరగతులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకుమార్చి 08 వ తేది ప్రవేశ పరీక్ష ఉంటుందని పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ఒక గంట ముందు పరీక్షా కేంద్రం వద్దకు రావలెనని పరీక్ష మొదలైన 15 నిమిషాల తర్వాత వచ్చిన విద్యార్థులను లోపలికి అనుమతించమని ప్రధానోపాధ్యాయురాలు తెలియజేయడం జరిగింది.

# వృద్ధాప్య పింఛన్ల పంపిణీ

**కోవెలకుంట్ల ప్రజా జ్యోతి పిబ్రవరి = 28 (యస్. భాస్కర్ రిపోర్టర్ ) :** నంద్యాల జిల్లా ఎస్సీ, ఎస్టి, విజిలెన్స్, అండ్ మానిటింగ్ కమిటీ సభ్యులు కోయిలకుంట్ల మండలం భీమునిపాడు గ్రామంలో వృద్ధాప్య పింఛన్లు మరియు వితంతు పింఛన్లను గ్రామ సచివాలయ సిబ్బంది తో కలిసి భీమునిపాడు గ్రామంలో ఉన్న ఎస్సీ కాలనీలో పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మరియు భీమునిపాడు గ్రామ నివాసి ఆయన భోధనం. బాల నాగన్న కూడా పాల్గొన్నారు రాష్ట్ర ప్రభుత్వము పింఛన్ల విషయంలో ఏ విధమైన ఆలస్యము లేకుండా ఒకటవ తేదీ ఆదివారం కావడం వలన రెండో తేదీ ఇవ్వవలసిన పింఛన్లను 28వ తేదీ ఇవ్వడం అనేది ప్రభుత్వానికి ఉన్న పారిదర్శకుతకు నిదర్శనమని భోధనం. బాల నాగన్న అన్నారు గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో మూడు



వేల పింఛను మాత్రమే ఇస్తూ విడుదలవారీగా పింఛన్లను పంపిణీ చేసిందని అయితే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు ఆధ్వర్యంలో బనగానపల్లె శాసనసభ్యులు మరియు రాష్ట్ర మౌలిక సదుపాయాలు పెట్టుబడులు మరియు రోడ్లు భవనాల శాఖ మాత్యులు గౌరవనీయులు పెద్దలు శ్రీ బీసీ జనార్దన్ రెడ్డి పర్యవేక్షణలో3000 నుంచి 4 వేలకు పెంచుతూ అంతే కాకుండా వికలాంగులకు 3000 నుంచి 6 వేలకు పెంచుతూ శాశ్వతంగా వైకల్యానికి 15 వేల రూపాయలను పెంచుతూ ఆరు గంటలకి సచివాలయం సిబ్బంది ఇంటి దగ్గరికి వచ్చి పింఛన్లను పంపిణీ చేయడం జరుగుతుందని భోధనం. బాల నాగన్న కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు సచివాలయ సిబ్బంది, స్పందన మేడం గారు, పాపగల ప్రసాదు, గుండెగల, బాల ఓబులేసు, గోవిందమ్మ, లక్ష్మమ్మ, ఓబులమ్మ తదితరులకు బాలనాగన్న పింఛన్లను పంపిణీ చేశారు

# వాకిలి ముంగిటకే 'ఆసరా'.. పేదల ముఖాల్లో చిరునవ్వులకది భరోసా

## ఎటపాక మండలంలో ముందస్తుగానే పెన్షన్ల పంపిణీ

### గన్నవరం,లక్ష్మీపురం గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి నగదు అందజేత

### సంక్షేమం,అభివృద్ధితో కూటమి ప్రభుత్వం ఉరకలు: బొల్లా పుల్లయ్య,కణితి మధు



**ఎటపాక, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'ఎన్టీఆర్ భరోసా' పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ఎటపాక మండలంలో పండుగలా సాగింది. షెడ్యూల్ కంటే ఒక్కరోజు ముందుగానే లబ్ధిదారుల ముంగిటకే పెన్షన్ నగదు చేరడంతో వృద్ధులు, వికలాంగులు, వితంతువులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. శనివారం మండలం లోని గన్నవరం, లక్ష్మీపురం పంచాయతీలలో మరియు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఈ పంపిణీ కార్యక్రమం పెద్ద ఎత్తున జరిగింది.

**ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యం: బొల్లా పుల్లయ్య**

గన్నవరంలో జరిగిన కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య పాల్గొని లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ముఖ్యంగా సమాజంలోని వెనుకబడిన వర్గాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని, ప్రజలు ఈ పథకాలను సద్వినియోగం చేసుకుని తమ జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ జయ తదితరులు పాల్గొన్నారు.

**సంక్షేమంలో ఏపీ ఆదర్శం: కణితి మధు**

అటు లక్ష్మీపురం పంచాయతీ పరిధిలో జరిగిన కార్యక్రమంలో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి కణితి మధు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ కూటమి ప్రభుత్వం దూసుకుపోతోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష భాస్కర్ సహకారంతో నియోజకవర్గం అభివృద్ధి పథంలో పయనిస్తోందని కొనియాడారు. ఒక్కరోజు ముందుగానే పెన్షన్ అందించడం పట్ల ఆయన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో బోడ సీత, దాసు గుగులోత్, శ్రీను గుగులోత్, సచివాలయ సిబ్బంది మరియు గ్రామ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన పట్టాభి రామాలయ ప్రారంభోత్సవం





**బనగానపల్లె ప్రజా జ్యోతి పిబ్రవరి =28 (యస్.భాస్కర్ రిపోర్టర్) :** బనగానపల్లె నియోజకవర్గంలోని కొలిమిగుండ్ల మండలం కోర్నపల్లి గ్రామం గుండం ఆంజనేయస్వామి ఆలయ సమీపంలో నూతనంగా నిర్మించిన పట్టాభి రామాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారు, అంకిరెడ్డి పల్లె గ్రామ వైఎస్ఆర్ పార్టీ నాయకులు కెపి రామ్మోహన్ రెడ్డి గారుస్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారుమాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారిని శాలువాతో సత్కరించి ఆలయ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో కోటపాడు ఈశ్వర్ రెడ్డి, మొలక రాజారెడ్డి, ఇటిక్యాల చంద్రశేఖర్ రెడ్డి, వైయస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## పాఠశాల విద్యార్థినిలకు హెచ్పీవీ టీకా!





**ఫిబ్రవరి 28 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** వై .ఎం.ఆర్.కాలనీ పరిధిలోని వైవిఎస్ గర్ల్స్ హై స్కూల్ నందు శనివారం డిప్యూటీ హెల్త్ఎడ్యుకేషన్ ఆఫీసర్,శోభారాణి మాట్లాడుతూ బాలికలకు అందరికి 28న దేశవ్యాప్తంగా ఉచితంగా 'హెచ్పీవీ' టీకాను దేశంలోని కౌమార దశలో ఉన్న బాలికలకు ప్రాణాంతకమైన సర్వైకల్ క్యాన్సర్ (గర్భాశయ ముఖద్వార క్యాన్సర్) నుండి రక్షణ కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం నడుం బిగించింది. ఈ నెల 28వ తేదీన దేశవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో 14-15 ఏళ్ల వయస్సు గల బాలికలకు ఉచితంగా 'హెచ్పీవీ' వ్యాక్సిన్‌ను పంపిణీ చేయనున్నట్లు ప్రకటించింది. ముఖ్య ఉద్దేశం భవిష్యత్తులో మహిళల్లో సర్వైకల్ క్యాన్సర్ ముప్పును పూర్తిగా నివారించడం. జాతీయ స్థాయిలో ప్రధాని నరేంద్ర మోదీ, ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, 28-02-2026 తేదీన ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు.దశలవారీగా బాలికలకు ఈ టీకా అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ టీకా మహిళలను వేధించే ప్రధాన క్యాన్సర్లలో సర్వైకల్ క్యాన్సర్ ఒకటి. చిన్న వయస్సులోనే (14-15 ఏళ్లలో) ఈ టీకా తీసుకోవడం వల్ల శరీరంలో వ్యాధి నిరోధక శక్తి పెరిగి, భవిష్యత్తులో ఈ క్యాన్సర్ సోకకుండా అత్యుత్తమ రక్షణ లభిస్తుందని అవగాహనా కల్పించారు. కమ్యూనిటీ హెల్త్ ఆర్గనైజర్, ఎం.వి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈ అవకాశాన్ని అర్హులైన బాలికలందరూ ఉపయోగించుకోవాలని భవిష్యత్తులో అమ్మాయిలందరూ ఆరోగ్యంగా ఉండాలని తెలియజేశారు స్కూల్ హెడ్మాస్టర్, విజయభాస్కర్. ఉపాధ్యాయులు, శిల్పలత ఏఎన్ఎం, తులసి ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు సువర్ణ అవకాశం క్రియాశీల సభ్యత్వ నమోదు

### క్షేత్రస్థాయి నుండి పార్టీని బలోపేతం చేద్దాం : మాజీ ఎమ్మెల్యే కిలారి రోశయ్య



**కోవెలకుంట్ల ప్రజా జ్యోతి పిబ్రవరి =28 (యస్. భాస్కర్ రిపోర్టర్ ) :** జనసేన అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు కార్యకర్తల సంక్షేమం కోసం క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని జనసేన నాయకులు మాజీ ఎమ్మెల్యే కిలారి రోశయ్య అన్నారు. శనివారం కోవెలకుంట్లలోని మార్కెట్ యార్డులో బనగానపల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్, పిఓసి సురేష్ బాబు మరియు జనసేన నాయకులు భాస్కర్, దొడియం గురప్ప, కోవెలకుంట్ల వ్యవసాయం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చెన్న కృష్ణుడు, ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ""ఉద్యమి"" క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కిలారి రోశయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ బనగానపల్లి నియోజకవర్గంలో సభ్యత్వ నమోదు ప్రక్రియ వేగవంతంగా ఉదృతంగా రికార్డు స్థాయిలో చేయాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తను పార్టీ త్వరలోనే గుర్తిస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న చేస్తున్న అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజల్లోకి వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పృధ్వి, అజిత్, బోధనం ఓబులేసు రాజు, జనార్ధన్, కాసిం, షేక్షావలి, ఇమామ్, మురళి, రమేష్, ప్రభాకర్, కేకే, చంద్రశేఖర్, పేరూరి గురప్ప, శంకరుడు కళాకారుడు రమేష్ పెద్ద సంఖ్యలో జనసైనికులు పాల్గొన్నారు.

## ఏఐసిటిఈ సరస్వతి స్కాలర్షిప్ 2024-25 సాధించిన కే. సంధ్యను అభినందించిన ఎస్.కే.పి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ఏ. లక్ష్మయ్య



**గుంతకల్లు ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి):** స్థానిక శ్రీ కన్యకా పరమేశ్వరి (ఎస్ కే పి) ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) లో రెండో సంవత్సరం చదువుతున్న కే. సంధ్య ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఏఐసిటిఈ) సరస్వతీ స్కాలర్షిప్ 2024 - 25 స్కీమ్ కు అర్హత సాధించింది. కేంద్ర ప్రభుత్వం బాలికా విద్యను పెంపొందించడానికి, సాంకేతిక విద్య ద్వారా మహిళా సాధికా రతను సాధించడానికి ఏఐసిటిఈ స్కాలర్షిప్ 2024 - 25 స్కీమ్ ను ప్రవేశపెట్టింది. సెలెక్ట్ అయిన వారికి సంవత్స రానికి 25 వేల రూపాయల చొప్పున డిగ్రీ పూర్తి అయ్యేవ రకు మూడు సంవత్సరాలు ఇస్తారు. రాష్ట్రవ్యాప్తంగా బి బి ఏ కోర్సులో 94 మంది సెలెక్ట్ అవ్వగా అందులో ఒకరు ఎస్కేపి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని కావడం చాలా ఆనందంగా ఉందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ లక్ష్మయ్య, కామర్స్ శాఖ అధ్యక్షులు యు రాఘవేంద్ర ప్రసాద్, ఇన్స్టి ట్యూట్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ ఆర్. నాగరాజు జెకెసి మెంటర్ పుల్లయ్య, స్కాలర్షిప్ సెక్షన్ ఇంచార్జ్ జాకీర్, అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థు లు కే. సంధ్యను అభినందిం చారు.

## ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల బుక్‌లెట్ ఆవిష్కరణ



**ఫిబ్రవరి 28 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల బుక్‌లెట్‌ను టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో ఎం.రవిచంద్రతో కలిసి ఆవిష్కరించారు. తిరుమల అన్నమయ్య భవనంలో శనివారం బోర్డు సమావేశం అనంతరం ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ, మార్చి 27 నుండి ఏప్రిల్ 5వ తేది వరకు ఒంటిమిట్ట శ్రీ కోందండరామాలయ బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 1వ తేదిన రాష్ట్ర పండుగగా శ్రీ సీతారాముల కళ్యాణాన్ని టీటీడీ అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవోలు వి.వీరబ్రహ్మం, డా.ఎ.శరత్, సివిఎస్వో మురళికృష్ణ, పలువురు బోర్డు సభ్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి పెద్ద కొడుకు లాగా ఆదుకునే నాయకుడు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు : ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుంతకల్లు ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి):**;రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఆయన ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం శనివారం కసాపు రం గ్రామం నందు పాల్గొని పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ నేడు ఒకటో తారీకు ఇచ్చే పెన్షన్ నేడు ఆదివారం సెలవు దినం కావడంతో శనివారం అంటే ఒకరోజు ముందుగానే మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అవ్వ తాతలకు పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతుందని, ఇంటికి పెద్ద కొడుకు లాగా అండగా ఉండి వారి కష్టాలను తీర్చే ఏకైక నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అని తెలియజేశారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న గాని మీరు అంతా మీ నియోజ కవర్గాలకు వెళ్లి ఖచ్చితంగా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాలని ముఖ్యమంత్రి సూచించారని వారి ఆదేశాల మేరకు శనివారం కసాపురం గ్రామం నందు పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని,ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు పట్టణ మరియు మండల కూటమి నాయకులు కసాపురం గ్రామ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉంతకల్లు పాండురంగ సామిని దర్శించుకున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ నాయుడు



**ఫిబ్రవరి 28 ప్రజాజ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు :** అనంతపురం జిల్లా బొమ్మనహాళ్ మండలం ఉశీతకల్ లో ప్రసిద్ధిగాంచిన శ్రీ శ్రీ పాండురంగ స్వామిని దర్శించుకున్న ఉరవకొండ నియోజకవర్గం కుడేరు మండలం మరుట్ల రెండో కాలనీ గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షులు చిన్న కొండప్ప గారి శ్రీనివాస్ నాయుడు ఈ కార్యక్రమంలో ఇప్పేరురు గ్రామానికి చెందిన వైసిపి నాయకులు బాలు, మరుట్ల రెండో కాలనీ గ్రామానికి చెందిన బోయ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు. బొమ్మనహాళ్ ఎస్ఐ గారికి కాల్ చేసి సార్ నా పేరు శ్రీనివాస్ నాయుడు ప్రజా జ్యోతి న్యూస్ అని చెప్పగానే వెంటనే రెస్పాన్స్ అయి అక్కడ పాండురంగ స్వామి గుడి యాజమాన్యానికి తెలియజేసి సపరేటు విఐపి రూమును ఇప్పించిన బొమ్మనహాళ్ ఎస్సై గారికి కృతజ్ఞతలు తెలియజేసిన చిన్న కొండప్ప గారి శ్రీనివాస్ నాయుడు.

## ప్రొద్దుటూరు విద్యుత్ ఉద్యోగుల కమిటీ ఏర్పాటు





**ఫిబ్రవరి 28 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** ప్రొద్దుటూరు డివిజన్ ఎలక్ట్రిసిటీ మీటర్ రీడర్స్ కమిటీ ( ఏ ఐ టి యు సి ).

గౌరవ సలహాదారు: కసిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

అధ్యక్షుడు: కాచన వెంకట సుబ్బారెడ్డి

ఉపాధ్యక్షులు:

1) పెరుగు సుధాకర్

2) బత్తుల ధనవీర కుమార్

ప్రధాన కార్యదర్శి: కందుకూరు కిరణ్ కుమార్

సంయుక్త కార్యదర్శి: పాపిశెట్టి పవన్ కుమార్

కోశాధికారి: మేడా సుబ్బారావు

డిప్యూటీ కోశాధికారి: కామిశెట్టి సురేష్

వర్కింగ్ ప్రెసిడెంట్: పూజల శ్రీనివాసులు

కమిటీ సభ్యులు :

1.యామవరం మల్లికార్జున
2.ఆవుల నరసింహులు
3.బరినే సుబ్బరాయుడు
4.ఎల్లిబోయిన నాగేంద్ర ప్రసాద్
5.బోయ వీరయ్య
6.కొండూరు వెంకటరమణ
7.గరుడాచలం గురునాథం ఆచారి
8.ఇల్లూరు శ్రీధర్
9.డక్కా చంద్రమౌళి
10.దయపులే దినేష్ రావు
11.వంకం పురుషోత్తం
12.నందిమండలం పుల్లయ్య


ఈ ప్రొద్దుటూరు డివిజన్ మీటర్ రీడర్స్ కమిటీ ప్రొద్దుటూరు డివిజన్ ఏఐటీయూసీ నాయకులు గొడ్లవీటి నాగరత్నాచారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది.

## "భారత భారతి" "సాహిత్యరత్నాకర" పుత్తా పుల్లారెడ్డి వాఙ్మయ సమాలోచన జాతీయ సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**ఫిబ్రవరి 28 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** కడప శంకరాపురం ఐ.ఎం.ఎ హాల్ నందు కడప జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో భారత భారతి" "సాహిత్యరత్నాకర" పుత్తా పుల్లారెడ్డి వాఙ్మయ సమాలోచన జాతీయ సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత ఆచార్య రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి ప్రసిద్ధ సాహిత్య విమర్శకులు, ఉపకులపతి డాక్టర్ వై.యస్.ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైనాన్స్ యూనివర్సిటీ కడప ఆచార్య బి.జయరామిరెడ్డి,పుత్తా పుల్లారెడ్డి 'శృంగార శాకుంతల (బాల నందినీ వ్యాఖ్య)' గ్రంథావిష్కర్త, ఉపకులపతి సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్ ఆచార్య వెలుదండ నిత్యానందరావు, శృంగార శాకుంతల (బాలనందినీ వ్యాఖ్య) సమీక్ష అవధాన జగదేక సమ్రాట్ తిరుపతి డాక్టర్ మేడసాని మోహన్,'మహాభారత విజ్ఞాన సర్వస్వం' (ప్రత్యేక ఉపన్యాసం) విశ్రాంత ఆచార్యులు శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం అనంతపురం ఆచార్య శలాక రఘునాథ శర్మ,కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డి.కె. చదువుల బాబు, ఉపాధ్యక్షులు వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం విద్వాన్ డాక్టర్ గానుగపెంట హనుమంతరావు, వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం,సభా సమన్వయం,సంయుక్త కార్యదర్శి వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం భూమిరెడ్డి స్వరూప రాణి,లయన్,ప్రముఖ ఆడిటర్ కె.ఖాసీం ఖాన్ తదితర రచయితలు పాల్గొన్నారు.

# జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమం


**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి న్యూస్ :** దేశవ్యాప్తంగా జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలోని పడకండ్ల లోని కే పి జి హై స్కూల్ ప్రిన్సిపాల్ రఫీ ఆధ్వర్యంలో 62 సైన్స్ ప్రాజెక్టను విద్యార్థులు రూపకల్పన చేసి ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ అధ్యక్షులు టి అమీర్ బాషా మాట్లాడుతూ కాంతి కిరణాలపై పరిశోధన సాగించి మొదటి నోబుల్ బహుమతి సాధించిన భారతీయ శాస్త్రవేత్త సర్ సివి రామన్ 250 రూపాయల స్వదేశీ పరికరాలతో ప్రయోగాలకు రూపకల్పన చేసి భారతదేశాన్ని ఒక శక్తివంత దేశంగా ప్రపంచ స్థాయిలో నిలబెట్టిన గొప్ప శాస్త్రవేత్త ఆయన కనిపెట్టిన రామన్ ఎఫెక్ట్ 1928 సంవత్సరం ఫిబ్రవరి 28వ తేదీన ధ్రువీకరించిన రోజును మరియు శాస్త్రవేత్తగా చేసిన కృషికి కేంద్ర ప్రభుత్వం గుర్తించి 1987 వ సంవత్సరం నుండి నేషనల్ సైన్స్ డే దేశవ్యాప్తంగా జరుపుకుంటూ విద్యార్థులలో సైన్స్ ప్రాజెక్ట్ ల మీద అవగాహన కల్పిస్తూ వారిలోని సృజనాత్మకత జ్ఞానాన్ని పెంపొందిస్తూ శాస్త్రవేత్తలుగా తయారుచేసి దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పడమే ఈ సైన్స్ డే యొక్క ముఖ్య లక్షణం. ఈ కార్యక్రమంలో సైన్స్ టీచర్లు కళ్యాణి లక్ష్మి రెడ్డి జమాల్ బాషా పాల్గొన్నారు.

# భద్రాద్రి సీతారాముల సన్నిధిలో బైరెడ్డి, దారపనేని, చంద్రశేఖర్



**కనిగిరి ఫిబ్రవరి 28 ప్రజాజ్యోతి:** విశ్వావసు నామ సంవత్సరం పాల్గొనమాసం నరసింహ ద్వాదశి సందర్భాన్ని పురస్కరించుకొని భద్రాద్రి సీతారాముల సన్నిధిలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించిన కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చంద్ర ఉమామహేశ్వరరావు సీతారాముల సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థాన ప్రధాన అర్చకులు వారిని సీతారాముల పట్టు వస్త్రాలతో సన్మానించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా దారపనేని, బైరెడ్డి, చంద్ర మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు, రైతన్నలు సుభిక్షంగా ఉండాలని, సకాలంలో వర్షాలు కురిసి ఈ రాష్ట్ర ప్రగతికి దోహదం చేయాలని, కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అభివృద్ధికి దోహదం పడుతున్నారని,మన ముఖ్యమంత్రివర్యులు మాన్యశ్రీ నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రగతి దేదీప్యమానంగా వెలుగుతుందని భవిష్యత్తులో యువతరానికి ఉద్యోగ అవకాశాలు మెండుగా వచ్చే అవకాశం ఉందని మన రాష్ట్రం కూడా ఇతర రాష్ట్రాలతో పోటీపడుతూ అభివృద్ధిలో పరుగులు పెడుతుందని, ఈ రాష్ట్ర ప్రగతి భారతదేశంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించే దిశగా పరుగులు పెడుతుందని వారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంధ్ర రాష్ట్ర ప్రగతి తెలుగుదేశం పార్టీ సారథ్యంలోనే అభివృద్ధికి నాంది పలుకుతుందని వారు పేర్కొన్నారు.

# ఎస్ కే పి డిగ్రీ కళాశాలలో ఘనంగా నేషనల్ సైన్స్ డే సివి రామన్ దినోత్సవం




**గుంతకల్లు ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి):** స్థానిక ఎస్.కె.పి ప్రభుత్వం డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో మరియు సైన్స్ విభాగం ఆధ్వర్యం లో నేషనల్ సైన్స్ డే సివి రామన్ దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ లక్ష్మయ్య సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ ఏ.లక్ష్మయ్య మాట్లాడుతూ భారతదేశంలోని ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 24 జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటారు, చంద్రశేఖర్ వెంకట రామన్ (సివి రామన్) ప్రముఖ భారతీయ భౌతిక శాస్త్రవేత్త ఈరోజే మహానుభా వుడు సివి రామన్ తన విశ్వ ప్రసిద్ధమైన రామన్ ఎఫెక్ట్ ను కనుగొన్నారు. కాంతి పరిరక్షణపై ఆయన చేసిన పరిశోధన (రామన్ ఎఫెక్ట్) 1930 లో భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి తెచ్చిపెట్టింది. ఈ ఘనత సాధించిన మొదటి ఆసియన్ ఆయనే అని ఆయన ఆవిష్క రణ గురించి విద్యార్థులకు ప్రిన్సిపల్ వివరించారు. ఇతర అధ్యాపకులు సివి రామన్ యొక్క ఆవిష్కరణలు ఇతర అభివృద్ధి గురించి సైన్స్ పాదా ల ప్రాముఖ్యతను గురించి వివరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిటైర్డ్ లెక్చరర్ ఓబులేసు వచ్చి సివి రామన్ గురించి అతని ఆవిష్కరణలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రవిశంకర్ శర్మ, ఫిజిక్స్ మేడం పావని, కెమిస్ట్రీ వాణిశ్రీ, మ్యాథ్స్ విభాగాధిపతి హుస్సేనయ్య మరియు ఇతర అన్ని విభాగ విభాగాల అధిప తులు మరియు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆపదలో అండగా.. స్నేహానికి నిలువెత్తు సాక్ష్యంగా రుద్రవరం పూర్వ విద్యార్థులు!




**రుద్రవరం ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి న్యూస్ :** రుద్రవరం కన్యకా పరమేశ్వరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2002-2007 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆపదలో ఉన్న తమ తోటి స్నేహితురాలికి ఆర్థిక సాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.

మాచినేనిపల్లెకు చెందిన తమ సహాధ్యాయి లక్ష్మి కుమారుడు ప్రమాదవశాత్తు కాలు విరిగి ఆపరేషన్ కోసం ఇబ్బంది పడుతున్నారని తెలుసుకున్న మిత్ర బృందం, వెంటనే స్పందించి తమ వంతుగా రూ. 20,500 నగదును అందజేశారు. రోజువారీ కూలీగా పనిచేసే లక్ష్మి భర్తకు అంత పెద్ద మొత్తంలో వైద్య ఖర్చులు భరించడం కష్టతరమైన తరుణంలో, ఈ పూర్వ విద్యార్థుల సమూహం అండగా నిలిచింది. ముఖ్యంగా గతంలో కేవలం అబ్బాయిలే ఇలాంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొనగా, ఈసారి ఇటీవల జరిగిన ఆత్మీయ సమ్మేళనం స్ఫూర్తితో అమ్మాయిలు కూడా పెద్ద ఎత్తున ముందుకు వచ్చి ఆర్థిక సాయం అందించడం విశేషం. గతంలో కూడా తమ బ్యాచ్‌కు చెందిన సుమారు 15 మంది మిత్రులకు వివిధ సందర్భాల్లో అండగా నిలిచిన ఈ విద్యార్థులు, ఆపదలో ఆదుకునేవాడే నిజమైన మిత్రుడని నిరూపిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ అసిస్టెంట్ వలి, పూర్వ విద్యార్థులు పద్మజ, చౌదయ్య, నాగేంద్ర, పాములేటి, మస్తాన్, హుసేని, కాశీం, నరసింహ, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీ శ్రీ లక్ష్మీనారాయణ స్వామి అన్నదానానికి తొమ్మిది మూటలు బియ్యం విరాళం అందించిన శ్రీ వెంకటేశ్వర స్వామి భజన బృందం కల్లమడి గ్రామం వారు

### భజన బృందాన్ని అభినందించిన ఆలయ వ్యవస్థాపకులు తలారి శకుంతలమ్మ,ఆలయ ధర్మకర్త తలారి రామ్ చరణ్ తేజ




**గుంతకల్లు ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి):** కసాపురం గ్రామంలోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి రాతి దేవస్థానం నందు శనివారం సందర్భంగా స్వామి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.కల్లమడి గ్రామం సింగనమల మండలం భజన బృందం అధ్యక్షులు ఓబి రెడ్డి , శశిధర్ నాయుడు కల్లమడి భజన బృందం వారుఅన్నదాన ఆశ్రమానికి 9మూ టలు బియ్యం విరాళంగా అందించారు. ఆలయ అర్చకులు చెన్నకేశవ స్వామి రాకేష్ స్వామి వారు భజన బృందం వారికి ప్రత్యేకంగా పూజ కార్యక్రమాలు నిర్వహిం చి అందరికీ తీర్థప్రసాదాలు అందించారు. ఆలయ ధర్మకర్త తేజ మాట్లాడుతూ ఆలయ వ్యవస్థాపకులు శ్రీ!శే !తలారి పరశు రాముడు తలారి శకుంతలమ్మ వారిపై స్వామి వారి సంకల్పంతో ఇంతటి మహా పుణ్యక్షేత్రం నిర్మింప చేయడం దేవస్థానం నిర్మాణం లోనే నిత్య అన్నదానం రోజు వందల సంఖ్యలో భక్తాదులకు ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే ప్రతి ఒక్క భక్తుని శ్రీ లక్ష్మీనారాయణ స్వరూపంగానే భావిస్తూ దాదన కార్తిక,ఉదయ్ కుమార్ దంపతులు శనివారం రోజున అన్నదాన కార్యక్రమం లో ఒకరోజు అన్నదాన కార్యక్ర మానికి విరాళం 1116/- అందించారు.వారి కుటుంబా నికి శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దివ్య ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ ఎంతో మంది అన్నదాన వితరణకు వచ్చి వారి పిల్లల పుట్టిన రోజులు మరియు పెళ్లిరోజులు వారి పేర్ల మీద అన్నదానం చేయించడం జరుగుతుంది. అందరూ పాల్గొని నిత్య అన్నప్రసాద్ వితరణ భాగస్వాములు కావాలని భక్తాదులకు కోరుచున్నాము. అనంతరం శ్రీ లక్ష్మీనారాయణ స్వామి అన్నదానానికి తొమ్మిది మూటలు బియ్యం విరాళం అందించిన శ్రీ వెంకటేశ్వర స్వామి భజన బృందం కల్లమడి గ్రామంవారికి ఆలయ వ్యవస్థాపకులు తలారి శకుంతలమ్మ,ఆలయ ధర్మకర్త తలారి రామ్ చరణ్ తేజ అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఆలయ స్విబ్బంది అన్నదాన సేవకులు తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతీ పూజ వీడ్కోలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణ




**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి న్యూస్ :** ఆళ్లగడ్డ టౌన్ లోని శ్రీ కీర్తన హైస్కూల్ లో కరస్పాండెంట్ రాజా మరియు ప్రిన్సిపాల్ శ్రీమతి సుకన్య ఆధ్వర్యంలో మార్చి లో జరగబోయే పదవ తరగతి పరీక్షల సందర్భంగా సరస్వతీ పూజ వీడ్కోలు సాంస్కృతిక కార్యక్రమాల సందర్భాన్ని పురస్కరించుకొని ముఖ్య అతిథులుగా డాక్టర్ కేశవరెడ్డి డాక్టర్ సుదర్శన్ రెడ్డి డాక్టర్ కృష్ణ మరియు స్కూల్స్ కరస్పాండెంట్స్ సి శ్రీనాథ్ రెడ్డి, ఎన్ శివకుమార్, జి సుబ్రమణ్యం మరియు అపస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ అధ్యక్షులు టి అమీర్ బాషా పాల్గొన్నారు విద్యార్థులు పూజ అనంతరం సాంస్కృతి కార్యక్రమాలు సందర్భంగా మహాభారతంలోని ద్రౌపది వస్త్రాహరణం పాటల రూపంలో విద్యార్థుల నృత్య పాటల అభినయం విశేషంగా ఆకట్టుకోవడం జరిగింది. అపుస్మా అధ్యక్షుడు అమీర్ భాష అభినందిస్తూ విద్యార్థులకు చదువులు క్రీడలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల అభినయం వారి సృజనాత్మక వికాసానికి స్ఫూర్తిదాయమన్నారు. విద్యార్థులు తల్లిదండ్రుల కలల సాకారం చేస్తూ జన్మభూమికి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని తెలుపుతూ విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం నిరంతరం శ్రమించే ఉపాధ్యాయులే సమాజంలో కీలకమన్నారు. ఈ సందర్భంగా కీర్తన స్కూల్ డైరెక్టర్ ప్రిన్సిపాల్ మేడం శ్రీమతి సుకన్య మాట్లాడుతూ విద్యార్థుల బంగారం భవిష్యత్తు కోసం నిరంతరం పాటుపడుతూ విద్యార్థులకు క్రమశిక్షణ దేశభక్తి విలువలతో కూడిన విద్యను అందించడమే కీర్తన స్కూల్ యాజమాన్యం లక్ష్యం అన్నారు విద్యార్థులకు సంస్కారవంతమైన విద్యను అందించినప్పుడు మంచి సమాజం ఏర్పడుతుంది అన్నారు.

# ఘనంగా టైలర్స్ డే.




**కోవెలకుంట్ల ప్రజా జ్యోతి పిబ్రవరి =28 (యస్. భాస్కర్ రిపోర్టర్ ) :**కోవెలకుంట్ల పట్టణంలో శనివారం కేకును కట్ చేసి టైలర్స్ డేను ఘనంగా జరుపు కున్నారు అనంతరం కోవెలకుంట్ల పట్టణంలోని గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డిని చాలువ పూలమాలలతో సన్మానించారు ఈ సందర్భంగా టైలర్స్ ల నాయకుడు ధిల్కు భాష మాట్లాడుతు డాక్టర్ చంద్రశేఖర రెడ్డి కోవెలకుంట్ల పట్టణ ప్రజలకు ఎనలేని చేవ చెస్తున్నారన్నారు అనంతరం హాస్పిటల్ లో ఉన్న రోగులకు బ్రెడ్లు పండ్లు పంపిని చేశారు ఈ కార్యక్రమంలో టైలర్స్ లు అందరు పాల్గోన్నారు

# చింతూరు ITDA ముందు దుగుట్ట గ్రామస్తులు నిరసన,

### దుగుట్ట గ్రామం లో మంజూరు అయిన PHC పనులు వెంటనే ప్రారంభించాలి, ITDA ప్రాజెక్టు అధికారికి సమస్యను వివరిస్తున్న్హా=జూయూత్ లీడర్ కరక రాజ్ కుమార్





**కూనవరం ఫిబ్రవరి 28( ప్రజా జ్యోతి ), :** పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం కూనవరం మండలం లోని దూగుట్ట గ్రామంలో పి హెచ్ సి సెంటర్ ను ఏర్పాటు చేయాలని ముందుగా దూగుట్ట గ్రామంలో స్థలాన్ని నిర్ణయించి మార్చారని మా దూగుట్ట గ్రామంలోనే పి హెచ్ సి సెంటర్ ను ఏర్పాటు చేయాలని ఈ రోజు చింతూరు ఐటీడీఏ ఎదుట ధర్నా నిర్వహించిన దూగుట్ట కూళ్ళపాడు గ్రామస్తులు YSRCP యూత్ లీడర్ కరక రాజ్ కుమార్ సమస్యను వివరిస్తూ గిరిజన గ్రామ ప్రజలు వైద్యం కోసం వెళ్ళాలి అంటే 15 కిలోమీటర్లు వెలవలసి వస్తుంది మా చుట్టూ పక్కల గ్రామాలకు ముఖ్యంగా వరదల సమయంలో గర్భిణీ స్త్రీ లకు చాలా ఇబ్బంది గా వుంది అన్ని దుగుట్ట లో మంజూరు అయినా ్రాఎజ నీ వెంటనే పనులు ప్రారంభించి పూర్తి చేసి గిరిజన గ్రామాలకు ప్రభుత్వం వైద్యం అందుబాటులో తేవాలి అన్ని ఐటిడిఏ పిఓ కి వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమం లో కూనవరం మండల వైస్సార్సీపీ ప్రెసిడెంట్ ఆల్లూరి కోటయ్య సొందె ప్రభాకర్ కణితి గంగరాజు సొందె సత్యనారాయణ మడకం రమేష్ కణితి బాలరాజు చంద్రమ్మ నర్సమ్మ గ్రామస్తులు పాల్గొన్నారు

# కోవెలకుంట్ల పట్టణాన్ని S R C సంస్థ దత్తత తీసుకొని అభివృద్ధి చేయాలి.

### సిపిఎం పార్టీ మరియు ప్రజా సంఘాల ఐక్యవేదిక డిమాండ్




**కోవెలకుంట్ల ప్రజా జ్యోతి పిబ్రవరి =28 (యస్.భాస్కర్ రిపోర్టర్ ) :** కోవెలకుంట్ల పట్టణంలోని కుందూ నది వెడల్పులో భాగంగా అలాగే రిజర్వాయర్ నిర్మాణం చేపట్టాలని కుందూ నది పరివాహక గ్రామాల ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. అయితే ప్రస్తుతం నేషనల్ హైవే కి సంబంధించిన ా = జ సంస్థ వారు కుందూ నది కి సంబంధించిన గ్రావెల్స్ అక్రమంగా తీసుకెళ్తూ ప్రభుత్వానికి కోట్ల రూపాయలు గండి కొడుతున్నారు. కుందునది పరివాహక గ్రామాలు వరద ముప్పు నుండి బయటపడడానికి కరకట్టలుగా ఉన్న గ్రావెల్స్ అక్రమంగా తీసుకెళ్లడం పూర్తి అన్యాయమని దీనిని వెంటనే రద్దు చేసుకోవాలని వారు అన్నారు. లేనిపక్షంలో సిపిఎం పార్టీ ,కోయిలకుంట్ల ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఎస్ ఆర్ సి సంస్థ క్యాంపు కార్యాలయం ముట్టడిస్తామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు సుధాకర్, పౌర హక్కుల సంఘం అధ్యక్షుడు కరీంబాష, రాయలసీమ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు బందెల ఓబులేసు,కాంగ్రెస్ పార్టీ బనగానపల్లె ఇన్చార్జి బాలు యాదవ్, ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు నవీన్ ,ఎం ఎస్ పి మండల అధ్యక్షుడు దండు రామసుబ్బయ్య ,పట్టణ అధ్యక్షుడు రమేష్, సిఐటియు నాయకులు కిరణ్ ,రమేష్, మురళి, రైతు సంఘం నాయకులు సుబ్బారెడ్డి, రాముడు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు నూతన పింఛన్లు మంజూరు చేయక పోవటం శోచనీయం

### మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



**కనిగిరి ఫిబ్రవరి 28 ప్రజాజ్యోతి :** అర్హతలు ఉన్న తమకు నూతన పెంక్షన్స్ మంజూరు చేయడం లేదని పెంక్షన్స్ మాకు జీవనాధారమని ప్రజలు వాపోతున్నారని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు.శనివారం కనిగిరి పట్టణంలోని కాశి రెడ్డి కాలనీలో ఎన్టీఆర్ భరోసా పెంక్షన్స్ పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ప్రతి నెలా ఒకటో తేదీ తెల్లవారుజామున సూర్యోదయానికి ముందే ఇంటివద్దే ఆత్మగౌరవంతో పింఛన్లు అవ్వాతాతలు, దివ్యాంగులను పెంక్షన్స్ పంపిణి చేయడం జరిగేది.ప్రస్తుతం అర్హత కలిగిన లబ్దిదారులకు నూతన పెన్షన్స్ మంజూరు చేయక పోవడంతో ఆవేదన వ్యక్త పర్చారన్నారు.పింఛన్ డబ్బులే తమకు జీవనాధారమని,నెలంతా వాటితోటే గడపాలని, మందులకూ అవే దిక్కని వృద్ధులు ఆక్రోశిస్తున్నారన్నారు.గత ప్రభుత్వంలో అవ్వాతాతలకు గుడ్ మార్నింగ్ చెప్పి మరీ ఇంటి వద్దే పెన్షన్లు పంపిణి చేయడం జరిగిందని ప్రస్తుతం వ్యవస్థను కక్షపూరితంగా పూర్తిగా నీరుగార్చిందన్నారు.సామాజిక పెన్షన్లకు వైకల్య శాతం పేరుతో దివ్యాంగ పింఛన్లను ప్రభుత్వం ఎగరగొట్టిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారన్నారు.దేశంలో ఏ పాలకుడూ ఇంత నిర్దయగా వ్యవహరించిన దాఖలాలు లేవని దివ్యాంగులు ఆర్తనాదాలు చేసినా కూటమి సర్కారు పట్టించుకోలేదనారు.ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన పెంక్షన్స్ మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఈరన్న స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్‌గా ఎం.డి.హాళ్లి సుధాకర్



### ఘనంగా ప్రమాణ స్వీకారోత్సవంహాజరైన ప్రముఖులు

**హోళగుంద, ఫిబ్రవరి 28, ప్రజా జ్యోతి న్యూస్ –** ఈరన్న స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్‌గా ఎం.డి.హాళ్లి సుధాకర్ ప్రమాణ స్వీకార కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది.ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ఏపీ కురవ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప మరియు టీడీపీ యువనాయకుడు రాజేంద్ర గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సుధాకర్ ను శాలువాతో సన్మానించి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.ఆలయ అభివృద్ధి తోపాటు ప్రజాసేవలో ఆయన విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. పట్టణ అధ్యక్షులు అయ్యప్ప, టీడీపీ నాయకులు మంగళి వెంకటేష్, కురవ మల్లి కార్జున, టీఎన్ఎస్ఎఫ్ నాయకుడు మల్లి,సిద్ధు, పాల్గొని సుధాకర్ కు అభినందనలు తెలిపారు.

# ఆరోగ్యకరమైన అలవాట్లకు నాంది ముస్తాబు

**కనిగిరి ఫిబ్రవరి 28 ప్రజాజ్యోతి :** స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం నో బ్యాగ్ డే పురస్కరించుకొని కనిగిరి పట్టణ అభివృద్ధి మరియు పరిశుభ్రతను లక్ష్యంగా పెట్టుకొని కనిగిరి పురపాలక సంఘం, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "ముస్తాబు" కార్యక్రమంపై కనిగిరి పట్టణం లోని సెయింట్ జోసఫ్ పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణాన్ని పరిశుభ్రంగా, అందంగా ఉంచేందుకు ప్రతి పౌరుడి బాధ్యత ఏమిటి, చెత్తను వేరు చేయడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, చెత్తను నిర్దిష్ట ప్రదేశాల్లో వేయడం వంటి అంశాలపై కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ వివరించారు. విద్యార్థులు సమాజంలో మార్పు తీసుకురాగల శక్తి అని, వారు ముందుండి ప్రజలకు సందేశం చేరవేయాలని



సూచించారు.ఈ సందర్భంగా శానిటరీ ఇన్స్పెక్టర్ షేక్ నాయబ్ రసూల్,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రతలో భాగంగా తల దువ్వుకోవడం, గోళ్లు కత్తిరించుకోవడం, శుభ్రమైన దుస్తులు ధరించడం వంటి అలవాట్లు ఎంతో అవసరమని వివరించారు.ప్రతి రోజు తల దువ్వుకోవడం ద్వారా పరిశుభ్రతతో పాటు వ్యక్తిత్వంలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు.గోళ్లు సమయానికి కత్తిరించుకోవడం ద్వారా సూక్ష్మక్రిముల వ్యాప్తిని నివారించవచ్చని చెప్పారు.అలాగే ప్రతిరోజూ శుభ్రమైన, ఉతికిన దుస్తులు ధరించడం ఆరోగ్యాన్ని కాపాడడమే కాకుండా క్రమశిక్షణను ప్రతిబింబిస్తుందని తెలియజేశారు.ఈ అలవాట్లు విద్యార్థుల ఆరోగ్యకరమైన జీవనశైలికి బలమైన పునాది వేస్తాయని, "ముస్తాబు" కార్యక్రమం ద్వారా ఇలాంటి మంచి అలవాట్లను ప్రతీ విద్యార్థి అలవరచుకోని ముస్తాబు స్టార్ లుగా ఉండాలని అవగాహన కలిగించారు.స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు.కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపాల్ సిస్టర్ పౌలిన్ ఉపాధ్యాయులు, స్వచ్ఛ భారత్ కోఆర్డినేటర్ భాషా తదితరులు పాల్గొన్నారు.

# ఒకరోజు ముందే పెన్షన్ల పండుగ

## లబ్ధిదారులు కళ్ళల్లో ఆనందం

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న టీడీపీ నాయకులు

**హోళగుంద, ఫిబ్రవరి 28, ప్రజా జ్యోతి న్యూస్ –** దేశంలో ఎక్కడా లేనివిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెన్షన్ల పండుగ ఒకరోజు ముందే వచ్చింది.మార్చి నెల 1 వ తేదీ ఆదివారం కావడంతో ఫిబ్రవరి 28 నే పెన్షన్లను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది.ఈ ముందస్తు పంపిణీతో వాడ వాడలా పెన్షన్ల పండుగ కనిపిస్తోంది.నెల తిరగకముందే చేతికి నగదు అందడంతో వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఈ పెన్షన్ల పంపిణీలో ఆలూరు టిడిపి ఇంచార్జ్ శ్రీమతి వైకుంఠం జ్యోతి ఆదేశాలతో హోళగుందలోని ఈ బి సి కాలనీలో – 39,40 బూత్,సినిమా రోడ్డు – 38



బూత్,చిన్న మసీద్ కాలనీ – 35 బూత్ లలో టీడీపీ మండల కన్వీనర్ తిప్పయ్య, కో కన్వీనర్ జాకీర్, సీనియర్ నాయకులు ఎర్రిస్వామి, పంపాపతి,మండల మైనార్టీ అధ్యక్షుడు మోయిన్,అంజి, బుడగ జంగాల రామాంజిని,వైకుంఠం యువసేన గిరి,కో క్లస్టర్ ఇంచార్జ్ రారావి సిద్దు,వెంకటేష్, బసవ ,బూత్ కన్వీనర్లు వలి బాషా, శాలి అమాన్, బషీర్,తాహెర్ తదితరులు సచివాలయ సిబ్బందితో కలిసి శనివారం తెల్లవారుజాము నుంచే లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్ సొమ్మును అందజేశారు.ఆదివారం సెలవు ఉన్నా,తమ ఇబ్బందులు గుర్తించి ముందే పెన్షన్ అందించడం చాలా సంతోషంగా ఉందని లబ్ధిదారులు పేర్కొంటున్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్,ఆలూరు టిడిపి ఇంచార్జ్ శ్రీమతి వైకుంఠం జ్యోతి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠం శివప్రసాద్,కూటమి ప్రభుత్వానికి లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు.

# గుమ్మడి నాగమణికి 'మహిళా కీర్తిరత్న' జాతీయ పురస్కారం

## ఎటపాక సామాజిక కార్యకర్తకు జాతీయ స్థాయి గుర్తింపు



**ఎటపాక, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా ఎటపాక మండలానికి చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త గుమ్మడి నాగమణి జాతీయ స్థాయి గుర్తింపు పొందారు. సమాజ సేవా రంగంలో ఆమె అందిస్తున్న విశేష సేవలకు గుర్తింపుగా 'మహిళా కీర్తిరత్న' (ఉమెన్ ఎక్సలెన్స్ అవార్డ్--2026) పురస్కారానికి ఎంపికయ్యారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీశ్రీ కళావేదిక మరియు సవ్యసాచి గ్రూప్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా ఈ అవార్డును ప్రదానం చేయనున్నాయి. ఈ నెల మార్చి 3వ తేదీ మంగళవారం నాడు విజయవాడలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభలో నాగమణి ఈ ప్రతిష్టాత్మక పురస్కారాన్ని అందుకోనున్నారు. ఈ మేరకు శ్రీశ్రీ కళావేదిక జాతీయ అధ్యక్షురాలు జి. ఈశ్వరీ భూషణం అధికారిక ఆహ్వాన పత్రాన్ని నాగమణికి పంపారు. ప్రస్తుతం నాగమణి 'చంద్రోదయ' స్వచ్ఛంద సంస్థలో ట్రెజరర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఆమె చేపడుతున్న సేవా కార్యక్రమాలు ప్రశంసనీయంగా నిలుస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఆరోగ్య అంశాలపై విస్తృత అవగాహన కల్పిస్తున్నారు. బడి మానేసిన (డ్రాపౌట్) పిల్లలను గుర్తించి, తిరిగి విద్యా ప్రవాహంలోకి తీసుకురావడానికి కృషి చేస్తున్నారు. బాలికల విద్యాభివృద్ధి, మహిళా సాధికారత కోసం నిరంతరం శ్రమిస్తున్నారు. జాతీయ స్థాయి అవార్డుకు ఎంపిక కావడం పట్ల నాగమణి హర్షం వ్యక్తం చేశారు. ఈ పురస్కారం తనపై బాధ్యతను మరింత పెంచిందని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతానని పేర్కొన్నారు. తనను ఈ అవార్డుకు ఎంపిక చేసిన ఈశ్వరీ భూషణంకి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఎటపాక ప్రాంతానికి చెందిన ఒక మహిళకు జాతీయ స్థాయి గుర్తింపు రావడం పట్ల స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# 22వార్డు నందు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ చేసిన కూటమి నాయకులు



**గుంతకల్లు ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి):** ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరులు గుమ్మనూరు నారాయణస్వామి ఆదేశాల మేరకు పట్టణంలో 22వ వార్డులో వార్డు ఇంచార్జ్ మాజీ కౌన్సిలర్, టిడిపి గుంతకల్లు పట్టణ ఉపాధ్యక్షురాలు గుత్తి యాస్మిన్, మాజీ పట్టణ ప్రధాన కార్యదర్శి గుంజింది మమ్మద్ ఖాజా ,కె.వలి భాషా, వి.రహంతుల్లా, గుజిరి సేపుల్ల, కొలిమి రామాంజనేయులు, గుజిరి సురేష్, మజహర్ ఆధ్వర్యంలో పట్టణంలో 22 వార్డులో ఉదయం 6 గంటల నుండే సచివాలయం సిబ్బంది అధికారులుతో పెన్షన్ పంపిణీ చేయడం జరిగినది.

# రాహుగ్రస్త చంద్రగ్రహణ ప్రభావం

## 3న యాగంటి, నందవరం ఆలయాల మూసివేత





**బనగానపల్లె ప్రజా జ్యోతి. పిబ్రవరి =28 (యస్.భాస్కర్ రిపోర్టర్) :** బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవ క్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానం, ప్రముఖ శక్తి క్షేత్రమైన నందవరం శ్రీ చౌడేశ్వరి మాత దేవస్థానం ఆలయాలను మార్చి 3వ తేదీన రాహు గ్రస్త చంద్రగ్రహణం ప్రభావం కారణంగా మూసివేయనున్నట్లు ఆయా దేవస్థానం ఆలయ సహాయ కమిషనర్లు డి పాండురంగారెడ్డి, శ్రీనివాసరెడ్డి , చైర్మెన్లు బండి మౌళీశ్వర రెడ్డి, పివి నాగార్జునరెడ్డిలు తెలిపారు. యాగంటి ఆలయం మంగళవారం ఉదయం 6.30 నిమిషాలకు శ్రీ స్వామివారికి ప్రాతః కాల పూజలు నిర్వహించి దేవాలయము మూసివేయనున్నారు.అలాగే నందవరం శ్రీ చౌడేశ్వరి దేవస్తానం ఆలయాన్ని మంగళవారం ఉదయం 8 గంటలకు మూసి వేయనున్నారు. తిరిగి ఆయా ఆలయాలను 4 వ తేదిన ఉదయం 4 గంటల నుంచి ఆలయ శుద్ధి పుణ్యహావచన, నిత్య పూజ అనంతరం ఉదయం 6 గంటలకి మహా మంగళ హారతి అనంతరం యథావిధిగా భక్తులకి దర్శనం పునరుద్ధరించబడుతుందని ఆయా ఆలయ అధికారులు తెలిపారు.

# లక్ష్మీపురం గ్రామంలో త్రాగునీరు రోడ్లు అంగన్వాడి భవనాలు ఏర్పాటుకు భరోసా ఇచ్చిన జమాల్ ఖాన్.



**చింతూరు ఫిబ్రవరి 28.ప్రజాజ్యోతి :** చింతూరు మండలం పంచాయతీ పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల సభలో ప్రజలు తమ గ్రామంలో నెలకొన్న త్రాగునీరు, లింకు రోడ్లు, వీధిలైట్లు తదితర మౌలిక సదుపాయాలపై సమస్యలు సభ దృష్టికి తీసుకురావడం జరిగింది.ఈ సభలో కొత్త గుంపుకు బోర్, రహదారి, రచ్చబండ, అంగనవాడి భవన నిర్మాణం, త్రాగునీటికై మంచినీటి బోరు, వరదల సమయంలో ముంపుకు గురవుతున్న రహదారిని ఎత్తు పెంచి నిర్మించడానికి, వీధిలైట్లు, ఏర్పాటు గురించి, పోడు భూములకు పట్టాలు, నూతన పింఛన్లు మంజూరు కై సమస్యలను సభ దృష్టికి ప్రజలు తీసుకు వచ్చారు.ప్రజా సమస్యలు మంచినీటి బోర్లు, రోడ్డు మరమ్మత్తులు తాను స్వయంగా ఏర్పాటు చేస్తానని టిడిపి మండల అధ్యక్షుడు జమాల్ ఖాన్ భరోసా ఇవ్వడం జరిగింది.. అంగన్వాడి నూతన భవనానికి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి త్వరితగతిన ఏర్పాటు అయ్యేలా చూస్తామన్నారు. నూతన పింఛన్దారులను అర్హతలను బట్టి మంజూరు చేస్తామన్నారు. అనంతరం పింఛన్దారులకు ఒకరోజు ముందుగానే జమాల్ ఖాన్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మల్లెల్లి వెంకటేశ్వరరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యుడు పసుపులేటి సాల్మన్ రాజు, నాయకులు సీలం తమ్మయ్య, గ్రామ పెద్దలు బట్ట మంగయ్య, శంకర్, పూజారి, పూరి ముత్తయ్య పూరి సుబ్బయ్య, పాల్గొన్నారు.

## ఈరోజు దేశవ్యాప్తంగా HPV (హ్యూమన్ పాపిలోమా వైరస్) వాక్సిన్ ప్రోగ్రాం ప్రధాని చేతుల మీదుగా మరియు రాష్ట్రాలలో ముఖ్యమంత్రుల మరియు సంబంధిత అధికారుల చేతుల మీదుగా ప్రారంభం చేశారు.



**బనగానపల్లె ప్రజా జ్యోతి. పిబ్రవరి =28 (యస్ .భాస్కర్ రిపోర్టర్ ) :** గతంలో ఈ హెచ్పీవీ వ్యాక్సిన్ ట్రైల్స్ ఆంధ్రప్రదేశ్ మరియు గుజరాత్ రాష్ట్రాల్లోజరగడం వ్యాక్సిన్ ట్రైల్స్ మొదట గిరిజన బాలికల పైన ఉపయోగించారు ఆ కారణంగా కొందరికి అనారోగ్యం మరియు కొందరు మరణించారు అనేటి వార్తలు కూడా చూసాం.నేడు ఎన్నో అడ్డంకులను దాటుకొని అధికారికంగా ఈ వ్యాక్సిన్ దేశంలో ప్రవేశపెట్టడం అంటే కచ్చితంగా ప్రభుత్వం అనేక టెస్టుల అనంతరమే ఈ కార్యక్రమం తీసుకున్నట్లు భావించాలి,మనల్లో ఏమైనా అపోహలు ఉంటే హెల్త్ డిపార్ట్మెంట్ అధికారుల నుంచి పూర్తి సమాచారం పొందగలరు.

**మన దేశంలో దాదాపు 125000 మంది ఏడాదికి**

క్యాన్సర్ బారిన పడుతున్నారు మరియు 75000 మంది మరణిస్తున్నారు అనేటువంటిది గణాంకాలు చెబుతున్నాయి కాబట్టి కచ్చితంగా ఇలాంటి వాటికి నివారణను కనిపెట్టాల్సినటువంటి అవసరం ఉంది ఆ క్రమంలోనే ఈరోజు ఈ హెచ్ పి వి వ్యాక్సిన్ ప్రోగ్రాం కేంద్ర ప్రభుత్వం తీసుకుంది. ముఖ్యంగా 14 ఏళ్ళు నిండిన మరియు 15 ఏళ్ల వయస్సు దాటని బాలికలకు ఈ టీకా తల్లిదండ్రులు అనుమతితో ఇస్తారు మహిళల ఆరోగ్యముదృష్ట్యా ఈ హెచ్ పి వి (పూాం ) వాక్సిన్ కార్యక్రమం కనుక మన పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఈ టీకా యొక్క ప్రోగ్రాం ముందుకు తీసుకుపోవాలి అనే సూచన .

**గమనిక:** ఈ కార్యక్రమం ఈరోజు నుంచి దాదాపు అన్ని ఆరోగ్య కేంద్రాల్లో నిర్వహిస్తారు కనుక మీకు దగ్గరలో ఉన్నటువంటి,ాంజ లేదా జంజ లేదా ప్రభుత్వ ఆసుపత్రిలో లేదా మీ గ్రామాల్లోని ఆశా హెల్త్ వర్కర్స్ ను సంప్రదించగలరు.

# ఇంటింటికీ భరోసా... హెచ్. రాము చేతుల మీదుగా పింఛన్ల అందజేత

## పారదర్శకతతో లబ్ధిదారుల ముంగిటకే సంక్షేమం



**కూనవరం, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరాలనే లక్ష్యంతో కూనవరం క్లస్టర్–16లో పింఛన్ల పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. బూత్ నంబర్ 324 ఇంచార్జ్ హెచ్. రాము ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందజేశారు. ఉదయం నుంచే సచివాలయ సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ గ్రామంలోని వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు పింఛన్ సొమ్మును నేరుగా వారి ముంగిటకే అందించారు. బయోమెట్రిక్ విధానాన్ని సజావుగా పూర్తి చేస్తూ పారదర్శకంగా పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా హెచ్. రాము మాట్లాడుతూ, ప్రభుత్వం రూపాయి అవినీతి లేకుండా సంక్షేమ పథకాలను అమలు చేయాలనే సంకల్పంతో పనిచేస్తోందన్నారు. ప్రజల ముంగిటకే పాలనను తీసుకురావడంలో బూత్ ఇంచార్జీల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఎండను లెక్కచేయకుండా క్లస్టర్ వ్యాప్తంగా తిరిగి సేవలు అందించడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. సేవా భావంతో పనిచేస్తున్న హెచ్. రామును గ్రామస్తులు అభినందించారు.

# సమాజంలో మార్పు తీసుకురావడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం...

. పద్మశ్రీ శాంతా సిన్హా

## యం.వి.ఫౌండేషన్ పూర్వ విద్యార్థుల, కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం



**హోళగుంద, ఫిబ్రవరి 28, ప్రజా జ్యోతి న్యూస్ –** సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని పద్మశ్రీ శాంతా సిన్హా పేర్కొన్నారు. కర్నూలు జిల్లా పరిధిలోని యం.వి. ఫౌండేషన్ పూర్వ విద్యార్థులు మరియు కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ ఆత్మీయ సమావేశానికి సుమారు 300 మంది ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.ముఖ్య అతిథిగా పద్మశ్రీ, రామన్ మెగసేసే అవార్డు గ్రహీత, జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ మాజీ చైర్పర్సన్ శ్రీమతి శాంత సిన్హా హాజరయ్యారు.ఈ సందర్భంగా శాంత సిన్హా బాలల హక్కులు, సమాన విద్యావకాశాలు మరియు బాల కార్మిక నిర్మూలన వంటి అంశాలపై స్ఫూర్తిదాయక సందేశం అందించారు. సమావేశంలో వారు మాట్లాడుతూ విద్య ప్రతి బాలుడి మౌలిక హక్కు అని, ప్రతి విద్యార్థి తన లక్ష్యాలను సాధించేందుకు విద్యా వ్యవస్థ మరింత బలోపేతం కావాలని ఆమె ఆకాంక్షించారు.అదేవిధంగా, యం.వి. ఫౌండేషన్ ద్వారా విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకున్న పూర్వ విద్యార్థులు శాంత సిన్హా, వెంకట్ రెడ్డి, భాస్కర్ లను ఘనంగా సన్మానించారు. గతంలో యం.వి. ఫౌండేషన్‌లో సేవలందించి ప్రస్తుతం ప్రజాప్రతినిధిగా కొనసాగుతున్న కెంచప్పను ప్రత్యేకంగా సన్మానించారు.ఈ ఆత్మీయ సమ్మేళనం పూర్వ విద్యార్థుల మధ్య అనుబంధాన్ని మరింత బలపరచడంతో పాటు యం.వి. ఫౌండేషన్ ద్వారా సాధించిన విజయాలను గుర్తు చేసే వేదికగా నిలిచిందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో యం.వి. ఫౌండేషన్ జాతీయ కోఆర్డినేటర్ వెంకట్ రెడ్డి, రాష్ట్ర కోఆర్డినేటర్ భాస్కర్, హరిహర రెడ్డి, లక్ష్మీనారాయణ,మాధవ కృష్ణ,రంగనాథ్,మండల కోఆర్డినేటర్లు సేవ నాయక్, భారతి, మల్లేశ్వరి, సేకన్న, విజయ్, ముల్లసాబ్, పూర్వ ఉపాధ్యాయులు,కార్యకర్తలు,విద్యార్థులు పాల్గొన్నారు.

# బీరం శ్రీధర్ రెడ్డి విద్యాసంస్థల్లో వైభవంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం






**కడప ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి :** జ్ఞానమే శక్తి శాస్త్రమే అభివృద్ధికి మూలాధారం ఖాజీపేట మండలంలోని బీరం శ్రీధర్ రెడ్డి విద్యాసంస్థల్లో జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భారత ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త సర్ సి.వి. రామన్ కనుగొన్న రామన్ ప్రభావం స్మారకార్థం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న నిర్వహించే జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని ఈ సందర్భంగా విద్యాసంస్థల విద్యార్థులు ఉత్సాహంగా జరుపుకున్నారు.ఈ వేడుకలలో భాగంగా విద్యార్థులు తరగతుల వారీగా సైన్స్‌కు సంబంధించిన వివిధ ప్రాజెక్టులను సిద్ధం చేసి ప్రదర్శించారు. విద్యార్థుల సృజనాత్మకత, శాస్త్రీయ ఆలోచనలనుప్రతిబింబించేలా ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో బీరం విద్యాసంస్థల అధినేత కడప జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు బీరం సుబ్బారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జ్ఞానమే శక్తి -- శాస్త్రమే అభివృద్ధికి మూలాధారం" అని పేర్కొన్నారు. జ్ఞానం, అవగాహన ద్వారా వ్యక్తులు సమాజం శాస్త్రసాంకేతిక రంగంలో సాధికారత సాధించగలరని తెలిపారు. సైన్స్ మానవాళికి ఒక అమూల్యమైన బహుమతి అని, దానిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భవిష్యత్తును అంచనా వేసి మెరుగైన ప్రపంచాన్ని నిర్మించడంలో శాస్త్ర విజ్ఞానం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. మానవ జీవితానికి మరియు శాస్త్రానికి అవినాభావ సంబంధం ఉందని ఆయన స్పష్టం చేశారు.అలాగే సైన్స్ ప్రాజెక్టుల పోటీల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు బహుమతులను కరస్పాండెంట్ సుబ్బారెడ్డి సార్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో బీరం విద్యాసంస్థల డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్, పాఠశాల ప్రిన్సిపల్ శ్వేత, కళాశాల ప్రిన్సిపల్ హేమ్ చందర్, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం



**హొళగుంద, ఫిబ్రవరి 28, ప్రజా జ్యోతి న్యూస్ –** హొళగుంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి కర్నూలు జిల్లా డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఉర్దూ స్కూల్ ఆదాం భాష, మండల విద్య శాఖ అధికారి-2 , ప్రధానోపాధ్యాయులు కబీర్ సాబ్, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు యూనిస్ భాషా , ఎస్ఎంసి చైర్మన్ ద్వారాకానాథ్, సైన్స్ ఉపాధ్యాయులు కిరణ్ బాబు, యాదవ్,రాధిక , గాయత్రి , చాముండి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు.ఉదయం ప్రార్థన అనంతరం విద్యార్థులకు విజ్ఞాన దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను ఉపాధ్యా యులు వివరించారు.విజ్ఞానం మన దైనందిన జీవితంలో ఎంత ముఖ్యమో, శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండటం ద్వారా సమాజ అభివృద్ధికి ఎలా తోడ్పడగలమో విద్యార్థులకు వివరించారు. భారత ప్రముఖ శాస్త్రవేత్త సివి రామన్ సేవలను స్మరించుకుంటూ,ఆయన చేసిన పరిశోధనలు దేశానికి గర్వకారణమని తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులు సైన్స్ ప్రదర్శనలు, మోడల్ ఎగ్జిబిషన్,శాస్త్రీయ ప్రయోగాలు మరియు ప్రసంగ పోటీలలో పాల్గొన్నారు. చిన్న చిన్న ఆవిష్కరణలతో విద్యార్థులు తమ ప్రతిభను చూపించారు.ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రశంసించి, భవిష్యత్తులో విజ్ఞాన రంగంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ప్రోత్సహించారు.

# పాత పట్టిసీమలో ఘనంగా 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ



**( ?పోలవరం ప్రతినిధి/ప్రజాజ్యోతి ) :** మండల పరిధిలోని పాత పట్టిసీమ గ్రామంలో శనివారం 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ కార్యక్రమం పండుగలా సాగింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, లబ్ధిదారులకు వెసులుబాటు కల్పిస్తూ ఒకరోజు ముందుగానే పింఛన్లను పంపిణీ చేశారు.

**ఇంటింటికీ వెళ్లి పింఛన్ల అందజేత**

....సచివాలయ సిబ్బందితో కలిసి కూటమి నాయకులు గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లారు. వృద్ధులు , మహిళలు , మరియు వికలాంగులకు గౌరవప్రదంగా పింఛన్ నగదును అందజేశారు. ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని, లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా నేరుగా ఇంటి వద్దకే వచ్చి సేవలు అందిస్తున్నామని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు.

**పాల్గొన్న ముఖ్య నాయకులు**

ఈ కార్యక్రమంలో కూటమికి చెందిన పలువురు కీలక నాయకులు పాల్గొన్నారు:
కరిబండి రాజు జనసేన గ్రామ కమిటీ అధ్యక్షులు
కాకి అయ్యప్ప మండల ప్రధాన కార్యదర్శి
మాదేపల్లి కృష్ణ టీడీపీ సీనియర్ నాయకులు
లోవిశెట్టి వీరబాబు, కొమరాజు నాగేశ్వరరావు (జనసేన సీనియర్ నాయకులు
తెలంగం శెట్టి వీర ప్రసాద్, పండింటి ర్యాంకి, లోవిశెట్టి రాము
వీరితో పాటు సచివాలయ సిబ్బంది ఈ పంపిణీ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని, లబ్ధిదారుల వివరాలను నమోదు చేశారు. తమ దరికి వచ్చి పింఛన్ అందించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# పేదల కళ్ళల్లో ఆనందం నింపుతున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్లు

**ప్రతినెలా కోట్లాది రూపాయలతో పింఛన్ల పంపిణీ**

**రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**

**వేల్పులగుంటలో పింఛన్లు పంపిణీ చేసిన మంత్రి ఆనం**

**లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా వేల్పులగుంట భూములకు సోమశిల జలాలు అందిస్తామని హామీ**

**సూపర్ సిక్స్...పి4తో పేద కుటుంబాలకు అండగా నిలిచామన్న మంత్రి ఆనం**





**ఏఎస్ పేట ఫిబ్రవరి 28, ప్రజా జ్యోతి :** ప్రతినెలా క్రమం తప్పకుండా కోట్లాది రూపాయలతో పంపిణీ చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పేదల కళ్ళల్లో ఆనందాన్ని నింపుతు న్నా యని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారా యణరె ఒడ్డి అన్నారు. శనివారం అనుమసముద్రంపేట మండలం వేల్పులగుంట గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను మంత్రి ఆనం రామనారాయణరెడ్డి లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పంపిణీ చేశారు. ఒకటో తేదీ ఆదివారం కావడంతో రాష్ట్రవ్యాప్తంగా ఒకరోజు ముందుగానే పింఛన్ల పంపిణీ ప్రారంభించినట్లు తెలిపారు.రాష్ట్రంలో 62.76 లక్షల మంది లబ్ధిదారులకు ప్రతి నెల రూ. 2,725 కోట్లను ఇంటి వద్దకే అందిస్తున్నామని, నెల్లూరు జిల్లాలో 2,89,674 మందికి సుమారు రూ. 127 కోట్ల పింఛన్లు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. గ్రామంలో రూ. 11 లక్షల వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్లను ప్రారంభించడంతో పాటు రూ. 2 లక్షలతో కొత్త రోడ్లకు శంకుస్థాపన చేశారు. రూ. 31.60 లక్షల జేజేఎం నిధులతో రక్షిత మంచినీటి పథకానికి శంకుస్థాపన చేశారు. మండలంలోని చివరి గ్రామమైన వేల్పులగుంటకు సోమశిల ఉత్తర కాలవ ద్వారా లిఫ్ట్ ఇరిగేషన్ పథకం అమలు చేసి వెయ్యి ఎకరాలకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.

**రాష్ట్ర వ్యాప్తంగా ఐదువేలకు పైగా ఆలయాలను నిర్మిస్తున్నాం : మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**

వేల్పులగుంట ఎస్సీ కాలనీలో శ్రీ వాణి నిధులతో నిర్మించనున్న శ్రీ వినాయకస్వామి దేవస్థానానికి భూమిపూజ నిర్వహించారు. రూ. 20 లక్షలతో ఆలయ నిర్మాణం, రూ. 9 లక్షలతో ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వాణి ట్రస్ట్ నిధులతో 5 వేలకుపైగా ఆలయాలు నిర్మిస్తున్నామని తెలిపారు. ధూప దీప నైవేద్యం పథకం ద్వారా ప్రతి ఆలయ అర్చకుడికి నెలకు రూ. 10,000 చెల్లిస్తున్నామని, రూ. 1,000 కోట్లతో ఆలయాల నిర్మాణాలు చేపడుతున్నామని వెల్లడించారు.

**సూపర్ సిక్స్ అమలు -- పి4 కార్యక్రమం విజయవంతం**

ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తున్నామని, అభివృద్ధి--సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన అజెండా అని మంత్రి పేర్కొన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై రూపొందించిన "ఆత్మకూరు మ్యాగజైన్"ను ఆవిష్కరించారు.పి4 కార్యక్రమం ద్వారా బండారుపల్లి గ్రామానికి చెందిన బాలు కుటుంబాన్ని తన కుమార్తె లీలా కైవల్యా రెడ్డి దత్తత తీసుకుని అండగా నిలిచిన విషయాన్ని మంత్రి వివరించారు. కృత్రిమ కాలు ఏర్పాటు చేయించి ఆ బాలుడి భవిష్యత్తుకు బాటలు వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా అనేకమంది గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగుపడినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పీడీ నాగరాజా కుమారి, ఆర్డీవో పావని, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ముందస్తుగా 'భరోసా'.. లబ్ధిదారుల్లో హర్షాతిరేకాలు

**తోటపల్లిలో ముందస్తుగా పెన్షన్లు అందజేసిన**

**తెదేపా గ్రామ అధ్యక్షుడు దుద్దుకూరి సతీష్**



**ఎటపాక, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):** కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత పేదల సంక్షేమమే ధ్యేయ ంగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాను సారం 'ఎన్టీఆర్ భరోసా' పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ఎటపాక మండలంలో అత్యంత ఉత్సాహంగా సాగు తోంది. శనివారం మండల పరిధిలోని తోటపల్లి గ్రామ ంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మార్చి ఒకటవ తేదీ ఆదివారం సెలవు దినం కావడంతో, లబ్ధి దారులకు ఎటువంటి ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో ఒక రోజు ముందస్తుగానే శనివారం ఉదయాన్నే అధికారులు, నాయకులు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్ నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దుద్దుకూరి సతీష్ పాల్గొని స్వయంగా వృద్ధులకు, వితంతువులకు మరియు దివ్యాంగులకు పెన్షన్ నగదును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దుద్దుకూరి సతీష్ మాట్లాడుతూ... "ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ మొత్తాన్ని పెంచి, ప్రతి నెలా ఒకటో తేదీనే లబ్ధిదారుల చేతికి అందేలా చర్యలు తీసుకోవడం హర్షణీయమన్నారు. పేదల ముఖాల్లో చిరునవ్వు చూడటమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు." ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు, సచివాలయ సిబ్బంది మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తమ ముంగిటకే వచ్చి గౌరవప్రదంగా పెన్షన్లు అందజేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# బద్వేల్ లో పోలీసుల కార్డన్ సెర్చ్

**చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు.**

**- మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్**



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 28 ( ప్రజా జ్యోతి) :** కడప జిల్లా జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు " ఆపరేషన్ వజ్ర పహార్ " కార్యక్రమంలో భాగంగా మైదు కూరు డిఎస్పీ జి. రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్య ంలో సబ్ డివిజన్ సిబ్బంది తో కలసి శనివా రం తెల్లవారు జామున శివానగర్, సుందర య్య కాలనీలలో మెగా కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.ఈ సందర్భంగా డీఎస్పీ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రజల భద్రత, రక్షణను ప్రధాన లక్ష్యంగా తీసుకొని, నేరాలు మరియు అక్రమ రవాణాను అరికట్టేందుకు కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నమన్నారు ఎ.అనుమా నాస్పద వ్యక్తులపై తనిఖీలు, వాహనాల పరిశీలన, నేరస్థుల కదలికలపై పర్యవేక్షణ చేపట్టబడతాయన్నారు.ప్రజలు తమ పరిసరాల్లో అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులు లేదా వాహనాలను గమనిస్తే, వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా రహస్యంగా ఉంచబడతాయని భరోసా ఇచ్చారు. అదేవిధంగా, ఏవైనా సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే పోలీసుల సహాయాన్ని పొందవచ్చని సూచించారు.ఈ తనిఖీల సందర్భంగా సుమారు రూ.20 వేలు విలువైన పటాకులను అక్రమంగా నిల్వ ఉంచినట్లు గుర్తించి వాటిని స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా, సరైన పత్రాలు లేని 13 మోటార్ సైకిళ్లను కూడా స్వాధీనం చేసుకున్నా మన్నారు.ఈ కార్యక్రమం లో బద్వేలు అర్బన్ సీఐ రామకృష్ణ, రూరల్ సి.ఐ కృష్ణయ్య ,ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విజ్ఞప్తి!..ఇందుమూలంగా విద్యుత్ వినియోగదారులకు!..తెలిజేయునది ఏమనగా!..



**వి.ఆర్.పురం,ఫిబ్రవరి28(ప్రజాజ్యోతి)** కూనవరం,వరరామచ ంద్రాపురం,మండలాల విద్యుత్ వినియోగదారులకు విజ్ఞప్తి రేపుఉదయం భీమవరంలో ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ లో 33 కె.వి/11 కె.వి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను అలాగే కొత్త బ్రేకర్స్ అమర్చడం జరుగుతుందని,రేపు ఉదయం అనగా ఆదివారం 01 -04 -2026 ఉదయం 8 గంటల నుండి సాయంత్రం ఐదుగంటలవరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని సంబంధిత విద్యుత్ శాఖ అధికారి,ఏ.జె.ఈ,పత్రికా ప్రకటన ద్వారా!తెలియజేశారు.విద్యుత్ వినియోగదారులు ప్రతిఒక్కరూ సహకరించవలసిందిగా కోరారు.

# భక్తులతో పరవశించిన శ్రీ సర్వ లక్ష్మీ నరసింహ స్వామి గుడి

**భక్తులకు అన్నప్రసాదాలు ఏర్పాటు**

**చేసిన ఆలయ ఈవో సాయి జయచంద్ర రెడ్డి, నాగేంద్ర**



**శిరివెళ్ళ ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి న్యూస్ :** సిరివెళ్ల మండలంలోని మహాదేవపురం పొలిమేరలో గల గిద్దలూరు రహదారిలో వెలిసినటువంటి శ్రీ సర్వ లక్ష్మీ నరసింహ స్వామి గుడికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నట్లు ఆలయ ఈవో సాయి జయచంద్రారెడ్డి,టిడిపి నాయకుడు నాగేంద్ర తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ సర్వ లక్ష్మీ నరసింహ స్వామి గుడికి శనివారం భక్తులు పలు జిల్లాల నుంచి పోటెత్తారు భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా చేసి దర్శనానికి వచ్చిన భక్తులకు రాజేశ్వరి గ్రూపు సభ్యులు స్వామివారి సేవకు పాల్గొని అన్న ప్రసాదాలను ఏర్పాటు చేసినట్లు ఆలయ ఈవో సాయి జయచంద్ర రెడ్డి టిడిపి నేత నాగేంద్ర ఆలయ ప్రధాన అర్చకుడు పవన్ కుమార్ శర్మ, రంగనాయకులు, కృష్ణ అదేవిధంగా ఆలయ సిబ్బంది చిన్న,మధు,పాములేటి,తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న కార్యకర్తను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే వెంకటరామరెడ్డి



**గుంతకల్లు ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి):** మండలంలోని నెలగొండ గ్రామంలో వై కా పా కార్యకర్త పలకల వన్నూరప్ప అనారోగ్యంతో బాధపడుతున్న విష యం తెలుసుకున్న గుంతకల్లు నియో జకవర్గం మాజీ శాసనసభ్యులు మరి యు సమన్వయకర్త వై.వెంకటరామిరెడ్డి వన్నూరప్ప ఇంటికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుంటూ పరామర్శించారు.ఆయనవెంట సీనియర్ నాయకులు కాకర్ల నాగేశ్వరరావు, కసాపురం మాజీ సర్పంచ్ తిక్కస్వామి, నెలగొండ మాజీ ఎంపీటిసి పాటిల్ జయరామిరెడ్డి, నెలగొండ గ్రామ వైయస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

# మారేడుమిల్లి మండల గురుకుల పాఠశాల విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ సైన్స్ డే సైన్స్ సమగ్ర మహోత్సవం 2౦26లో అవార్డు సాధించారు.




**ఫిబ్రవరి: 28 ప్రజా జ్యోతి రిపోర్టర్: బి లోకేష్ :** ఆంధ్ర ప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల (పి టి జి బాలురు) మారేడుమిల్లి లో చదువుతున్న చెదల సంతోష్ రెడ్డి, కూడ కార్తీక్ మరియు సుండం విజయ్ అను 9 వ తరగతికి చెందిన విద్యార్థులు ఫిబ్రవరి 23వ తేదీన ఒకే సమయంలో వివిధ వేదికల వద్ద విద్యార్థులు గరిష్ట సంఖ్యలో సైన్స్ ప్రయోగాలు చేయడం తద్వారా ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్ మరియు ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు సంపాదించడమే ధ్యేయంగా సైన్స్ సిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ నిర్వహించిన సైన్స్ సమగ్ర మహోత్సవం 2ఖ26 సైన్స్ ప్రాజెక్ట్స్ కార్యక్రమంలో భాగంగా మా విద్యార్థులు తయారుచేసిన ా×+ు ాఖూహీూ×ాచీ ఔ×ఱ ×చీూఖ ాజుచీూా= (లైట్ ఆటోమేషన్ విత్ ఇన్పుట్ సెన్సార్) ప్రాజెక్ట్ రాష్ట్రస్థాయి అవార్డుకి ఎంపిక అవడం జరిగిందని తెలియపరచుటకు సంతోషిస్తున్నాము. ఈరోజు అనగా 27.2.2026 న విజయవాడలో జరిగిన సైన్స్ సిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ నేషనల్ సైన్స్ డే సైన్స్ సమగ్ర మహోత్సవం 2ఖ26 అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో లో శ్రీ సి.వి ప్రవీణ్ ఆదిత్య ఐఏఎస్ మరియు సైన్స్ ప్రాజెక్ట్ సీఈవో కేశినేని వెంకటేశ్వరరావు గార్ల చేతుల మీదుగా మా విద్యార్థులు రాష్ట్రస్థాయి అవార్డుకు ఎంపిక చేయబడిన ప్రాజెక్టుకు గాను బహుమతులు అందుకోవడం జరిగింది. ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్ది వారిచే ప్రాజెక్టులు చేయించి రాష్ట్రస్థాయిలో గెలుపొందడానికి కృషిచేసిన పాఠశాల ప్రిన్సిపాల్ + వెంకయ్య, వైస్ ప్రిన్సిపాల్ ఖ కిరణ్ కుమార్, సైన్స్ ప్రాజెక్ట్ మెంటర్ + భార్గవ్ కుమార్, ూ రాజేంద్రనాథ్, చీ ఎ శ్రీనివాస్, జు విజయ్ కుమార్ మరియు ఉపాధ్యాయులందరినీ ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.

# లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

దాతల సహకారంతో లయన్స్ క్లబ్ సేవలు మరింత విస్తృతం చేస్తాము అధ్యక్షుడు లయన్ పసుపులేటి శ్యామ్

ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న రీజనల్ చైర్మన్ లయన్ షేక్.మహమ్మద్



**రాయచోటి ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి :** లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో వీరబల్లి(మం),ముప్పాల వాండ్ల పల్లి వాస్తవ్యులు కీ:శే కొండూరు రెడ్డమ్మ గారి 12వ వర్ధంతి సంధర్భంగా ఆమె కుమారులు కొండూరు రఘురామరాజు, కొండూరు ఉమా మహేశ్వర్ రాజు,చంద్రమోహన్ రాజు గార్ల ఆర్థిక సహాయంతో ప్రేమాలయం వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అధ్యక్షులు లయన్ పసుపులేటి శ్యామ్ తెలిపారు.అనంతరం దాతలు కొండూరుర ఘురామరాజు,కొండూరు ఉమా మహేశ్వర్ రాజు, చంద్ర మోహన్ రాజు లు మాట్లాడుతు ఈ రోజు మా తల్లి కీ:శే కొండూరు రెడ్డమ్మ గారి 12వ వర్ధంతి సందర్భంగా మా వంతుగా ప్రేమాలయం వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అలాగే రాబోయే రోజులలో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో రీజనల్ ఛైర్మన్ లయన్ షేక్. మహమ్మద్, కోశాధికారి లయన్ కె.మనోహర్ రాజు,దాత కుటుంబ సభ్యులు ఆశ్రమం మేనేజర్ సుబ్బయ్య, దేవనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ మాఫియా పై ఉక్కు పాదం మోపాలి.

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా



**బనగానపల్లె ప్రజా జ్యోతి పిబ్రవరి = 28 (యస్. భాస్కర్ రిపోర్టర్ ) :** బనగానపల్లె ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సూపర్డెంట్ ఉమాదేవి గారికి సిపిఐ ఆధ్వర్యం లోశనివారం వినతి పత్రం ఇవ్వడం జరిగింది సిపిఐ మండల కార్యదర్శి శివయ్య మాట్లాడుతూ పట్టణంలో ఉన్నటువంటి మెడికల్ షాపులలో కాలపరిమితి అయిపోయిన ట్యాబ్లెట్స్ ప్రజలకు విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు ఎమ్మార్పీ రేట్ల కంటే అధిక మొత్తంలో ప్రజలకు అమ్మి మెడికల్ యాజమాన్యం అధిక మొత్తంలో పైసలు దండుకుంటున్నారు రాష్ట్రంలో మెడికల్ ఏజెన్సీలు ఏర్పాటు చేసుకొని నకిలీ మందులు విక్రయిస్తున్న మెడికల్ మాఫియా దందాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి మెడికల్ స్టోర్స్ గానీ మెడికల్ ఏజెన్సీలు గానీ లైసెన్సు రద్దయి నా ఆ యజమానులు కొత్త అనుమతులు పొంది ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ నకిలీ మందులు తయారు చేస్తూ ప్రజలకు విక్రయిస్తున్నారు రాష్ట్రంలో జరుగుతున్న మెడికల్ మాఫియా దం దాపై ప్రభుత్వం ఉక్కు పాదం మోపి మెడికల్ మాఫియా దందా చేసిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేసి నాన్బెయిలబుల్ వారెంట్ ఇష్యూ చేయాలని సిపిఐ ఆధ్వర్యంలోసూపర్డెంట్ ఉమాదేవి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు సుబ్బారెడ్డి ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎర్రి స్వామి మనోజు విశ్వతేజ పాల్గొన్నారు

# అవ్వ తాతల ముఖాల్లో ఆనందం చూడాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు గారి ఆశయం

ప్రతి ఇంటిలో చంద్రబాబ నాయుడు గారికి ఇంటికి పెద్దదిక్కుగా గుండెల్లో నుండి దీవెనలు

గాజుల ఖాదర్బాషా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కుప్పం పరిశీలకులు



**రాయచోటి ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి :** ప్రపంచంలో గాని దేశంలో గాని దేశంలోని ఇతర రాష్ట్రాల్లో గాని ఎక్కడ ఇవ్వని విధంగా వృద్ధులకు వితంతువులకు 4000 రూపాయలు వికలాంగులకు 6000 రూపాయలు కిడ్నీ వ్యాధిగ్రస్తులకు 10,000 రూపాయలు దీర్ఘకాలిక వ్యాధి ఉండి మంచం పైనే ఉన్న రోగులకు 15000 రూపాయలు పెన్షన్లు అందిస్తున్న ఘనత గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి దక్కుతుందని గాజుల ఖాదర్ బాషా పేర్కొన్నారురాష్ట్ర పార్టీ ఆదేశానుసారం.మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి యొక్క సూచనల మేరకు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటింటికి వెళ్లి పెన్షన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గాజుల ఖాదర్ భాష మాట్లాడుతూ ఈరోజు పెన్షన్ తీసుకుంటున్న అవ్వ తాతలు ప్రతి ఒక్కరూ చంద్రబాబు నాయుడు గారికి దీవెనలు అందిస్తున్నారని చంద్రబాబు నాయుడు గారు చల్లగా ఉండాలని ప్రతి ఒక్కరి నోటి నుండి వస్తున్న మాట ఇదే అన్నారు వారందరూ మా ఇంటికి ఒక పెద్ద దిక్కు ఎవరంటే చంద్రబాబు నాయుడు గారే అని ఘంటాపదంగా చెబుతున్నారని చెప్పారు రాష్ట్రం మొత్తం మీద 65 లక్షల మందికి ప్రతినెలా 2800 కోట్ల రూపాయలు పెన్షన్ల కొరకు అందిస్తున్నారని ఈ 18 నెలలకు గాను 51 వేల కోట్ల రూపాయలు పెన్షన్ దారులకు ఇస్తున్న ఘనత చంద్రబాబునాయుడు గారికి దక్కుతుందని తెలిపారు గత వైసిపి ప్రభుత్వం లో అర కోరా పెన్షన్లు ఇచ్చి పెన్షన్ దారులకు మోసం చేసి పబ్బం గడుపుకున్నారని తెలిపారు కూటమి ప్రభుత్వంలో ఏకంగా మూడు వేల నుండి 4000 రూపాయలు పెన్షన్లు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని తెలిపారు

# శ్రీ భారతి విద్యామందిరం పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ వేర్ ప్రోగ్రామ్ నిర్వహించారు..



**చాగలమర్రి , ఫిబ్రవరి 28( ప్రజా జ్యోతి న్యూస్ ) ;** చాగలమర్రి మండలంలోని శ్రీ భారతి విద్యామందిరం పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సి.వి.రామన్ గారి చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల విద్యాశాఖాధికారులు మాట్లాడుతూ సి వి రామన్ గారు 1928, ఫిబ్రవరి 28 న రామన్ ఎఫెక్ట్ కనుగొన్న జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం ఈ రోజున జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటారు అని విద్యార్థులకు తెలియజేశారు. సైన్స్ ప్రాముఖ్యతను ప్రజల్లోకి తీసుకెళ్లడం, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం ముఖ్యంగా విద్యార్థులలో మూఢ నమ్మకాలను తొలగించి సైన్స్ పట్ల అవగాహన మరియు తార్కిక ఆలోచనలను పెంపొందించడం, సైన్స్ అండ్ టెక్నాలజీ లో జరుగుతున్న కొత్త ఆవిష్కరణల పట్ల అవగాహన కల్పించడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం అని అన్నారు. సి వి రామన్ గారి అద్భుత ఆవిష్కరణలకు 1930 లో భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతిని అందుకున్నారు. 1986 భారత ప్రభుత్వం ఫిబ్రవరి 28 ని జాతీయ సైన్స్ దినోత్సవంగా ప్రకటించింది. 1987 లో మొదటి సారిగా ఈ దినోత్సవం జరుపుకోవడం ప్రారంభించారు. 2026 ఫిబ్రవరి 28 న సైన్స్ లో మహిళలు వికసిత్ భారత్ ను ఉత్ప్రేరక పరచడం అనే అంశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యములో విద్యాశాఖాధికారులకు శాలువ కప్పి గౌరవంగా సత్కరించారు.సైన్స్ వేర్ అనంతరం పాల్గొన్న ప్రతి విద్యార్థికి పెన్నులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈవో శేషశైల రెడ్డి , ఎంఈవో 2 న్యామతుల్లా , పాఠశాల అధ్యక్షులు మదళ్ళపల్లె సత్యనారాయణ , మేడా ప్రభాకర్ , కమిటీ సభ్యులు దర్శన్ వల్లంకొండు , ఆచార్య బృందం , విద్యార్థిని విద్యార్థులు , తదితరులు పాల్గొన్నారు.

# సెలవుదినం దృష్ట్యా ముందస్తుగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

చిల్లర గొల్లపాలెంలో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి నగదు అందజేసిన కలెక్టర్



**బాపట్ల ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి) :** సెలవు దినాన్ని దృష్టిలో ఉంచుకుని లబ్ధిదారులకు అసౌకర్యం కలగకుండా ముందస్తుగా పింఛన్ నగదు అందజేయడం రాష్ట్ర ప్రభుత్వ ప్రజాహిత దృక్పథానికి నిదర్శనమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ, తెలిపారు.ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం కింద బాపట్ల పట్టణం చిల్లర గొల్లపాలెంలో వృద్ధాప్య పింఛన్ లబ్ధిదారులు బోయన ముసలయ్య, బోయిన యశోదలకు కలెక్టర్ స్వయంగా శనివారం నగదు పంపిణీ చేశారు. మార్చి 1వ తేదీ ఆదివారం కావడంతో ఒక రోజు ముందుగానే జిల్లావ్యాప్తంగా పింఛన్లను అందజేస్తున్నట్లు వెల్లడించారు.లబ్ధిదారుల గుడిసెలకు వెళ్లి వారి కుటుంబ పరిస్థితులను తెలుసుకున్న కలెక్టర్, ప్రభుత్వం అందిస్తున్న సహాయం వారికి ఎంతవరకు ఉపయోగపడుతోందో విచారించారు. ఆ కాలనీలో సైడ్ కాల్వల సమస్య ఉందని నివేదించగా, తక్షణ చర్యలు తీసుకుని నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం తరపున పంపిన ఆడియో సందేశాన్ని వినిపించిన అనంతరం నగదు అందజేశారు.ఇతరులపై ఆధారపడి జీవనం సాగించే వృద్ధులు, దివ్యాంగులు, విధవులకు ఈ పథకం ఆర్థిక భరోసా కల్పిస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం ఒక లక్షకు పైగా లబ్ధిదారులకు పింఛన్లు మంజూరయ్యాయని, కోట్ల రూపాయల నిధులు విడుదల చేసి జిల్లా వ్యాప్తంగా పంపిణీ జరుగుతోందన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పారదర్శకంగా పింఛన్ అందేలా చర్యలు కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ బి. సింగయ్య, బాపట్ల ఆర్డీవో పి. గ్లోరియా, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, తహసీల్దార్ షాలీమా తదితరులు పాల్గొన్నారు.

# పేదల సేవలో కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుంది

ఎన్టీఆర్ సామాజిక భరోసా పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**ఫిబ్రవరి: 28 ప్రజా జ్యోతి రిపోర్టర్: బి లోకేష్ :** ఎమ్మెల్యే ,రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత ఫించన్లు పంపిణీలో ఎలాంటి అవకతవకలు తావులేకుండా పటిష్ఠంగా అమలు చేస్తున్నామని రంప చోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి అన్నారు. రాజవొమ్మంగి మండలంలోని ఉర్లకులపాడు, కోసూరివీధి, రేగడిపాలెం గ్రామాల్లో శనివారం ఎన్టీఆర్ భరోసా సామాజిక ఫించన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో ఆమెకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ నెలా అందించే ఫించన్లు పంపిణీ చేసే క్రమంలో సెలవు రోజు వస్తే ముందు రోజే ఫించన్లు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలో ఎలాంటి పరిస్థితులు ఉన్నా ఫించన్లు మాత్రం జాప్యం చేయటం లేదని ఇది కేవలం కూటమి సర్కార్ కే చెల్లుతుందని స్పష్టం చేశారు. అలాగే నియోజక వర్గ సమస్యలపై అసెంబ్లీలో చర్చించినట్లు తెలిపారు. భవిష్యత్తులో మన జిల్లా ఆదర్శవంతమైన జిల్లాగా మార్చటానికి గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు భరోసా ఇచ్చారన్నారు. నూతన ఫించన్లు ప్రభుత్వం త్వరలో విడుదల చేస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఫించన్లు అందించే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. ప్రతీ ఇంటికీ వెళ్ళి పింఛను దారులతో ఆప్యాయంగా మాట్లాడుతూ వారి యోగక్షేమాలు తెలుసుకుంటూ మీకు నేనున్నాను అంటూ భరోసా ఇచ్చారు. అలాగే పలు వినతులు ఆమెకు తెలియ జేయగా వెంటనే స్పందించిన ఆమె సంబధిత అధికారులకు చరవాణిలో మాట్లాడి పరిష్కారం చూపించాలని సూచించారు. కార్యక్రమంలో ా్వీజ చైర్మన్ లోతా లక్ష్మణ రావు, సొసైటీ చైర్మన్ ముప్పన కేశవ,ా్వీజ డైరెక్టర్ గట్టి మాణిక్యం, తెదేపా సీనియర్ నాయకులు గణజాల తాతారావ్ , మండల పార్టీ కార్యదర్శి వాసంశెట్టి గంగాధర రావు , కె.వీరబాబు ,చెక్క పండు, మాజీ సర్పంచ్ కోపూరి రత్నం, సాగిన చిన్నమ్ములు, మాజీ జడ్పీటీసీ కోసూరి బుచ్చి చిన్నాలమ్మ , బీసీ విభాగం నాయకులు మాకిరెడ్డి లోవరాజు, ముర్ల వీరబాబు, నమ్మి అప్పారావు, జన.కాసులమ్మ అధిక సంఖ్యలో కూటమి పార్టీ నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం



**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి ఫిబ్రవరి 28 :** చింతకొమ్మ దిన్నె మండలంలోని ఇప్పపెంట, పెద్ద కాంపల్లి గ్రామాల్లో పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిన్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కార్యక్రమంలో భాగంగా నాగిరెడ్డిపల్లి సొసైటీ బ్యాంక్ చైర్మన్ గంధం మోహన్ బాబు పాల్గొని, సచివాలయం అధికారులతో కలిసి వృద్ధులకు, వితంతువులకు పింఛన్లు అందజేశారు.పెద్ద కాంపల్లి గ్రామానికి చెందిన పద్మావతి అనే మహిళ భర్తను కోల్పోయిన అనంతరం ఆమెకు తొలి పింఛను మంజూరు చేశారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు అయ్యవారు, నరసింహ నాయుడుతో కలిసి గంధం మోహన్ బాబు ఆమెకు పింఛన్ పత్రాన్ని అందజేశారు.భర్తను కోల్పోయిన తనకు వెంటనే పింఛన్ అందేలా చర్యలు తీసుకున్నందుకు పద్మావతి ఆనందం వ్యక్తం చేస్తూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సహాయం సకాలంలో అందుతున్నదని అధికారులు పేర్కొన్నారు.

# పింఛన్ల పంపిణీ లో పాల్గొన్న డిసిసి బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి) :** బద్వేల్ మున్సిపాలిటీ లోని 19, 33 వ వార్డుల్లో విద్యానగర్, గుంత పల్లె లో పేదల సేవలో ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ యం.సూర్యనారాయణ రెడ్డి పింఛన్ల పంపిణీ కార్యక్రమం లో పాల్గొని పేదల ఇంటి వద్దకే వెళ్లి లబ్దిదారులకు పింఛన్లు అందజేశారు.ఈ సందర్భంగా సూర్య నారాయణ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం అభాగ్యులకు ఆసరాగా నిలుస్తున్నదన్నారు.ఒకటో తారీఖు వచ్చిందంటే పేదల ఇళ్లలో పండుగ వాతావరణం కనిపిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పింఛన్ల పంపిణీ వ్యవస్థను మరింత మానవీయంగా, బాధ్యతాయుతంగా అమలు చేస్తున్నదన్నా రు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు డాక్టర్ ఓబుళాపురం రాజశేఖర్, పోరుమామిళ్ళ మండల అధ్యక్షుడు నగిరి భైరవ ప్రసాద్,బద్వేలు మండల మాజీ అధ్యక్షుడు జయ రామి రెడ్డి, అరవ శ్రీనివాసల రెడ్డి, బద్వేలు మున్సిపాలిటీ పట్టణ మాజీ అధ్యక్షుడు కొంకుల రాంబాబు, టీడీపీ నాయకులు శంకర్ రెడ్డి, కలసపాడు బాలిరెడ్డి, యువనాయకులు ప్రహ్లాద రెడ్డి, సుబ్బారాయుడు,సాంబశివరెడ్డి, గురు ప్రసాద్ రెడ్డి, నవీన్ కుమార్‌రెడ్డి,సుబ్బా రెడ్డి, శంకర్ రెడ్డి తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాహ్ అద్భుతం!..ఒక్కరోజు ముందుగానే!..



**వి.ఆర్.పురం,ఫిబ్రవరి28(ప్రజాజ్యోతి)**వాహ్ అద్భుతంగాఉందికథా! ఇదినిజం,ఇచ్చిన మాట ప్రకారం ఏలాంటి ఇబ్బందులు లేకుండా పెన్షన్లు పంపిణీ నిర్వహించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.అదే కూటమిప్రభుత్వం పేదలపైఉన్న నిబద్ధతకు నిదర్శనం .ఒక్కరోజుముందుగానే ఎన్టీఆర్ భరోసా పంపిణీలో పాదదర్శకత,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, విజన్ కి ప్రతీరూపం .ప్రతీ ఇంటికి,ప్రతీగల్లీకి,ప్రతీ అవ్వకు,ప్రతీ తాతకు,ఇంటికి వెళ్లి ఆప్యాయంగాఇచ్చేదే ఎన్టీఆర్ భరోసా పెన్షన్. నేడు వరరామచంద్రాపురం మండలంలోని ప్రతీఊర్లో ఉదయం నుండి సాయంత్రం వరకు 88.48% పెన్షన్లు పంపిణీ చేశారు.ప్రతీ లబ్ధిదారులతో ఫొటో తీశారని అందువల్ల కొద్దిగా ఆలస్యం అవుతుందని పంపిణీ ఉద్యోగులు తెలిపారు.

**ఈవిషయంపై ఎం.పి.డి.ఓ,ఇమ్మానియల్, (అధికారిని) వివరణ కోరగా!..**

ప్రస్తుతం గతంకంటే భిన్నంగా "ఎన్టీఆర్ భరోసా" పెన్షన్ల పంపిణీ చేస్తున్నామని వివరించారు.ఉదయం నుండి పెన్షన్లు పంపిణీ కార్యక్రమం జరుగుతుందని లబ్ధిదారుల ఫొటోలుతీసి పంపిణీ చేస్తున్నామని,ఐ.వి.ఆర్.ఎస్,కాల్స్ కోసం లబ్ధిదారులకు వివరించామన్నారు.ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ప్రతీఒక్క లబ్ధిదారులకు ఇంటి వద్దనే పెన్షన్,అందిస్తున్నామని సూచించారు.88.48%పంపిణీ జరిగిందని ఎం.పి.డి.ఓ,ఇమ్మానియల్, ప్రజాజ్యోతి,ప్రతినిధికి చెప్పారు.

# అందమైన వస్త్రాల రూపకర్త టైలర్!..

బట్టను అందంగా మలిచే ఏకైక వ్యక్తి టైలర్!..



**వి.ఆర్.పురం,ఫిబ్రవరి28(ప్రజాజ్యోతి)**అందమైన వస్త్రాలు మనిషి గౌరవాన్ని పెంచడమే కాదు ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయి.ఆ అద్భుతమైన నమ్మకానికి ప్రతీరూపం అందించే ఏకైక వ్యక్తి టైలర్,ఎంత డబ్బుపెట్టి గుడ్డకొన్నా!దాన్ని అందంగా కుట్టేది ఒక్క టైలర్ మాత్రమే,ఎంతో మంది నిరుద్యోగులకు,గృహిణులకు,చేయూత నిచ్చే అద్భుతమైన వృత్తి టైలర్ వృత్తి.మనల్నిమనంఅందంగా చూపడానికిఒక్కటైలర్ కే సాధ్యం .బట్టనుఅందంగా మలిచి అందాన్నిపెంచేవాడు గౌరవాన్ని కాపాడే అద్భుత ఆదర్శమూర్తి టైలరే,మనిషికి కావాల్సింది కూడు,గుడ్డ,గూడు అందులో రెండో దాన్ని అందంగా మలిచే,ధర్జైన వ్యక్తి దర్జీనే.ఇంతటి ఆదరణ ఉన్నఈవృత్తి ప్రస్తుతం రాను రాను ఆదరణ కోల్పోతుంది. రెడీ మెడ్,ఆన్లైన్,వచ్చిన తరువాత కొంత ఇబ్బందుల్లో ఉందనే చెప్పాలి.ఈసందర్భంగా అందరికీ టైలర్స్ డే శుభాకాంక్షలు!..

# రామానుజపురంలో ఇంటింటికీ 'ఎన్టీఆర్ భరోసా' పెన్షన్ల పంపిణీ



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శనివారం కొయ్యలగూడెం మండలం రామానుజపురం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది.గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు వార్డు మెంబర్ యర్రమళ్ళ రాజు సచివాలయ సిబ్బందితో కలిసి గ్రామంలో పర్యటించారు. లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి వృద్ధులు, వితంతువులు మరియు దివ్యాంగులకు స్వయంగా పెన్షన్ సొమ్మును అందజేశారు.

**సంక్షేమమే ధ్యేయం:** కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, ప్రతి అర్హుడికి పథకాలు అందడమే లక్ష్యమని యర్రమళ్ళ రాజు పేర్కొన్నారు.

**సద్వినియోగం:** ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

**సత్వర సేవలు:** సచివాలయ సిబ్బంది సమన్వయంతో పెన్షన్ల పంపిణీ ప్రక్రియను వేగంగా పూర్తి చేశారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, పార్టీ కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు. సకాలంలో ఇంటి వద్దకే పెన్షన్ అందడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం..



**చాగలమర్రి , ఫిబ్రవరి 28 ( ప్రజా జ్యోతి న్యూస్ )** ; చాగలమర్రి మండలంలోని అజీం బ్రిలియంట్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సర్ సి.వి.రామన్ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు జి. సతీష్ కుమార్ గారు మాట్లాడుతూ సి వి రామన్ గారు 1928, ఫిబ్రవరి 28 న రామన్ ఎఫెక్ట్ కనుగొన్న జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం ఈ రోజున జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటారు అని విద్యార్థులకు తెలియజేశారు. సైన్స్ ప్రాముఖ్యతను ప్రజల్లోకి తీసుకెళ్లడం, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం ముఖ్యంగా విద్యార్థులలో మూఢ నమ్మకాలను తొలగించి సైన్స్ పట్ల అవగాహన మరియు తార్కిక ఆలోచనలను పెంపొందించడం, సైన్స్ అండ్ టెక్నాలజీ లో జరుగుతున్న కొత్త ఆవిష్కరణల పట్ల అవగాహన కల్పించడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం అని అన్నారు. సి వి రామన్ గారి అద్భుత ఆవిష్కరణలకు 1930 లో భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతిని అందుకున్నారు. 1986 భారత ప్రభుత్వం ఫిబ్రవరి 28 ని జాతీయ సైన్స్ దినోత్సవంగా ప్రకటించింది. 1987 లో మొదటి సారిగా ఈ దినోత్సవం జరుపుకోవడం ప్రారంభించారు. 2026 ఫిబ్రవరి 28 న సైన్స్ లో మహిళలు వికసిత్ భారత్ ను ఉత్ప్రేరక పరచడం అనే అంశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షలో రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంకును సాధించిన - విద్యార్థి యోగేశ్వర్ నాయుడు.

విద్యార్థి యోగేశ్వర్ ను అభినందించిన – ఎమ్మెల్యే అమిలినేని.

కుమారుడి ప్రతిభను గుర్తించి అభినందించిన

మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ – లక్ష్మీదేవి రమేష్.



**కళ్యాణదుర్గం డివిజన్ ఇంఛార్జి శివశంకర్ : ఫిబ్రవరి 28,(ప్రజా జ్యోతి),:** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మండలం టీడీపీ సీనియర్ నాయకులు స్వర్గీయ గోళ్ళ బాధన్న గారి మనవడు కళ్యాణదుర్గం మార్కెట్ యార్డ్ చైర్‌పర్సన్ లక్ష్మీదేవి రమేష్ ల ముద్దుల కుమారుడు యోగేశ్వర్ నాయుడు స్థానిక భవిత అకాడమీ లో చదివి సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షలో నేడు రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంక్ ను సాధించి అత్యుత్తమ ప్రతిభ కనపరచాడు.ఈ విషయం తెలుసుకున్న శాసన సభ్యులు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు కళ్యాణదుర్గం టీడీపీ పార్టీ ప్రజావేదికలో చిన్నారిని అభినందించి భవిష్యత్తులో మరింత ఉన్నత విద్యను అభ్యశించి తల్లిదండ్రులుకు ఈ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఇందులో ఎమ్మెల్యే మరియు మార్కెట్ యార్డ్ చైర్మన్ లక్ష్మీదేవి,రమేష్ గారు మరియు భవిత అకాడమీ డైరెక్టర్ రేఖ పాల్గొని,విద్యార్థి యోగేశ్వర్ ప్రతిభను గుర్తించి ఎమ్మెల్యే సురేంద్ర బాబు ఆధ్వర్యంలో అభినందించడం జరిగింది. ఈ క్రమంలో యోగేశ్వర్ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.మరియు విద్యార్థి తల్లిదండ్రులు అయినటువంటి కళ్యాణదుర్గం మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ లక్ష్మీదేవి రమేష్ లను,విద్యను అభ్యసించిన ఉపాధ్యాయులను,పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ రేఖ గారిని అభినందించడం జరిగింది.

# నేడు నాగవంశ రాష్ట్ర అధ్యక్షులు గాడు అప్పలనాయుడు సంతాప సభ

- విశాఖ నాగవంశ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరగనున్న కార్యక్రమం
- ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే ఘంటా శ్రీనివాస రావు, నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు
- నాగవంశ కుల సభ్యులందరూ హాజరు కావాలి
- పిలుపునిచ్చిన విశాఖ నాగవంశ సంక్షేమ సంఘ సభ్యులు



**భీమిలి , ప్రజాజ్యోతి న్యూస్ :**సీనియర్ నాయకులు ,ఆంధ్ర ప్రదేశ్ నాగవంశ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గాడు అప్పలనాయుడు ఈ మధ్యకాలంలో స్వర్గస్తులైన నేపద్యంలో విశాఖ నాగవంశ సంక్షేమ సంఘ సభ్యులు , కుల పెద్దలు ఆధ్వర్యంలో సంతాప సభ కార్యక్రమాన్ని నేడు ఆదివారం నాడు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని తగరపువలస బ్రిడ్జ్ ప్రక్కన గల నింగిబోతు జనార్ధన రావు కన్వేషన్ హాల్ లో నిర్వహించడం జరుగుతుందని నాగవంశ సంక్షేమ సంఘ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే ఘంటా శ్రీనివాస రావు,ఆంధ్ర రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు ప్రత్యేక అతిథులుగా హాజరుకానున్నారని తెలిపారు. ఇరు పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు , ఏపి ,తెలంగాణ నాగవంశ సంక్షేమ సంఘ సభ్యులు ,నాగవంశ కుల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

# సోలార్ కంపెనీతో కుమ్మక్కై మా భూములు లాగేసుకున్నారు అంటూ పోరుమామిళ్ల ఎమ్మార్వోపై దళితుల ఆగ్రహం




**పోరుమామిళ్ల అర్బన్ ఫ్రిబవరి 28(ప్రజా జ్యోతి ప్రతినిధి) :** మండలంలోని టేకురుపేట గ్రామ పొలాల్లో దళితులకు కేటాయించిన భూములను ఎమ్మార్వో చంద్రశేఖర్ రెడ్డి నిబంధనలకు విరుద్ధంగా సోలార్ కంపెనీకి కట్టబెట్టారని బాధితులు ఆరోపించారు. శనివారం బాధితుడు చెన్నారాయుడు ఆధ్వర్యంలో ప్రజలు తమకు జరిగిన అన్యాయంపై నిరసన వ్యక్తం చేశారు. 25 ఏళ్ల సాగు టేకురుపేట పొలాల్లో ప్రభుత్వం ఇచ్చిన పట్టాల ద్వారా గత 25 సంవత్సరాలుగా తాము సాగు చేసుకుంటున్నామని బాధితులు తెలిపారు. లంచం ఆరోపణ ప్రస్తుత ఎమ్మార్వో చంద్రశేఖర్ రెడ్డి సోలార్ కంపెనీ ప్రతినిధులతో చేతులు కలిపి, సుమారు రూ. 25 లక్షల రూపాయలు లంచం తీసుకున్నారని వారు ఆరోపించారు .దళితులకు అన్యాయం డబ్బుకు కక్కుర్తి పడి తమ జీవనాధారమైన భూములను కంపెనీకి అప్పగించి, తమను రోడ్డున పడేశారని చెన్నారాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూమిని అక్రమంగా సోలార్ కంపెనీకి ఎలా ఇస్తారు? ఉన్నతాధికారులు వెంటనే స్పందించి మాకు న్యాయం చేయాలి. చెన్నారాయుడు, బాధితుడు. తమకు జరిగిన అన్యాయంపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస

# విశాఖలో అట్టహాసంగా ప్రారంభమైన సెలబ్రిటీ క్రికెట్ లీగ్-2026

ఏపీ స్పోర్ట్స్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి

టాలీవుడ్ ప్రముఖులను ఒకే వేదికపైకి తెచ్చి, క్రీడలను ప్రోత్సహిస్తున్న మేనేజ్‌మెంట్ కమిటీని అభినందించారు.






**(పోలవరం ప్రతినిధి ప్రజాజ్యోతి) :** విశాఖపట్నం మధురవాడ నగరంలోని ఏసీఏ-విడిసిఏ క్రికెట్ స్టేడియం సినీ గ్లామర్, క్రికెట్ జోష్‌తో సందడిగా మారింది. టాలీవుడ్ సెలబ్రిటీ క్రికెట్ లీగ్ ( సీసీఎల్)-2026 పోటీలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ నెల 28 మరియు మార్చి 1వ తేదీల్లో రెండు రోజుల పాటు జరిగే ఈ మెగా టోర్నమెంట్‌కు క్రీడాభిమానులు, సినీ ప్రియులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.

**ప్రారంభించిన స్పోర్ట్స్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి....?** ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. క్రీడలు, వినోదం మేళవింపుగా సాగే ఇలాంటి లీగ్‌లు రాష్ట్రంలో క్రీడా సంస్కృతిని పెంపొందించడానికి ఎంతో దోహదపడతాయని ఆమె అన్నారు.

**క్రీడా స్ఫూర్తి:** యువత కేవలం చదువులకే పరిమితం కాకుండా క్రీడల వైపు ఆకర్షితుల వ్వాలని జగదీశ్వరి ఆకాంక్షించారు.

**నిర్వాహకులకు అభినందనలు:** ఇంతటి భారీ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తున్న మేనేజ్‌మెంట్ కమిటీని ఆమె ప్రత్యేకంగా అభినందించారు.

**సందడి:** టాలీవుడ్ హీరోలు, కమెడియన్లు, ఇతర నటీనటులు మైదానంలో మెరవడంతో స్టేడియం అభిమానుల కేరింతలతో హోరెత్తింది.ప్రా రంభోత్సవంలో సినీ, క్రీడా రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొని ఆటగాళ్లను ఉత్సాహపరిచారు. రెండు రోజుల పాటు సాగే ఈ ఉత్కంఠ భరిత పోరులో ఏ జట్టు ట్రోఫీని గెలుచుకుంటుందోనని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# మన భవిష్యత్తు మన తలరాతను మార్చుకోవాలన్నా చదువు ఒక్కటే మార్గం సి ఐ క్రాంతికుమార్

**( చింతలపూడి / ప్రజాజ్యోతి ) :** చింతలపూడి మండలం ప్రగడవరం జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద దాతలు సహాయంతో 10 వ తరగతి విద్యార్థులకు ఫాడ్స్ పెన్స్ అందజేసేరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడితేనే ఫలితం దక్కుతుందని, తల్లిదండ్రుల కష్టానికి ప్రతిఫలంగా ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడి చదువుకోవాలని కోరారు. మన భవిష్యత్తు, తలరాతను మార్చుకోవాలన్న చదువు ఒక్కటే ఆయుధం అని అన్నారు. పదవ తరగతి పరీక్షలు ఎటువంటి భయం లేకుండా పరీక్షల రాయాలని, కంగారు పడకుండా, మొదట ఏ ప్రశ్నకు సమాధానం తెలుసో ఆ ప్రశ్నకు సమాధానం ముందుగా రాయాలని తెలిపారు. రైటింగ్ బాగా స్కిల్స్ బాగా మెరుగుపరుచుకొవాలని తెలిపారు.తల్లితండ్రులు మిమ్మల్ని చదివించటానికి కూలి పనులు చేస్తున్నారని వారి కష్టాన్ని అర్థం చేసుకోవాలని కోరారు. 10 వ తరగతి, ఇంటర్ విద్యార్థులకు ఎంతో కీలకం అని ప్రేమ ఇతర చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి అని, భవిష్యత్తుకు పునాదులు బలంగా ఉండాలని అన్నారు.చదువుతోనే ప్రయాణం చేయాలనీ, చదువు ఒక్కటే మార్గం అని తెలిపారు. అనశీతరం మండలం విద్య శాఖ అధికారి కిరణ్ బాబు మాట్లాడుతూ మంచి మార్కులు కోసం కష్టపడాలని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని, అన్నారు. పరీక్షలు దగ్గరికి వస్తున్నాయని,ప్రణాళిక బద్దంగా చదువుకోవాలని కోరారు. ఎప్పుడు ఎంత కష్టపడితే అంత ఫలితం దక్కుతుందని అన్నారు. అనశీతరం ప్రగడవరం టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు తాళ్లూరి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కష్టం పడితే మంచి ఉద్యోగలు సాధించుకోవచ్చు అన్నారు. మంచి ఫలితాలు భవిష్యత్తుకీ పునాదులు అని అన్నారు. మీరు కష్టపడితే మా గ్రామం పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దొడ్డి సంపూర్ణ విజయలక్ష్మి, మహాలక్ష్ముడు తిరుపతిరావు మానేపల్లి రాజారావు బుద్ధాల నాగు,చక్రపు మారేశ్వరరావు, బందెల రాజా, తదితరులు పాల్గొన్నారు,




# ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం

ఆకట్టుకున్న విద్యార్థుల ప్రాజెక్టుల ప్రదర్శనలు



**హోళగుంద, ఫిబ్రవరి 28, ప్రజా జ్యోతి న్యూస్** – మండల కేంద్రంలోని నేతాజీ ఇంగ్లీష్ మీడియం ప్రాథమికోన్నత పాఠశాల నందు శనివారం జాతీయ విజ్ఞాన దినోత్సవ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు తమ యొక్క ప్రతిభను ప్రదర్శించి వివిధ రకాలుగా వినూత్న రీతిలో విజ్ఞానాన్ని ప్రాజెక్టు రూపంలో ప్రదర్శించారు. విద్యార్థులు మన దేశ శాస్త్రవేత్తలను ఆదర్శంగా తీసుకొని వారి యొక్క ప్రతిభను బయటపెట్టారు.అదేవిధంగా మండల కేంద్రంలోని వివిధ ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ విజ్ఞాన ప్రదర్శనను తిలకించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల యొక్క సృజనాత్మకతను నైపుణ్యాన్ని జోడించి విద్యార్థులను శాస్త్రీయంగా ఆలోచనలకు గురి చేసే విధంగా ప్రదర్శనలు ఉన్నాయని పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 కబీర్ సాబ్, సీఆర్పీలు, వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నేషనల్ సైన్స్ డే సందర్భంగా మినర్వా ప్రాంగణంలో నిర్వహించిన సైన్స్ డే ఘనంగా జరిగింది.



**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ప్రజా జ్యోతి రిపోర్టర్ వీరబాబు :** ముందుగా సివి రామన్ చిత్రపటానికి చైర్మన్ ముత్యాల మురళీ కృష్ణ , ప్రధానోపాధ్యాయులు శ్రీహరి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. తదుపరి విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల ప్రాజెక్టులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ రామన్ ఎఫెక్ట్‌ను కనిపెట్టిన చంద్రశేఖర వేంకట రామన్ తన పరిశోధనా ఫలితాన్ని ధృవపరచుకున్నాడు. ఆయన ఈ పరిశోధన ఫలితాన్ని ధృవపరిచిన ఈ రోజును నేషనల్ సైన్స్ డే గా జరుపుకుంటారని ,ఈ తేదీని జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకోవడానికి ప్రాథమిక లక్ష్యం దేశంలోని విద్యార్థులను సైన్స్ రంగంలో కొత్త ప్రయోగాలకు ప్రేరేపించడం. అంతేకాదు వారిని సైన్స్ వైపు ఆకర్షించడం, వైజ్ఞానిక విజయాలపై వారికి అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశం అన్నారు. పిల్లలు తయారుచేసిన వాటిలో జెసిబి పనితీరు, కాలుష్య నివారణ, చంద్రయాన్,బాటిల్ రాకెట్ , మంకీ గన్, అందరిని ఆకర్షించాయి.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, సైన్స్ ఉపాధ్యాయులు మహేశ్వరి, శాలిని, విజయ్ లక్ష్మి, రజిత, రత్నం,, మట్టపర్తి శ్రీ లక్ష్మణ్ కుమార్, గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు చదువులో రాణించాలి

ఏఎస్పీ బొడ్డు హేమంత్



**చింతూరు ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి :** ప్రతి ఒక మహిళ అక్షరాస్యత కలిగి ఉండాలని, అప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని, నిజమైన సాధికారత చెందినట్లు అవుతుందని చింతూరు ఏ ఎస్ పి బొడ్డు హేమంత్ గారు పేర్కొన్నారు.డి జి పి హరీష్ గుప్తా, పోలవరం జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, ఏఎస్పీ బొడ్డు హేమంత్ ఆదేశాల మేరకు ఈనెల 28 నుండి మార్చి 8 వరకు అంతర్జాతీయ మహిళాసాధికారితా వారోత్సవాలు సందర్భంగా చింతూరులోని పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహిస్తున్నారు. సందర్భంగా ఏఎస్పీ పోలీస్ స్టేషన్ ఎదుట శ్రీ భాస్కరా విద్యానికేతన్ విద్యార్థులచే సైకిల్ ర్యాలీ ని జండా ఊపి ప్రారంభించారు. సెంటర్ వరకు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులచే మానవహారం జరిపారు. సందర్భంగా సెంటర్లో ఏ ఎస్పీ అంతర్జాతీయ మహిళా వారోత్సవాలు గురించి ప్రసంగించారు. ప్రతి మహిళ చదువుకున్నప్పుడే నిజమైన సాధికారత ఏర్పడుతుందన్నారు. ప్రతి గ్రామం నుండి దేశం వరకు మహిళాభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చింతూరు ఎస్ఐ రమేష్, పోలీస్ సిబ్బంది, భాస్కర విద్యానికేతన్ హై స్కూల్, ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# స్మశానానికి రహదారి సౌకర్యం లేక ప్రజల ఇబ్బందులు.





**ఉయ్యాలవాడ ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి న్యూస్ :** ఉయ్యాలవాడ మండలం బోడెమ్మనూరు గ్రామంలో స్మశానానికి రహదారి సౌకర్యం లేక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ గ్రామంలో అందరికీ ఒకే స్మశాన వాటిక ఉండడంతో గ్రామంలో ఎవరు మరణించినా ఒకే రస్తాలో శవాన్ని తీసుకొని వెళ్లి ఖననం చేయాల్సి వస్తుంది. రోడ్డు లేకపోవడంతో గ్రామస్తులు పొలాలలో నుండి శవాన్ని తీసుకొని వెళ్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పొలాలకు సంబంధించిన రైతులు పంట పొలాలలో శవాలను తీసుకుని వెళ్లడం పట్ల అభ్యంతరం తెలపడంతో గ్రామస్తుల బాధ వర్ణనాతీతంగా ఉంది. అధికారులు వెంటనే స్పందించి స్మశానానికి రహదారి సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# పోలీస్ శాఖకు 42 ఏళ్ల విశేష సేవలు

-- ఏఓ బిళ్ళ శ్రీనివాసరావుకు ఘన వీడ్కోలు



**బాపట్ల ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పదవీ విరమణ పొందిన అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (ఏఓ) బిళ్ళ శ్రీనివాసరావుకు ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ స్వయంగా ఆయనను, ఆయన సతీమణిని పూలమాలలు, దుశ్శాలువలతో సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ శాఖలో లా అండ్ ఆర్డర్ విభాగంతో పాటు అడ్మినిస్ట్రేషన్ విభాగం కూడా సమానంగా కీలకమని పేర్కొన్నారు. సిబ్బందికి బకాయిల చెల్లింపులు, పదవీ విరమణ పొందిన వారికి రావాల్సిన ప్రయోజనాలు, మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు శాఖాపరమైన సహాయాలు అందించడంలో శ్రీనివాసరావు నిబద్ధతతో పనిచేశారని కొనియాడారు.ప్రత్యేకంగా, రాష్ట్రంలోనే 100 శాతం ఈఎస్ఎమ్ వివరాలు పూర్తి చేసిన ఏకైక జిల్లాగా బాపట్ల నిలవడంలో ఆయన పాత్ర విశేషమని చెప్పారు. అదేవిధంగా ఈ – ఆఫీస్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయడంలోనూ కీలక బాధ్యత వహించారని గుర్తుచేశారు. పోలీస్ శాఖలో 24 గంటల విధుల్లో ఉండే ఒత్తిడిని అధిగమిస్తూ 42 సంవత్సరాలకు పైగా సేవలందించడం ప్రశంసనీయం అని తెలిపారు. 1983లో ఒంగోలు పోలీస్ ట్రైనింగ్ కాలేజీలో జూనియర్ అసిస్టెంట్‌గా సేవలను ప్రారంభించిన శ్రీనివాసరావు, ఒంగోలు జిల్లా పోలీస్ కార్యాలయం, పోలీస్ ట్రైనింగ్ కాలేజ్, గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయం, గుంతకల్లు జీఆర్పీ వంటి విభాగాల్లో వివిధ హోదాల్లో పనిచేశారు. పదోన్నతులు పొందుతూ చివరగా బాపట్ల జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏఓగా బాధ్యతలు నిర్వహించి పదవీ విరమణ పొందారు.వీడ్కోలు అనంతరం మాట్లాడిన శ్రీనివాసరావు, తన సేవా కాలంలో సహకరించిన అధికారులకు, సహోద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సీసీఎస్ డీఎస్పీ పి. జగదీష్ నాయక్, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ బి. నారాయణ, ఇతర అధికారులు, డీపీఓ సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.పదవీ విరమణ అనంతరం కూడా జిల్లా పోలీస్ శాఖ తరపున పూర్తి సహకారం ఉంటుందని ఎస్పీ భరోసా ఇచ్చారు.

# మెడికల్ మాఫియాను నియంత్రించాలి



**కుక్కునూరు,ప్రజా జ్యోతి,ఫిబ్రవరి 28** :ప్రజారోగ్యంతో చెలగాటమాడుతున్న మెడికల్ మాఫియాను నియంత్రించాలని ప్రభుత్వాన్ని సీపీఐ కుక్కునూరు మండల కార్యదర్శి కొన్నె.లక్ష్మయ్య డిమాండ్ చేశారు.ఆ పార్టీ రాష్ట్ర పిలుపులో భాగంగా శనివారం కుక్కునూరు ఎమ్మార్వో కార్యాలయం ఎదుట పార్టీ ఆధ్యర్యంలో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ,నాణ్యత లేని కల్తీ మందులు విచ్చలవిడిగా విక్రయిస్తూ మెడికల్,ఫార్మా రంగం ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెడుతున్నాయని మండిపడ్డారు.కార్పోరేట్,ప్రవేట్ ఆస్పత్రుల్లో రోగులు చికిత్స కోసం వెళితే లేనిపోని పరీక్షలు,మందులు రాసి డబ్బు కోసం రోగులను జలగల్లా పట్టి పీడిస్తున్నారని ఆరోపించారు.మెడికల్,ఫార్మా కంపెనీలు పాల్పడుతున్న అక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకట్ట వేయాలని ఆయిన కోరారు.అనంతరం కుక్కునూరు ఎమ్మార్వో రమేష్ బాబు కి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏపీ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా అధ్యక్షురాలు వరకా.శ్యామల,గుంటుపల్లి.రాజేష్ పాల్గొన్నారు.

# రహదారుల నిర్మాణంతోనే గ్రామాల అభివృద్ధి

- ఎమ్మెల్యే సురేంద్ర బాబు.

కూటమి ప్రభుత్వంలో అభివృద్ధిలో భాగస్వామి కావడం నా అదృష్టం.

పేదలకు అండగా కూటమి ప్రభుత్వం.

రాయలసీమకు అన్యాయం చేశారంటూ కూటమి ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారు.

పర్యావరణ అనుమతులు తీసుకోకుండా మట్టి పనులు చేసిన వైసీపీ ప్రభుత్వం.

సుప్రీం కోర్టు 100 కోట్ల ఫైన్ వేస్తే అందులో 25 కోట్లు కూటమి ప్రభుత్వమే కట్టింది.

రైతులకు పవరిహారం, 143 చెరువులకు నీళ్లు ఇవ్వడంపై దృష్టి పెడతాం - ఎమ్మెల్యే అమిలినేని.

కళ్యాణదుర్గం నుంచి బొమ్మగానిపల్లి వరకు 3.5 కోట్లతో తారు రోడ్డు నిర్మాణానికి భూమిపూజ.





కళ్యాణదుర్గం డివిజన్ ఇంఛార్జి శివశంకర్ : ఫిబ్రవరి 28,(ప్రజా జ్యోతి). : నేడు కళ్యాణదుర్గం మున్సిపాలిటీ 18వ వార్డులో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి సూచనల మేరకు ఒక రోజు ముందుగానే ఎన్టీఆర్ భద్రత భరోసా పింఛన్లు లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి శాసన సభ్యులు ఎమ్మెల్యే సురేంద్ర బాబు గారు అందించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ,మాజీ ఎంపీ రంగయ్య ఇక్కడ నుంచి మరో చోటకు వెళ్లి మీడియా సమావేశం పెట్టి రాయలసీమకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు అన్యాయం చేశారని,మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని వైసీపీ ప్రభుత్వంలో పర్యావరణ అనుమతులు కూడా తీసుకోకుండా మట్టి పనులు చేసి మాత్రం 800 కోట్లు కొల్లగొట్టారని సుప్రీం కోర్టు ప్రభుత్వానికి 100 కోట్ల రూపాయలు ఫైన్ వేస్తే ఆ డబ్బును కూటమి ప్రభుత్వం 25 కోట్లు చెల్లించిందని తెలిపారు.కన్నెపల్లి వద్ద బ్రిడ్జి నిర్మానికి ఎన్నికల సమయంలో అప్పటి ఎంపీగా ఉన్న రంగయ్య గారు బ్రిడ్జి మంజూరైంది అని టెంకాయ కొట్టి వెళ్లారని తెలిపారు.మరి మంజూరైన బ్రిడ్జికి అగ్రిమెంట్ ఎందుకు చేయించలేదు,టెండర్లు ఎందుకు పిలవలేదో ముందు సమాధానం చెప్పాలని ఎమ్మెల్యే మండిపడ్డారు.కళ్యాణదుర్గం నియోజకవర్గానికి ముఖ్యంగా బీటీపీ కాలువకు భూములు ఇచ్చిన రైతులకు పరిహారం ఇవ్వడం,కళ్యాణదుర్గం ప్రాంతంలో కేవలం 114 చెరువులే కాదు మొత్తం 143 చెరువులకు నీళు ఇవ్వడం కోసం,కుందుర్పి మండలం జంబగుంపల వద్ద రిజర్వాయర్,శెట్టూరు మండలం యాటకల్లు వద్ద మరొక రిజర్వాయర్ నిర్మాణం కోసం,అలాగే మరిన్ని రోడ్లు,హాస్పిటల్ కావాలని ముఖ్యమంత్రి వద్ద అనంతపురం జిల్లా సమీక్షా సమావేశంలో మాట్లాడనున్నామని తెలిపారు.అదే విధంగా ఈ ప్రాంతానికి ఎంతో మంది ఎమ్మెల్యేలు,మంత్రులు,ఎంపీలు వచ్చారు,చూసారు,చెప్పారు వెళ్లారు,అంతే తప్ప ఏ ఒక్కరు కూడా ప్రధాన రహదారులు కూడా వేయకుండా,కమీషన్ల కోసం పనిచేశారే తప్పా,అభివృద్ధి చేయాలన్న తపనతో ఏ ఒక్కరూ కూడా పనిచేయలేదని ఎన్నికల సమయంలో గ్రామాల్లో పర్యటించిన అమిలినేని సురేంద్ర బాబు గెలిచిన తరవాత ప్రతి గ్రామానికి రోడ్లు వేసి చూపిస్తాను అని చెప్పారు.చెప్పిన మాట ప్రకారం గ్రామాలకు రోడ్ల కోసం అహర్నిశలు కృషి చేసి ఇప్పటికే రహదారులు నిర్మాణం జరుగుతున్నాయి.ఎన్నో ఏళ్లుగా కళ్యాణదుర్గం నుంచి బొమ్మగానిపల్లి గ్రామానికి 3.5 కోట్లతో తారు రోడ్డు నిర్మాణానికి స్థానిక నాయకులు ఆర్ అండ్ బీ అధికారులతో కలసి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు భూమి చేయడం జరిగింది.పేదలకు ఎల్లప్పుడూ కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని అందులో భాగంగానే ఒక రోజు ముందుగానే లబ్దిదారుల ఇళ్ల వద్దకే పింఛన్లను ఒక పండుగలాగా పంపిణీ చేస్తున్నామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఈ కార్యక్రమంలో భాగంగా పేర్కొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

- జాతీయ రహదారి పనుల తనిఖీలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.

పోలవరం నియోజకవర్గంలో ప్రతి అభివృద్ధి పనిలోనూ పారదర్శకత మరియు నాణ్యతకు పెద్దపీట వేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

రోడ్డు నిర్మాణంలో ఉపయోగించే మెటీరియల్ నాణ్యత, లేయరింగ్ విధానం, మరియు డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా ఉండాలని సూచించారు.



( జీలుగుమిల్లి /ప్రజాజ్యోతి ) : పోలవరం నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా రోడ్డు కనెక్టివిటీకి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలిపారు. శనివారం ఆయన జీలుగుమిల్లి మండలం తాటియాకులగూడెం నుండి పట్టిసీమ వరకు నూతనంగా నిర్మిస్తున్న 365బీబీ జాతీయ రహదారి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

**నాణ్యతపై హెచ్చరిక:** రహదారి నిర్మాణంలో వాడే మెటీరియల్, లేయరింగ్ మరియు డ్రైనేజీ పనుల్లో ఎక్కడా నాణ్యత తగ్గకూడదని అధికారులను ఆదేశించారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

**ప్రయాణ సౌకర్యం:** ఈ రహదారి పూర్తయితే తాటియాకులగూడెం, పట్టిసీమ పరిసర ప్రాంతాల ప్రజలకు రవాణా కష్టాలు తీరడమే కాకుండా, వ్యవసాయ, వాణిజ్య రంగాలు మరింత పుంజుకుంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

**పారదర్శకత:** ప్రతి అభివృద్ధి పనిలో పారదర్శకత ఉండాలని, ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనం చేకూరేలా నిర్మాణాలు జరగాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు."పోలవరం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే నా లక్ష్యం. ప్రజల భద్రత కోసం నిర్మించే రహదారుల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు."--- చిర్రి బాలరాజు, ఎమ్మెల్యే.

ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# బాపట్లలో ఉత్సాహంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**బాపట్ల ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ప్రవేశపెట్టిన 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ పంపిణీ కార్యక్రమం బాపట్ల పట్టణంలో శనివారం ఉత్సాహంగా నిర్వహి ంచారు. 22వ వార్డు సంజీవ్ గాంధీ కాలనీ, 23వ వార్డు ఉమ్మారెడ్డి సరోజినీదేవి కాలనీల్లో బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ స్వయంగా ఇంటింటికీ వెళ్లి వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు పెన్షన్ నగదు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్ పెంపు నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి పేదల సంక్షేమానికి కట్టుబడి ఉన్నారని తెలిపారు. ఒకటో తేది ఆదివారం కావడంతో లబ్ధిదారులకు ఆలస్యం కాకుండా ముందుగానే పంపిణీ చేయాలని సీఎం ఆదేశించారని పేర్కొన్నారు. పెరిగిన పెన్షన్ కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తుందని, సామాజిక భద్రతే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.అదేవిధంగా, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు చేరేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకం గ్రామస్థాయికి పారదర్శకంగా చేరడమే తమ ప్రాధాన్యత అని ఎమ్మెల్యే తెలిపారు. మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, టిడిపి పరిశీలకులు బొంతు శివ సాంబిరెడ్డి, వార్డు నాయకులు, బీజేపీ, జనసేన ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు పాలొన్నారు. ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ అందజేసిన ఎమ్మెల్యేకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

# చిలకలూరు గ్రామ సమీపంలో గుర్తుతెలియని మహిళశవం లభ్యం.



**రుద్రవరం ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి న్యూస్ :** రుద్రవరం మండలంలోని చిలకలూరు గ్రామ సమీపంలో మహిళా శవం లభ్యమైనట్లు ఎస్సై జయప్ప తెలిపారు. శనివారము ఆయన మాట్లాడుతూ మహిళా శవం30-40 సం.ల మధ్య వయస్సు గల గుర్తుతెలియని మహిళ శవాన్ని ఈ దినం అనగా 28.02.2026 వ తేదీ ఉదయం 10.00 గంటల సమయం లో రుద్రవరం మండలం, చిలకలూరు గ్రామ సమీపం లో పగడి వాగు గట్టు వద్ద గుర్తించడం జరిగిందన్నారు. సదరు మహిళ ఒంటి పై నల్లపూసల దండ, ముక్కు పుడక, మెరూన్ రెడ్ కలర్ పైజామ ఉన్నవి.కావున సదరు మహిళ ఆచూకీ గురించి ఎవరికైనా తెలిసిన ఈ క్రింది అధికారులకు తెలియపరచాలని విజ్ఞప్తి CI సిరివెళ్ళ సర్కిల్ 9121101169 SI రుద్రవరం P S. 9121101171 ఫోన్ నెంబర్లకు సమాచారము తెలపాలన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ చేసిన- ఎమ్మెల్యే బీవీ



**ఎమ్మిగనూరు ఫిబ్రవరి 28(ప్రజా జ్యోతి ):** పట్టణం లోని 27వ వార్డు టిబిపి కాలనీలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లబ్ధిదారులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి. ఈ సందర్భంగా వృద్ధా ప్య, ఒంటరి మహిళలు, దివ్యాం గులకు చెందిన లబ్ధిదారులకు పెన్షన్లు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకా ల ద్వారా పేద, బలహీన వర్గాల జీవితాల్లో మార్పు తీసుకురావడమే లక్ష్యమన్నారు. అలాగే తాగునీరు, డ్రైనేజ్ వ్యవస్థ, సీసీ రోడ్లు, విద్యుత్ స్తంభాలు మరియు వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.అదనంగా, మహిళల కోసం స్త్రీశక్తి ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్నదాత సుఖీభవ పథకం, డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియామకాలు, కానిస్టేబుల్ ఉద్యోగాలు తదితర సంక్షేమ మరియు ఉపాధి కార్యక్రమాలను ప్రస్తావించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, మరియు సిబ్బంది, పట్టణ మరియు వార్డు కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయ సైన్స్ దినోత్సవం

శ్రీ రవీంద్ర విద్యానికేతన్ పాఠశాలలో సైన్స్ ఫేర్



**ఎమ్మిగనూరు, ఫిబ్రవరి 28:( ప్రజా జ్యోతి ):** స్థానిక పట్టణం లో శ్రీ రవీంద్ర విద్యానికేతన్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో సైన్స్ ఫేర్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యా ర్థులు ఎంతో ఉత్సాహ ంగా పాల్గొని తమ సృజనాత్మకతను, శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని ప్రదర్శిస్తూ ప్రతిభను చాటుకు న్నారు.విద్యార్థులు తయారు చేసిన వివిధ శాస్త్రీయ నమూనాలు, ప్రయోగాలు మరియు వినూత్న ఆవిష్కరణలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. విజ్ఞాన శాస్త్రంపై ఆసక్తి పెంపొంది ంచడమే లక్ష్య ంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపి ంది.ఈ కార్యక్రమానికి నిర్వహించిన వారు పాఠశాల హెచ్ఎం గూళ్లప్ప, అనురాధ క్లాస్ టీచర్లు హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ భవిష్యత్తులో శాస్త్ర రంగంలో ముందుకు సాగాలని ఉపాధ్యాయులు సూచించారు.

# పింఛన్ల పంపిణీ లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే విజయమ్మ



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 28,( ప్రజా జ్యోతి) :** బద్వేల్ మండలం అనంతరాజు పురం పంచాయతీ (లక్ష్మీపాలెం) లో 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ కార్యక్రమం లో బద్వేల్ మాజీ శాసనసభ్యురాలు కె.విజయమ్మ ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లను అందజేశారు. లబ్ధిదారులను యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విజ యమ్మ మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, పింఛన్ల పెంపు ద్వారా వేలాది కుటుంబాల్లో వెలుగులు నిండాయని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు అందేలా నిరంతరం కృషి చేస్తామని ఆమె హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బసిరెడ్డి రవికుమార్ రెడ్డి , కడప పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బైసాని ప్రతాపరెడ్డి, బద్వేల్ మండల క్లస్టర్ ఇంచార్జ్ బిజి వేముల రామచంద్రారెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మన్యం రామిరెడ్డి, ఒంటే పిరయ్య, గానుగపెంట శ్రీనివాసులు,డీలర్ శ్రీను, సుబ్బరాయుడు, యామయ్య కుమార్, రమణ, రామరాజు, వెంకటసుబ్బయ్య, మాజీ ఎంపీటీసీ జయరాములు, లక్ష్మీపాలెం దేవస్థానం చైర్మన్ సంజీవ్ కుమార్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి పన్ను వసూలు ను వేగవంతం చేయండి

ఎంపీడీఓ పి. ఐజాక్ ప్రవీణ్..



**అనంతసాగరం ఫిబ్రవరి 28,ప్రజా జ్యోతి:** అనంతసాగరం మండలంలో ఇంటి పన్ను వసూలు ను వేగవంతం చేయాలని పంచాయతీ అభివృద్ధి అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీవో పి.ఐజాక్ ప్రవీణ్ సూచించారు. అనంతసాగరం మండలంలో 49 లక్షల 62 వేల రూపాయలు ఇంటి పన్ను వసూలు చేయవలసి ఉండగా ఇప్పటివరకు 23 లక్షల 67 వేల రూపాయలు వసూలు చేసి ఉన్నారని ఇంకను వసూలు చేయవలసిన ఇంటి పన్ను 25 లక్షలకు పైగా బకాయిలు ఉన్నాయని పంచాయతీ కార్యదర్శులు అందరూ కూడా ఈ విషయమై ప్రత్యేక శ్రద్ధ వహించి నూరు శాతం పన్ను వసూలు సాధించాలని ఎంపీడీవో తెలిపారు. మార్చినెలాఖరులోపు అందరూ పంచాయతీ కార్యదర్శులు ఈ విషయమై ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రతి ఇంటిని సందర్శించి పన్ను వసూలు పూర్తి చేయాలని సూచించారు. అనంతసాగరం, సోమశిల, పడమటి కంభంపాడు వంటి పెద్ద గ్రామపంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు తాము ఫీల్డ్ లో ఉంటూ అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేసుకొని టీం వర్క్ తో వసూలు వేగవంతం చేయాలని తెలిపారు. గ్రామ పంచాయతీల నిర్వహణకు, గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ ఇతర ప్రజోప యోగ కార్య క్రమాలను నిర్వహించడానికి ప్రజలందరూ భాగస్వాములై ఇంటి పన్ను చెల్లించవలసినదిగా ప్రజలను కోరారు. సర్పంచులు మరియు ఇతర ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు అందరూ కూడా ప్రజలకు అవగాహన కల్పించుటలో సహకరించాలని కోరారు. అనంతసాగరం గ్రామపంచాయతీలో జరుగుతున్న ఇంటి పన్ను వసూలు ను శనివారం ఎంపీడీవో ఐజాక్ ప్రవీణ్ పర్యవేక్షించారు.

# జాతీయ సైన్స్ డే సందర్భంగా జన విజ్ఞాన వేదిక జెండా ఆవిష్కరణ



**అనంతసాగరం ఫిబ్రవరి 28,ప్రజా జ్యోతి:** జాతీయ సైన్స్ డే సందర్భంగా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శనివారం అనంతసాగరం నందు జన విజ్ఞాన వేదిక జెండా ను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక నాయకులు వేము పెంచలయ్య, గాడి సుధాకర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు శాస్త్రీయ దృక్పథం తో ఆలోచన,పరిశీలన చేయాలని అన్నారు.ప్రజలను మూఢనమ్మకాల నుండి దూరం చేస్తూ,ప్రజలకు సైన్స్ పట్ల అవగాహన కల్పిస్తూ జన విజ్ఞాన వేదిక పనిచేస్తుందని అన్నారు. నేడు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మూఢ విశ్వాసాలను ప్రజల్లో పెంచే విధంగా పని చేస్తున్నారని అన్నారు.ఒక్కపుడు ప్రభుత్వాలు సైన్స్ ద్వారా కొత్త ఆవిష్కరణలు చేయడానికి నిధులు కేటాయించేది కానీ ప్రస్తుతం ఉన్న ప్రభుత్వాలు నిధులు కేటాయించపోగా యూనివర్సిటీ లో జోతిష్యం వంటి వాటిని సబ్జెక్ట్ గా పెట్టారని అన్నారు.చిన్నతనం ఉండే పిల్లలో సైన్స్ పట్ల అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయక కార్యదర్శి అన్వర్ బాషా, లైబ్రేరియన్ నారాయణ,పోస్ట్ ఖాజావలి,నాగులూరు వెంకటేష్,మస్తాన్, అశోక్,పెంచలయ్య, వెంకట రమణ, జిలానీ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీరామేశ్వరస్వామి ఆలయ పునః ప్రతిష్ట

స్వామి అమ్మవార్లను దర్శించుకున్న ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ

ధ్వజస్తంభం ఏర్పాటు, భారీ అన్న సమారాధన, భక్తుల తాకిడితో ఆలయం



**పోడూరు, ( ప్రజాజ్యోతి ), ఫిబ్రవరి- 28 :** పోడూరు మండలం జగన్నాధపురం గ్రామంలో వేంచేసియున్న శ్రీ రామేశ్వర స్వామి ఆలయ పునః ప్రతిష్ట ఐదు రోజుల మహోత్సవాల్లో భాగంగా మూడవరోజు గురువారం పూజలు అత్యంత వైభవంగా నిర్వహి ంచారు. బ్రహ్మశ్రీ విశ్వనాథ శివాచార్య, బ్రహ్మశ్రీ జగన్నాథ శివాచార్య, వేద పండి తులచే ఉదయం నుండి విఘ్నేశ్వరపూజ, పంచగవ్యమార్జనం, నవరత్నన్యాసం, నవపాషాణ, నవరత్న సమేత సుముహూర్త యంత్ర స్థాపన, విగ్రహస్థాపన, ప్రాణన్యాసం, దృష్టి కుంభం, గోదర్శనం, కూష్మాండచేదనం, దివ్యదర్శనం, శిఖర పూజ, శిఖర అభిషేకము, మహా పూర్ణాహుతి, యాగ భస్మధారణ, అగ్ని ప్రదిక్షిణం, ఆచార్య పూజ, అగ్ని ఉద్వాసన, పార్వతి పరమేశ్వర శాంతి కళ్యాణం. యజమానుల నూతన వస్త్రధారణ, మహదస్వీరా చనం, నీరాంజన మంత్ర పుష్పం, ఋత్విక సత్కారం తదితరపూజాధి కార్యక్రమాల్లో బ్రహ్మశ్రీ దశిక లక్ష్మీనరసింహం, భారతీదేవి దంపతులు, దేవస్థానం చైర్మన్ దశిక రామమోహనరావు పద్మావతి దంపతులు, కుటుంబ సభ్యుల యాజమాన్యంతో ప్రతిష్టా కార్యక్రమాలు నిర్వహించారు. ఆ చెట్టు ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ స్వామి అమ్మవా ర్లను దర్శించుకున్నారు.జగన్నాధపురం,, కవిటం, పోడూరు మార్టేరు పండితవిల్లూరు పరిసర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి పూజాతి కార్యక్రమాలను తిలకించి ఏర్పాటుచేసిన భారీ అన్న సమారాధనలో తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తుల తాకిడితో ఆలయం కిక్కిరిసింది. ఆలయ కార్య నిర్వహణ అధికారి గుబ్బల రామ పెద్దింట్ల రావు, ట్రస్టీలు ర్యాలీ శారద, దొంగ దుర్గాభవాని, కూర్ల వెంకట సుభద్ర, సత్తి దేవి, కలిగినీడి నాగేంద్ర గొడుగుపాటి ముత్యాలమ్మ దిద్దే ముత్యాలరావు అని గొంది శ్రీనివాసరావు పూజ్యం జగన్నాధ శర్మ, సీతారామ దేవస్థానం చైర్మన్ బొంతు శ్రీనివాసరావు తదితరులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# తొలి రోజునే 95 శాతం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీకి లక్ష్యం



-- బాపట్ల మండలం

**బాపట్ల ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల మండలంలో శనివారం జరిగిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం పంపిణీ కార్యక్రమం సజావుగా కొనసాగింది. పిన్ని బోయిన వారి పాలెంలో ఎంపీడీవో బి. బాబురావు, ముత్తాయపాలెం గ్రామంలోని చింతావారి పాలెంలో మండల స్వర్ణగ్రామం అధికారి పల్నాటి శ్రీరాములు పాల్గొని పెన్షన్ల పంపిణీ ప్రక్రియను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రతి లబ్ధిదారుడికి పెన్షన్ మొత్తాన్ని వారి ఇంటి వద్దనే సత్వరంగా అందజేయాలని సిబ్బందికి సూచించారు. తొలి రోజునే 95 శాతం పెన్షన్ల పంపిణీ పూర్తి చేయాలని లక్ష్యంగా తీసుకుని పని చేయాలని స్వర్ణగ్రామం సిబ్బందికి ఎంపీడీవో బి. బాబురావు దిశానిర్దేశం చేశారు.లబ్ధిదారులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పెన్షన్లు అందుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులు స్పష్టం చేశారు. కార్యక్రమంలో సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# హాకీపై మక్కువతో టోర్నమెంట్లో అత్యుత్తమ ప్రదర్శనను కనబరచిన విద్యార్థి యువన్ క్రిష్.

ప్రథమ బహుమతిని కైవసం చేసుకున్న గొంచిరెడ్డిపల్లి గ్రామ విద్యార్థి యువన్.



**కళ్యాణదుర్గం డివిజన్ ఇంఛార్జి శివశంకర్ : ఫిబ్రవరి 28,(ప్రజా జ్యోతి). :** అనంతపురం నగరంలో నిన్నటి రోజున ఆర్డిటి స్టేడియంలో నిర్వహించిన హాకీ టోర్నమెంటులో భాగంగా అత్యుత్తమ ప్రదర్శన కనపరచిన చిచ్చరపిడుగు, బ్రహ్మసముద్రం మండలం గొంచిరెడ్డిపల్లి ప్రభుత్వ బడిలో చదువుతున్న అండర్ టెన్ హాకీ వైస్ కెప్టెన్ యువన్ క్రిష్ (కిట్టు) భారత జాతీయ క్రీడ అయినటువంటి హాకీపై మక్కువతో కళ్యాణదుర్గం జట్టు తరపున టోర్నమెంటులో అండర్ టెన్ విభాగంలో ఆటలో పాల్గొని అత్యుత్తమ ప్రదర్శనను కనబరచి,టోర్నమెంట్లో ప్రథమ బహుమతిను సాధించేందుకు కృషి చేయడం జరిగింది.ఇటువంటి గెలుపుకు కృషి చేసిన విద్యార్థి యువన్ ను బ్రహ్మసముద్రం మండలం,గొంచిరెడ్డిపల్లి ప్రభుత్వ పాఠశాల తరపున ప్రధానోపాధ్యాయులు నారాయణ,రామాంజనేయులు ఉపాధ్యాయినీలు వరలక్ష్మి,జయంతి,కామాక్షి,శ్రీలక్ష్మి , హర్షాన్ని వ్యక్తం చేస్తూ,భవిష్యత్తులో ఇంకా మెరుగైన ప్రతిభను కనబరచి స్కూల్ కు మంచి పేరు తీసుకురావాలని మరియు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థి యువన్ ను ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.

# నిబంధనలకు పాతర విరుద్ధంగా ఇసుక తవ్వకాలు





. ప్రశ్నించినందుకు బెదిరింపులు

**తాళ్లపూడి, ఫిబ్రవరి 28 ,ప్రజాజ్యోతి న్యూస్:** తాళ్లపూడి మండలం తాడిపూడి గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా గోదావరి నది గర్భంలోకి చట్రు వేసి సుమారు 15 అడుగుల లోతు ఇసుక తవ్వకాలు జరిపి ఇసుక దందాను సాగిస్తున్నారని గ్రామానికి చెందిన తెలుగు యువత నాయకులు నామా సురేంద్ర కుమార్, సిద్ధన రాధాకృష్ణ వాపోయారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో డ్రెజ్జింగ్ చేసి ఇసుక తవ్వడం ద్వారా ఏర్పడిన గోతుల్లో గత ఏడాది గ్రామానికి చెందిన ఐదుగురు యువకులు ఆ గోతుల్లో పడి మరణించడం జరిగింది అన్నారు. అలాగేపరిమితికి మించి అధిక లోడుతో ర్యాంపు నుంచి లారీలు వెళ్తున్నాయని రోడ్డుపై ఇసుకపడి ద్విచక్ర వాహనదారులు ప్రమాదానికి గురి కావడం జరుగుతుందని గతంలో రాత్రి సమయంలో లోడింగ్ జరుగుతుందని సంబంధిత అధికారులకు సమాచారం అందించిన అధికారుల నుంచి ఏమాత్రం స్పందన లేదన్నారు. ఇతర గ్రామాల నుంచి వచ్చి వారు చేసే అక్రమ దందా వలన గ్రామంలో పార్టీకి కూడా చెడ్డపేరు వస్తుందని. వారు చేసే అక్రమ దంధాను నిలదీసినందుకు కొందరు వ్యక్తులు బెదిరిస్తున్నారని ఈ విషయం పై జిల్లా ఎస్పీని కలిసి ఫిర్యాదు చేయడం జరుగుతుందన్నారు. మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించే గ్రీవెన్స్ లో తగిన ఆధారాలు తో లోకేష్ బాబుకి జిల్లా కలెక్టర్ కి మైనింగ్ వారికి ఫిర్యాదు చేయడం జరుగుతుందన్నారు

# దొంగతనాలపై ఉక్కుపాదం




**బాపట్ల ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహే శ్వర్ ఆదేశాల మేరకు జిల్లాలో దొంగతనాల నివారణకు పోలీసులు కఠిన చర్యలు కొనసాగిస్తు_న్నారు. ఈ నేపథ్యంలో వేదుళ్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని వడ్డేరపాలెం గ్రామంలో జరిగిన ఇనుప గేట్ల దొంగతనం కేసును పోలీసులు ఛేదించారు.ఫిబ్రవరి 12వ తేదీ రాత్రి మారిప్రోలు వెంకటేశ్వరరెడ్డి ఇంటి వెనుక ఉంచిన రెండు ఇనుప గేట్లు దొంగిలించబడిన ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విచారణలో ఎ 1 సంగీత రంజిత్ కుమార్, ఎ 2 ఆసోడి సాయిబాబు గ్రామాల్లో తిరుగుతూ చిన్నపాటి ఇనుప, స్టీల్ వస్తువులను దొంగిలిస్తున్నట్లు గుర్తించారు. దొంగసొమ్మును ఎ 3 చౌట కుమార్ రాజా కొనుగోలు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.ఎ 1 మరియు ఎ 3 నిందితులను అరెస్ట్ చేసి బాపట్ల కోర్టులో హాజరుపరచగా ఈనెల 12వ తేదీ వరకు రిమాండ్ విధించబడింది.దొంగతనాలకు పాల్పడే వారిపై, దొంగసొమ్ము కొనుగోలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పై భాగ్యరాజ్ తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.

# మండలంలో ఘనంగా టైలర్స్ డే



**తాళ్లపూడి, ఫిబ్రవరి 28 ,ప్రజాజ్యోతి న్యూస్:** కుట్టు మిషన్ విలియమ్స్ హా జయంతి సందర్భంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తాళ్లపూడి మండల టైలర్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు జిల్లా టైలర్ వెల్ఫేర్ సొసైటీ సెక్రటరీ, తాళ్ళపూడి గ్రామ పంచాయతీ మాజీ ఉప సర్పంచ్, వంబోలు పోసిబాబు పాల్గొన్నారు. ముందు గా విలియమ్స్ హా చిత్ర పటానికి పూల వేసి నివాళులు అర్పించారు. రెడీమెడ్ దుస్తుల కారణంగా ట్రైలర్స్ కు జీవనోపాధి కోల్పోయారని వారికి ప్రభుత్వం వారు సహాయం చేయాలని 50 వయస్సు వచ్చేసరికి వారికి కంటి చూపు తగ్గి పని చేసుకోలేక పోతున్నారని వారికి ప్రభుత్వం 50 సంవత్సరాలు వయస్సు వారికి చేనేతలకు ఇస్తున్న పింఛన్ టైలర్స్ కు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమం లో మండల కార్యదర్శి సుబ్రమణ్యం, రామాంజనేయులు, కే కిషోర్, కుప్పల గణపతి, మట్టపర్తి వెంకటేశ్వరరావు, కె వీరస్వామి, కోదాటి అరుణ్ కుమార్ పాతూరి మోది రాజు, కొండేటి త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు

# స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ రథం వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ముప్పిడి

. లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ,
అంగన్వాడి కేంద్రం ఆకస్మిక తనిఖీ



**తాళ్లపూడి ,ఫిబ్రవరి 28,ప్రజాజ్యోతి న్యూస్ :** తాళ్లపూడి మండలం అన్నదేవరపేట గ్రామంలో శనివారం కొవ్వూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు సుడిగాలి పర్యటన చేశారు మొదటగా పింఛన్లు అందుకుంటున్న లబ్ధి దారుల ఇంటికి వెళ్లి నేరుగా వారికి నగదును అందజేశారు. గ్రామంలో ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందుతుందా లేదా అని ఆరా తీశారు. అనంతరం 'స్వచ్ఛ ఆంధ్ర,స్వచ్ఛ రథం' వాహనాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పేరుకుపోతున్న ప్లాస్టిక్ మరియు ఇతర వ్యర్థాలను సమూలంగా తొలగించి తద్వారా ప్రజలకు పారిశుద్ధ్యం పై మరియు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించి తదనుగుణంగా గ్రామాలన్నీ స్వచ్ఛ గ్రామాలుగా ఉండాలనే సంకల్పంతో స్వచ్ఛ రథాన్ని ప్రారంభించి ప్రజలకు అందుబాటులోనికి తీసుకురావడం జరిగిందన్నారు. గ్రామాలలో ఉన్న ప్రజలు వారి వద్ద ఉన్న ప్లాస్టిక్ మరియు ఇతర వ్యర్థాలను ప్రభుత్వం నిర్దేశించిన రేటుకు స్వచ్ఛ రథం వద్ద అందించి ఆ రేటుకు సమాన రీతిలో నిత్యఆవసరాలను పొందవలసిందిగా తెలియజేసారు.ఈ కార్యక్రమం వలన ప్రజలకు వారి వద్ద ఉన్న ప్లాస్టిక్, ఎలక్ట్రానిక్ మరియు ఇతర వ్యర్థాల వలన ప్రత్యక్షంగా లబ్ధి చేకూరడమే కాకుండా గ్రామాలన్నీ పరిశుభ్రంగా ఉంటాయని, ఈ కార్యక్రమమునకు ప్రజలందరూ సహకరించి విజయవంతం చేయాలని తెలిపారు. ఎంపీడీవో ఎస్ వేణుగోపాల్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు కొటారు వెంకట్రావు , కాకర్ల సత్యేంద్ర , కూచిపూడి గణపతి , కూచిపూడి లక్ష్మణ రావు , ఇందుగుల రామకృష్ణ , కూచిపూడి హనుమంతురావు , చెవ్వూరి రాము , అన్నమరెడ్డి రమణ , దండమూడి శేషు, కోర్లపాటి దత్తుడు , కైగాల శ్రీనివాస్, అన్నమరెడ్డి సత్తిబాబు, అన్నమరెడ్డి సోమశేఖర్ ,నామా నరేంద్ర, తిగిరిపల్లి కనకరత్నం , మద్దూకూరి శంకరం , ఉప్పులూరి రమేష్ , దుగ్గిరాల జగదీశ్ , కొవ్వాక జవహర్ , ఎలుగుబంటి బాలకృష్ణ గారు, నీరుకొండ రమేష్ , పాల చంద్రరావు కూటమి నాయకులు పాల్గొన్నారు

# నేడు కొత్తగా మంజూరైన కొత్త స్పౌజ్ పెన్షన్లు పంపిణీ

– మున్సిపల్ ఆఫీస్ కార్యాలయంలో ఎమ్మెల్యే కూన రవికుమార్ చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమం

– లబ్ధిదారులు కార్యక్రమానికి హాజరు కావాలి

– ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు

**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :**ఎన్టీఆర్ భరోసా పథకం కింద ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం వృద్ధులు , వికలాంగులకు సామాజిక భద్రతగా పింఛన్లను అందిస్తుందని ఎంపిడిఓ ఎస్ వాసుదేవరావు అన్నారు. ఇందులో భాగంగా స్పౌజ్ కేటగిరి కింద భర్త చనిపోతే అతని భార్యకు వెంటనే పెన్షన్ మంజూరు అయ్యేలా ఈ కేటగిరీకి శ్రీకారం చుట్టిందన్నారు. ఆమదాలవలస ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి ఛైర్మెన్ కూన రవికుమార్ చొరవతో పొందూరు మండలంలో 20 మందికి కొత్తగా స్పౌజ్ పెన్షన్లు మంజూరు కావడం జరిగిందని తెలిపారు. ఈ పింఛన్లను ఆదివారం నాడు ఎమ్మెల్యే రవికుమార్ చేతుల మీదుగా ఆమదాలవలస మున్సిపల్ ఆఫీస్ లో అందించడం జరుగుతుందన్నారు.ఫించన్ మంజూరు అయిన లబ్ధిదారులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# జర్నలిస్ట్ కోటేశ్వరరావు ను పరామర్శించిన ఎమ్మెల్యే ముప్పిడి



**తాళ్లపూడి,ఫిబ్రవరి28,ప్రజాజ్యోతి న్యూస్:** తాళ్లపూడి మండలంలో జర్నలిస్టుగా సేవలందిస్తున్న ఉదయ అక్షరం రిపోర్టర్ గంటా శ్రీరామ కోటేశ్వరరావు కు మాతృ వియోగం జరిగిన విషయం తెలుసుకున్న నియోజవర్గ శాసనసభ్యులు వెంకటేశ్వరరావు శనివారం కోటేశ్వరరావు నివాసానికి చేరుకుని ఆయనను పరామర్శించి ఆయన తల్లి గంటా రాజేశ్వరి ఆత్మకు శాంతి చేకూరాలని నివాళి అర్పించారు. ఎమ్మెల్యే తో పాటు టిడిపి సీనియర్ నాయకులు కొఠారు వెంకట్రావు, పోచవరం గ్రామ టిడిపి అధ్యక్షులు నీరుకొండ రమేష్, సుబ్బు , వెంకటేష్ తదితరులు ఉన్నారు

# మాంటిస్సోరి స్కూల్లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



**తాళ్లపూడి , ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి న్యూస్:** జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో సైన్స్ డే కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 100 సైన్స్ ప్రాజెక్టులు ప్రదర్శించబడ్డాయి. విద్యార్థులు తమ అద్భుతమైన సృజనాత్మకత, ఆలోచనా శక్తి మరియు శాస్త్రీయ దృక్పథాన్ని ప్రదర్శిస్తూ ఎంతో ప్రతిభ చూపారని కరస్పాండెంట్ వివి అనీష్ తెలిపారు. వారి వినూత్న ఆలోచనలు, ప్రాయోగిక నమూనాలు మరియు పరిశోధనాత్మక ప్రాజెక్టులు అక్కడికి వచ్చిన వారిని ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా విద్యార్థులు తయారు చేసిన రోబో ప్రాజెక్ట్, సోలార్ సిస్టం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ వి. వి. అనీష్ విద్యార్థుల సృజనాత్మకతను ప్రశంసిస్తూ, భవిష్యత్తులో మరింత కొత్త ఆవిష్కరణలు చేయాలని , శాస్త్ర రంగంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# అత్యవసర మహిళలకు రక్తదానం చేసిన- దేశాయ్ గురు రాజారావు



**నందవరం ఫిబ్రవరి 28(ప్రజా జ్యోతి ):** మండల కేంద్రంలో దేశాయ్ నెట్వర్క్ ఎంప్లాయ్ కాసిం భార్య కు ఏ పాజిటివ్ బ్లడ్ అవసరం తో ఇబ్బంది పడుతున్న తరుణంలో ఎమ్మిగనూరు సాయిరాం హాస్పిటల్ లో అత్యవసరంగా రక్తదానం చేసిన దేశాయ్ గురు రాజారావు. ఈ రొజు ఆమెకు ఏ పాజిటివ్ బ్లడ్ అత్యవసరం ఈ విషయం తెలిసిన వెంటనే హాస్పిటల్ కు వెళ్ళి దేశాయ్ గురు రాజారావు రక్తదానం చేశారు, ఎంతో పెద్ద స్థాయిలో ఉన్నా కూడా ఆయన దగ్గర పనిచేసే వారికి స్వయంగా తనే వచ్చి రక్తదానం చెయ్యడం అనేది ఆయన యొక్క పెద్దమనస్సుకు అద్దంపడుతుందని కాసిం అన్నారు . ఈ కార్యక్రమంలో దేశాయి నెట్వర్క్ సిబ్బంది వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# పామిడి శ్రీ చైతన్య పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహణ



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు:** పామిడి శ్రీ చైతన్య పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఫిబ్రవరి 28న ఘనంగా నిర్వహించారు. ప్రముఖ భారతీయ శాస్త్రవేత్త సర్ సి.వి. రామన్ 1928 ఫిబ్రవరి 28న కనుగొన్న "రామన్ ఎఫెక్ట్" ఆవిష్కరణకు గుర్తింపుగా ప్రతి సంవత్సరం ఈ దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా జరుపుకుంటారు. ఈ విశిష్ట కృషికి గుర్తింపుగా ఆయనకు 1930లో నోబెల్ బహుమతి లభించింది. దేశంలో శాస్త్రీయ దృక్పథం, పరిశోధన మరియు ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు ఈ వేడుకలు నిర్వహించబడుతున్నాయి.ఈ సందర్భంగా పాఠశాలలో సైన్స్ ప్రాజెక్ట్ ఎగ్జిబిషన్, అవగాహన కార్యక్రమాలు మరియు విద్యార్థుల శాస్త్రీయ ప్రదర్శనలు నిర్వహించారు. విద్యార్థులు సౌర వ్యవస్థ, మానవ శరీర అవయవాల పనితీరు, శ్వాసక్రియ వ్యవస్థ, రక్త ప్రసరణ వ్యవస్థ, విద్యుత్ సరఫరా నమూనాలు మరియు వ్యవసాయ సంబంధిత ప్రాజెక్టులను ప్రదర్శించి ఆకట్టుకున్నారు.పాఠశాల జజూా శ్రీ కె. సంతోష్ రెడ్డి మాట్లాడుతూ విజ్ఞాన శాస్త్ర విద్య దేశాభివృద్ధికి పునాది అని, విద్యార్థులు పరిశోధనా దృక్పథంతో కొత్త ఆవిష్కరణల వైపు ముందుకు సాగాలని సూచించారు. డైరెక్టర్ శ్రీ కె. రమణా రెడ్డి మాట్లాడుతూ నిత్య జీవితంలో విజ్ఞాన శాస్త్రం కీలకమని, ఆధునిక సాంకేతిక ప్రపంచానికి అనుగుణంగా విద్యార్థులు సృజనాత్మక ఆలోచనలను అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు.విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను పరిశీలించిన సంతోష్ రెడ్డి మరియు రమణా రెడ్డి వారిని అభినందించారు. ఉపాధ్యాయ బృందం సమన్వయంతో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడగా, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని జాతీయ సైన్స్ దినోత్సవాన్ని సార్థకంగా జరుపుకున్నారు.

# వికసిత్ భారత్-జి రామ్ జి పై అవగాహన



**తాళ్లపూడి, ఫిబ్రవరి 28, ప్రజాజ్యోతి న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును వికసిత్ భారత్ జి రామ్ జి గా పేరు మార్చిన ప్రభుత్వం కొన్ని ప్రధాన అంశాలను అవగాహన కల్పించేలా 6 వారాల పాటు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసినట్లు తాళ్లపూడి ఎంపీడీవో ఎస్ వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకంలో మార్పు చేసిన అంశాలను వివరించారు .వాటిలో 125 రోజులు వేతన ఉపాధి హామీ, శక్తివంతమైన నిరుద్యోగ భృతి ఏర్పాటు ,నిర్ణీత సమయంలో చెల్లింపులు ఆలస్యానికి పరిహారం, గ్రామ సభ ద్వారా పంచాయత్ ప్రణాళిక, వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళికలో అన్ని పథకాలను అనుసంధానం, సాంకేతిక పరిజ్ఞానంతో శక్తివంత, తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా ప్రతి గ్రామంలో సదస్సులను ఏర్పాటు చేసి కరపత్రాలు పంచడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో ఏపీవో రమాదేవి పాల్గొన్నారు

# సీసీ రోడ్ల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అఖిలప్రియ



**దొర్నిపాడు ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి న్యూస్ :** అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న తరుణంలో చాలా రోజుల తర్వాత శనివారం నాడు దొర్నిపాడు మండలం ఔ.గోవిందిన్నె గ్రామంలో ముందుగా మూల పెద్దమ్మ తల్లిని దర్శించుకుని, అనంతరం పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పాల్గొనడం జరిగింది.పింఛన్ పంపిణీ అనంతరం నూతనంగా 31 లక్షలతో వేస్తున్న సిసి రోడ్ల భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ దొర్నిపాడు మండలానికి సంబంధించి మొదటి విడతలో రెండు కోట్ల 50 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, మళ్లీ రెండో విడతలో రెండు కోట్ల 60 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, ప్రజలెవరు రోడ్లు డ్రైనేజీలకు ఇబ్బందికి గురికాకుండా ఉండాలని ఉద్దేశంతో పనులన్నీ త్వరగా పూర్తి చేస్తున్నామని, అలాగే గోవిందిన్నె నుండి కొత్తపల్లె కు 3 కిలోమీటర్లు రోడ్డు సరిగా లేదని సంబంధిత మంత్రులతో మాట్లాడి కచ్చితంగా త్వరలోనే ఆ రోడ్డు కూడా వేస్తానని, అసెంబ్లీ అనంతరం చీ=జు+ూ రోడ్లు డ్రైనేజ్ కాలువలు వర్కులు చేసిన వారికి బిల్లులు పడతాయని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు.గత ప్రభుత్వంలో ఏమీ అభివృద్ధి జరగలేదని అందుకే ప్రజలు 11 సీట్లకే పరిమితం చేశారని, రాబోయే రోజుల్లో ప్రజలే మా అభివృద్ధిని చూసి వైసీపీ నాయకులకు బుద్ధి చెబుతారని తెలియజేసారు.నంద్యాల ప్రాంత రైతులందరూ పచ్చగా వరి వేసుకుని మాపై నమ్మకంతో ఉన్నారని ఖచ్చితంగా మార్చి నెలాఖరి వరకు నీరు అందిస్తామని, ఆళ్లగడ్డ తాలూకా ప్రజలకు నీరు అందించిన కుటుంబం ఏదైనా ఉందంటే అది భూమా కుటుంబమేనని గతంలో మా తల్లిదండ్రులు ఇప్పుడు మేము రైతుల కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారికి చివరి ఆయికట్టు వరకు నీరు అందేలాగా చూస్తామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు మరియు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## వైష్ణవి స్కూల్ విద్యార్థుల అద్భుత సైన్స్ ప్రదర్శనలు



**పోరుమామిళ్ల అర్బన్ ఫిబ్రవరి 28(ప్రజా జ్యోతి ప్రతినిధి) :** స్థానిక శ్రీ వైష్ణవి ఇంగ్లీష్ మీడి యం హై స్కూల్ నందు జాతీయ సైన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేలా సైన్స్ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రదర్శనలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కడప ఆర్ట్స్ కాలేజీ కెమిస్ట్రీ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రామచంద్ర గారు విచ్చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన నూతన నమూనాలను, ప్రయోగాలను ఆయన ఆసక్తిగా తిలకించి, విద్యార్థులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్ సి.వి. రామన్ గారు ఆవిష్కరించిన 'రామన్ ఎఫెక్ట్' గుర్తుగా మనం ఈ రోజును జరుపుకుంటున్నాం. సైన్స్ అంటే మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశీలించడం. 'ఎందుకు? ఎలా? ఏమిటి?' అనే ప్రశ్నల నుండే సైన్స్ పుడుతుంది. విద్యార్థులు చిన్నతనం నుంచే పరిశోధనాత్మక దృక్పథాన్ని అలవాటు చేసుకోవాలి.విభిన్న ఆలోచనలే ఆవిష్కరణలకు మూలంపాఠశాల ఫౌండర్ ఆర్. రామానుజులు గారు మాట్లాడుతూ, పరిసరాలను గమనిస్తూ భిన్నంగా ఆలోచించడం వల్లే కొత్త ఆవిష్కరణలు సాధ్యమవుతాయని తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ ఆర్.వి. రామకృష్ణ గారు మాట్లాడుతూ, కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా నిజజీవితంలో ప్రాక్టికల్ నాలెడ్జ్ సంపాదించడం ఎంతో ముఖ్యమని ఉద్ఘాటించారు.పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి కళ్యాణి గారు మాట్లాడుతూ, సమస్యను గుర్తించి దానిని విశ్లేషించి పరిష్కరించడమే సైన్స్ అని, అది ఆవిష్కరణలకు వేరు వంటిదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ శ్రీ కేశవరాయుడు గారు, సి.బి.ఎస్.ఇ వైస్ ప్రిన్సిపల్ శ్రీమతి నమిత గారు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం - ఎమ్మెల్యే అమిలినేని.



**కళ్యాణదుర్గం డివిజన్ ఇంఛార్జి శివశంకర్. : ఫిబ్రవరి 28,(ప్రజా జ్యోతి). :** నేడు కళ్యాణ దుర్గం పట్టణ ంలోని బీసీ బాలికల వసతి గృహాన్ని ఎమ్మెల్యే అమి లినేని సురేంద్ర బాబు తనిఖీ చేశారు.వసతి గృహ ంలో ఉన్న గదులు,లైబ్రరీ,మినరల్ వాటర్ ప్లాంట్ వంటగది అన్ని పరిశీలించారు.వసతి గృహం కొండ కు ఆనుకుని ఉండటం వలన తరచు ఎలుగు బంట్లు సంచరిస్తున్నాయని,వీధి లైట్లు లేకపోవడం,చుట్టూ కంపచెట్లు పెరిగి విద్యార్థులు బయపడుతున్నారని ఎమ్మెల్యే అమిలినేని గారి దృష్టికి వసతి గృహం నిర్వాహ కులు,విద్యార్థులు తీసుకువ చ్చారు.స్పందించిన ఎమ్మెల్యే వారంలోగా వసతి గృహం చుట్టూ ఉన్న కంపచెట్లు తొలగించి,వీధిలైట్లు వేయిస్తానని హామీ ఇచ్చారు.అలాగే అటవి శాఖ అధికారులతో చర్చించి కాంపౌండ్ వాల్ చుట్టూ అవకాశం ఉంటే వేయించేలా చూస్తామని తెలిపారు. వసతి గృహం వద్ద ఎమ్మెల్యే అమిలినేని గారు అధికారులు, సిబ్బందితో కలసి మొక్కలను నాటారు అనంతరం విద్యార్థులతో కలసి నేల మీద కూర్చుని ఫోటో దిగడం జరిగింది .విద్యార్థుల చదువు కోసం ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు ప్రత్యేక చొరవ తీసుకున్నారని కళ్యాణదుర్గంలో కూడా విద్యార్థులకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు.

## డా ఏపీజే అబ్దుల్ కలాం స్కూల్ నందు ఘనంగా సైన్స్ దినోత్సవం

**తాళ్లపూడి ,ఫిబ్రవరి 28 ,ప్రజాజ్యోతి న్యూస్:**



తాళ్ళపూడి మండలం అన్నదేవరపేట గ్రామంలో ఉన్న డా ఎ.పి.జే. అబ్దుల్ కలామ్ స్కూల్ నందు జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సర్ సివి రామన్ ఇన్స్పైర్ ఇన్నోవేషన్ ఒ డిస్కవరీస్ ఎగ్జిబిషన్ ను పాఠశాల యాజమాన్యం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ శాసన సభ్యులు వెంకటేశ్వరరావు హాజరై రిబ్బన్ కట్ చేసి ఎగ్జిబిషన్ ప్రారంభించారుఅనంతరం 250 ప్రపంచదేశాల శాస్త్రవేత్తల ఫోటోలను పెన్సిల్ నుండి–రాకెట్ వరకు లూయిస్ బ్రెయిలీ నుండి– కోలంబస్ వరకుటాయిలెట్ పేపర్ నుండి – అంతరిక్షంలోని స్పెస్ పెన్ వరకు కొనుగొన్న అయోడిన్ సాల్ట్ నుండి చికిన్ 65 కనుగొన్న వందలాది శాస్త్రవేత్తలు–పరిశోధకుల ఫోటో ఎగ్జిబిషన్ తిలకించారు. విద్యార్థులకు శాస్త్రవేత్తల గురించి అవగాహన కల్పించేలా ఎగ్జిబిషన్ ఏర్పాటుచేసిన స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు ఈ కార్యక్రమంలో స్కూల్ కరెస్పాండెంట్ దొండపూడి స్వామి, కూటమి నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## విద్యార్థి దశ నుంచే శాస్త్ర విజ్ఞానంపై దృష్టి అవసరం

--టౌన్ సీఐ రాంబాబు



**బాపట్ల ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల పట్టణంలోని శ్రీనివాస కాలనీలో ఉన్న శ్రీ చైతన్య స్కూల్ ఆధ్వ ర్యంలో శనివారం వార్షిక సైన్స్ ఎగ్జిబిషన్ ఘనంగా నిర్వహి ంచా రు. విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచ నలను ప్రోత్సహిస్తూ, సృజనాత్మ కతను వెలికి తీయడం ఈ ప్రద ర్శన ప్రధాన ఉద్దేశ్యంగా శ్రీ చైతన్య యాజమాన్యం తెలిపింది.కార్యక్రమానికి ముఖ్య అతి థిగా టౌన్ సీఐ రాంబాబు హాజరయ్యారు ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ, విద్యార్థి దశ నుంచే సైన్స్‌పై అవగాహన పెంపొందితే భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలు వెలువడతాయని తెలిపారు. శాస్త్ర విజ్ఞానం కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా, అనుభవాత్మకంగా నేర్చుకునే విధానం అవసరమని ఆయన సూచించారు.ఈ సందర్భంగా ఏజీఎం అంజయ్య, ఆర్ఐ అపాజీ కూడా విద్యార్థుల ప్రతిభను అభినందించారు. పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా రూపొందించిన సోలార్ రోబోలు, భూకంప సూచక యంత్రాలు, నీటి శుద్ధి నమూనాలు, ఆధునిక వ్యవసాయ సాంకేతికతకు సంబంధించిన వర్కింగ్ మోడల్స్ సందర్శకులను ఆకట్టుకున్నాయి.పాఠశాల ప్రిన్సిపాల్ అక్కల శివ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, ఇటువంటి సైన్స్ ప్రదర్శనలు విద్యార్థుల్లో జ్ఞానాన్ని, విశ్లేషణాత్మక శక్తిని, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందిస్తాయని అన్నారు. రేపటి సమాజానికి బాధ్యతాయుతమైన శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులను తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.కార్యక్రమం ముగింపులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు మరియు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఎన్టీఆర్ భరోసా పించన్ కార్యక్రమంలో పాల్గొని వృద్ధ మహిళలకు పించన్లు పంపిణీ చేసిన అరకు ఇంచార్జ్ దోన్ను దొర.

### అనంతగిరి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సుబ్బారావు.



**అనంతగిరి మండలం. ఫిబ్రవరి 28. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** : పేదల ప్రభుత్వం. కూటమి ప్రభు త్వం కూటమి ప్రభుత్వం ఏర్పడి 22. నెలలు గడుస్తూ వస్తూ వస్తుంది ప్రభుత్వంఏర్పడినప్పటి నుండి నేటి వరకు ప్రతి నెల ఒకటవ తేదీన ఎన్టీఆర్ భరోసా పించన్దారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పించన్లు పంపిణీ కార్యక్రమం చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందని పించన్దారులు ఆనందాలు వ్యక్తం చేస్తున్నారు. అల్లూరి జిల్లా. అనంతగిరి మండలం. గుమ్మ కోట. గరుగుబిల్లి గ్రామాలలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం జరుగుతున్న నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ అరుకు ఇంచార్జ్ దొన్ను దొర. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సుబ్బారావు శనివారం నాడు గరుగుబిల్లి గ్రామంలో జరిగిన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని వృద్ధులకు. వికలాంగులకు. ఒంటరి మహిళలకు. పించన్లు అందజేశారు. దొర. సుబ్బారావులు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం.అభివృద్ధి తదితర కార్యక్రమాలే కూటమిప్రభుత్వం లక్ష్యమని అందులో మొదటిభాగమే ఎన్టీఆర్ భరోసా పించన్లు కార్యక్రమాన్ని ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని ఇటువంటి నాయకుడు మన రాష్ట్రానికి దొరకడం అందరూ అదృష్టంగా భావించాలని వారు అన్నారు. గత వైసిపి పాలనలో పించన్దారులకు పించన్లు పంపిణీ ఎప్పుడు జరుగుతదో తెలియని పరిస్థితిలో ఉండేవారని నేడు కూటమి ప్రభుత్వంలో కచ్చితంగా ఒకటవ తేదీనే పించన్ల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్ర రాష్ట్రంలో పేద ప్రజలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇటువంటి కార్యక్రమం చేపట్టడం మనం చూస్తున్నామనిదొర తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సుబ్బారావు. మండల జనసేన పార్టీ అధ్యక్షుడు మురళి. మండల బి.జె.పి అధ్యక్షుడు. సోమరాజు. మండల క్లస్టర్ ఇన్చార్జి బాబి. మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు భీమరాజు. మండల ఆర్గనైజర్ సెక్రెటరీ చిట్టిబాబు. అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు రవీంద్ర. మండల క్లస్టర్ ఇంచార్జ్ బిడ్డ మహేష్. తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు సూర వెంకట్. గరుగుబిల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు ఇంటి సూర్యనారాయణ. సారా సీతయ్య. మండల తెలుగు యువత ఉపాధ్యక్షుడుసోములు.. బడ్నైని సన్యాసి దేవుడుపార్టీ సీనియర్ నాయకుడు. కోర్ర కొండమ్మ మాజీ ఎంపీటీసీ. కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జాతీయ సైన్స్ డే వేడుకలు




**గోపవరం ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి న్యూస్) :** బద్వేల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు హై స్కూల్ ప్లస్ నందు జాతీయ సైన్స్ డే వేడుకలు అత్యంత ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడి నవి. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న భారత మహనీయ శాస్త్రవేత్త సర్ సివి రామన్ గారు కనుగొన్న రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరణకు స్మారకంగా జాతీయ సైన్స్ డే నిర్వహించబడు తున్న విషయం తెలిసిందే. శాస్త్ర విజ్ఞాన ప్రాముఖ్యతను సమాజానికి చాటిచెప్పడం, విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యం.ఈ సందర్భంగా పాఠశాలలో వివిధ శాస్త్రీయ ప్రదర్శనలు, మోడల్ ఎగ్జిబిషన్లు, క్విజ్ పోటీలు, వ్యాసరచన, శాస్త్రీయ ప్రసంగాలు మరియు సైన్స్ ప్రాజెక్ట్ ప్రదర్శనలు నిర్వహించబడినవి. విద్యార్థులు తమ సృజనాత్మకతను ప్రతిబింబించే విధంగా పర్యావరణ పరిరక్షణ, పునర్వినియోగ శక్తి వనరులు (రెనివబుల్ ఎనర్జీ), వర్షపు నీటి సంరక్షణ, ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణ, డిజిటల్ సాంకేతికత, ఆరోగ్య మరియు హైజీన్ అంశాలపై అద్భుతమైన నమూనాలు రూపొందించారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు గాజులపల్లి వెంకట సుబ్బారెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడుతూ, విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులను గమనిస్తే వారి లోని శాస్త్రీయ ఆలోచన, విశ్లేషణాత్మక దృష్టి, సృజనా త్మకత స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇటువంటి ఆవిష్కరణలు భవిష్యత్తులో నూతన భారత నిర్మాణానికి బలమైన పునాదులు వేస్తాయి. ప్రపంచ పటంలో భారతదేశం మరింత ఉన్నత స్థానాన్ని పొందడానికి యువత శాస్త్ర విజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని సూచించారు. బాలికల కళాశాల ఇంచార్జ్ ఇ. జకరయ్య , ఇంచార్జ్ హెడ్ మాస్టర్ ఎ. రామయ్య, పాఠశాల స్టాఫ్ సెక్రటరీ జి. భారతి తదితరులు మాట్లాడుతూ, శాస్త్ర విజ్ఞానం విద్యార్థులలో సమస్యలను పరిష్కరించే సామర్థ్యాన్ని పెంచుతుందని, ప్రయోగాల ద్వారా నేర్చుకోవడం వలన జ్ఞానం శాశ్వతమవుతుందని పేర్కొన్నారు. సైన్స్ ఉపాధ్యాయులు కొండారెడ్డి, నరసింహారెడ్డి, తిరుపాలయ్య, సరళాదేవి, రామకృష్ణయ్య, సంపూర్ణమ్మ, ఓబయ్య, వెంకటసుబ్బయ్య, కృష్ణకుమారి, శాంతి, ప్రసాద్ రావు, పద్మజాదేవి, భాస్కర్ బాబు తదితరులు విద్యార్థులకు శాస్త్ర విజ్ఞాన ప్రాముఖ్యతను వివరిస్తూ, రోజువారీ జీవితంలో శాస్త్రం పాత్రను వివరించారు. విద్యార్థులను పరిశోధనా దృక్పథంతో ముందుకు సాగాలని ప్రోత్సహించారు.ఉత్తమ ప్రాజెక్టులను ఎంపిక చేసి బహుమతులు ప్రదానం చేయబడినవి.ఈ జాతీయ సైన్స్ డే వేడుకలు విద్యార్థులలో శాస్త్రీయ చైతన్యాన్ని పెంపొందించి, సృజనాత్మకతకు వేదికగా నిలిచి, పాఠశాల ప్రతిష్టను మరింతగా చాటిచెప్పాయి. ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

## ధర్మవరం గ్రామంలో మురళీరాజు పర్యటన

ఈల్లపు శ్రీనుని పలకరించిన మురళీరాజు



**కాకినాడ జిల్లాప్రత్తిపాడు నియోజకవర్గం ప్రజా జ్యోతి రిపోర్టర్: బి ఎస్ వి ప్రసాద్**

ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో ఈల్లపు శ్రీను ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో గాయపడి కారణంగా శ్రీను పలకరించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుని 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి ఆ కుటుంబానికి ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని భరోసా కల్పించినలిప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ఒ నరసాపురం పార్లమెంటు పరిశీలకులుఒ ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో ధర్మవరం గ్రామ సర్పంచ్ బెంతుకుర్తి సుశీల,అబ్బాయి,వైస్ సర్పంచ్ బొల్లు సీతారామరాజు,పత్తిపాడు మండలం ఉపాధ్యక్షులు కిల్లాడి బాబ్జి ,మచ్చర్ల దాసు ,3వార్డ్ నెంబర్ కుప్పిన శ్రీను కోలా తాతబాబు ,బొల్లు నాగేశ్వరరావు ,మచ్చర్ల రాజు ,జువ్వల దొరబాబు, కుప్పిన నరసింహమూర్తి, దాడి పుత్రయ్య,కడారి నూకరాజు వైస్సార్సీపీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఉరుకుంద లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం డైరెక్టర్ గా చిన్న రంగస్వామి

### ఉరుకుంద దేవాలయం పాలకమండలిలో

### నాయి బ్రాహ్మణులకు స్థానం కేటాయించడంపై హర్షం



**హోళగుంద, ఫిబ్రవరి 28,ప్రజా జ్యోతి న్యూస్:–** పవిత్ర పుణ్యక్షేత్రమైన ఉరు కుంద ఈరన్న స్వామి పా లకమండలి సభ్యులలో నాయి బ్రాహ్మణ నాయకుడైన చిన్న రంగస్వామి (చిట్టి బాబు)కు స్థానాన్ని కేటాయించడంపై నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు బళ్ళారి రాకేష్, కొల్లంపల్లి ఈరన్న, ఆరు పల్లి గోవిందు, వల్లూరు దత్తాత్రేయ, గాదిలింగ,రవికాంత్ తదితరులు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ఉరుకుంద లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి చైర్మన్, 13 మంది పాలకమండలి సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేయడం జరిగిందని అందులో భాగంగానే నాయిబ్రాహ్మణులకు పాలకమండలిలో స్థానాన్ని కేటాయించడంపై ఆలయ అభివృద్ధికి తమ వంతుగా కృషి చేయాలని కోరారు. అదేవిధంగా ఆదోని డివిజన్ నందు పవిత్ర పుణ్యక్షేత్రమైన ఉరుకుంద ఈరన్న స్వామి దేవాలయంలో నాయి బ్రాహ్మణులకు మొదటిసారి స్థానాన్ని కేటాయించడంపై రాష్ట్రంలోని ప్రజాప్రతినిధులకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## శాస్త్రీయ విజ్ఞానం ద్వారా దేశ సుస్థిరాభివృద్ధి కోసం కృషి చేయండి.

యు.మీనాక్షి, ఉప విద్యా శాఖాధికారి, ప్రొద్దుటూరు.



**ఫిబ్రవరి 28 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** ప్రొద్దుటూరు పట్టణం శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల యందు శనివారం సర్ సి వి రామన్ సైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు వి. వంశీకృష్ణ ఎంఈఓ–2, చాపాడు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా .ఏ. హరి నారాయణ, కరస్పాండెంట్, శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల, ప్రొద్దుటూరు మరియు శ్రీమతి.బి.సావిత్రమ్మ ఎంఈఓ–1, ప్రొద్దుటూరు విచ్చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ హైస్కూల్, నడింపల్లి విద్యార్థినిలచే పర్యావరణ పరిరక్షణ నృత్యం అలాగే వైవిఎస్ మున్సిపల్ గర్ల్స్ హై స్కూల్ విద్యార్థులచే సైన్సు నృత్యాలు ప్రదర్శించబడ్డాయి. సర్ సివి రామన్ సైన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి అల్లా బకాష్ సి వి రామన్ యొక్క జీవిత విశేషాలను వివరించారు.వంశీకృష్ణ మాట్లాడుతూ సర్ సి వి రామన్, రామన్ ఎఫెక్ట్ ను కనుగొని ప్రజలకు తెలిపిన రోజున జాతీయ సైన్సు దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. సుస్థిరాభివృద్ధి కోసం శాస్త్ర సాంకేతిక విజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలని, పర్యావరణ పరిరక్షణ ప్రకృతి సంపద పరిరక్షణ చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని తెలిపారు. హరి నారాయణ కరస్పాండెంట్ మాట్లాడుతూ నిత్యం శాస్త్ర విజ్ఞానాన్ని తరగతులలో బోధిస్తూ ప్రయోగశాలలో ప్రయోగశాల ద్వారా నిరంతర కృషిచేసి విద్యార్థులలో జిజ్ఞాసను పెంచాలన్నారు. సావిత్రమ్మ, ఎంఈఓ–1 మాట్లాడుతూ విజ్ఞానం ద్వారా మాత్రమే దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించవచ్చునని తెలిపారు. గోపీనాథ్ రెడ్డి, గౌరవాధ్యక్షులు, రవి ప్రకాష్ గౌరవ సలహాదారులు, ఐ.మనోహర్ రెడ్డి సలహాదారులు విజయ మోహన్ రెడ్డి, జిల్లా కన్వీనర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

రవి ప్రకాష్, చంద్రశేఖర్ చెన్నకేశవరెడ్డి మరియు గోవర్ధన్ రెడ్డి లు విద్యార్థులకు సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహణ గురించి వివరించారు. ప్రశ్నాపత్రాల ఆవిష్కరణ తర్వాత విద్యార్థులకు పరీక్ష నిర్వహణ కమిటీ టాలెంట్ టెస్టును మొత్తం 150 మంది పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించారు. మీనాక్షి, ఉప విద్యాశాఖ అధికారి,ప్రొద్దుటూరు బహుమతి ప్రధాన సభలో మాట్లాడుతూ మన రాష్ట్ర ఇతివృత్తం సైన్స్ లో మహిళలు వికసిత్ భారత్ ద్వారా ఉత్తేజిత పరచడం మరియు దేశం కోసం సుస్థిరభివృద్ధి ద్వారా పాఠశాలలో సైన్స్ జిజ్ఞాసను పెంచాలన్నారు.అన్ని పాఠశాలలలో ప్రయోగాశాలలను ఉపయోగించి విద్యార్థుల కోసం ప్రయోగాలను నిర్వహించి శాస్త్ర సాంకేతికతను పెంచాలన్నారు. రవి ప్రకాష్, సలహాదారులు సి.వి. రామన్ టాలెంట్ టెస్ట్ ఫలితాలను ప్రకటించారు ప్రథమ బహుమతి రూ.5వేలు ద్వితీయ బహుమతి రూ.3 వేలు తృతీయ బహుమతి రూ.2వేలు అలాగే 8 మందికి కన్సోలేషన్ బహుమతులు ఒక్కొక్కరికి రూ.5వందల చొప్పున అందజేశారు.

## పిల్లలవలస లో ఘనంగా సైన్స్ డే వేడుకలు



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:**పొందూరు మండలం పిల్లలవలస గ్రామంలో సర్పంచ్ బుడుమూరు పోలినాయుడు ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పోలినాయుడు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి తో పాటు సామాజిక చైతన్యానికి సర్వేపల్లి ఎంతో కృషి చేశారని అన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణ ను ఆదర్శంగా తీసుకుని ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగేలా కృషి చేయాలన్నారు. కేవలం విషయ పరిజ్ఞానం మాత్రమే కాకుండా వ్యక్తిత్వ విలువలను ,విద్యార్థులను ఉజ్వల భవిష్యత్తు వైపు నడిపించేది గురువులే అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది , గ్రామస్తులు పాల్గొన్నారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,